


# జోరు వాన

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

నారు మళ్లకు ఊపిరి

ఊపందుకోనున్న నాట్లు

మధ్య పేజీల్లో

www.andhrajyothy.com vizianagaram


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

విజయనగరం

శుక్రవారం 18 ఆగస్టు 2017



పేదరికం ప్రతిభకు అడ్డు కాదని.. సాధనతో ఏదైనా సాధ్యమేనని నిరూపించాడా యువకుడు. చిన్ననాటి నుంచే పర్వతారోహణపై మక్కువ పెంచుకున్నాడు. ఎలాగైనా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సంకల్పించాడు ఎందరో అవహేళన చేసినా.. విమర్శలు సంధించినా వెనక్కు తిరిగి చూడలేదు. కఠోర సాధనతో ముందుకెళ్లాడు. ఖండాంతరాల్లో విజయనగరం జిల్లా ఖ్యాతిని చాటాడు. ఆయన పేరు గొర్లె రమణ. మెంటాడ మండలం ఇద్దనవలస వాసి.

# కిలిమంజారోపై విజయ హాసం



బృందంలో ఒకరిగా..



కిలిమంజారో శిఖరంపై రమణ

- అధిరోహించిన జిల్లా గిరిజన యువకుడు రమణ
- విజేత ఇద్దనవలస వాసి
- వెల్లువెత్తుతున్న అభినందనలు

(మెంటాడ)

ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతారోహణకు బూట్స్ అండ్ క్రాంపన్స్ బృందం సభ్యులతో తమ్మినేని రాజీ నాయకత్వంలో ఆగస్టు 9న రమణ ఇక్కడి నుంచి బయలుదేరాడు. 15న పర్వతాన్ని అధిరోహించాడు. 19,341 కిలోమీటర్లు ప్రయాణించి 600 చదరపు అడుగుల జాతీయ పతాకాన్ని అక్కడ ఎగురవేశాడు.



కుటుంబ సభ్యులతో రమణ

నిరుపేదలైన గొర్లె సింహాచలం, పోలిపల్లమ్మకు ఐదుగురు సంతానంలో చివరి వాడు రమణ(25). పేదరికం వెంటాడుతున్నా తల్లిదండ్రులు పిల్లలందరినీ చదివించారు. ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేశారు. వృత్తిరీత్యా బుట్టలు అల్లే వారు అరకొర ఆదాయంతోనే కుటుంబాన్ని నెట్టుకొంటూ వస్తున్నారు. రమణ ఐదో తరగతి వరకు ఇద్దనవలస ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. ఆరో తరగతి - మిగతా 14లో



నేటికీ గోతులకే పరిమితమైన మరుగుదొడ్లు

- మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలు
- కొన'సాగుతు'న్న విచారణ
- బాధ్యులపై చర్యల్లో జాప్యం
- నెల దాటినా కలెక్టర్‌కు అందని నివేదిక
- దర్యాప్తునకు తిలోదకాలిచ్చినట్టు విమర్శలు

# ఎందుకంత ప్రేమో!

మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవకతవకలపై నేటికీ చర్యలు లేవు. ప్రభుత్వ ఆశయాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న వారిపై అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. విచారణపైనా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వంద గంటల్లో 10వేల మరుగుదొడ్ల నిర్మాణానికి ఉద్యమస్ఫూర్తితో కలెక్టర్ వివేక్ యాదవ్ శ్రీకారం చుట్టారు. ఆ మహాయజ్ఞంలో కొందరు అధికారులు, నేతలు కక్కుర్తి ప్రదర్శించారు. నిధుల స్వాహాకు ప్రయత్నించి నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలిచ్చారు. కొన్నిచోట్ల నిర్మించకుండానే బిల్లులు జేబులో వేసుకున్నారు. ఈ వ్యవహారంపై 'ఆంధ్రజ్యోతి'లో వరుసగా కథనాలు ప్రచురితమయ్యాయి. వాటిపై స్పందించిన కలెక్టర్ వివేక్ యాదవ్ అక్రమాలపై దర్యాప్తునకు ఆదేశించారు. నేటికీ చర్యలు పూజ్యం.

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

14లో

## పని కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయాడు!

3లో

# ఇది బాధాకరం

- ప్రాజెక్టుల ఆలస్యంపై మంత్రి సుజయ్ అసహనం
- త్వరగా పూర్తిచేయాలని ఆదేశం

(కలెక్టరేట్)

జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నా వినియోగంలోకి తీసుకురాకపోవడం చాలా బాధాకరమని, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి సుజయ్ కృష్ణరంగారావు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం - మిగతా 14లో



మాట్లాడుతున్న మంత్రి సుజయ్



# ఉన్నత చదువుకు.. ఉపకారం

● సైన్స్‌పై ఆసక్తి ఉన్నవారిని కేవీపీవై ప్రోత్సాహం
● ఇంటర్ నుంచి పీజీ వరకు చదివే వారికి ప్రత్యేకం ● దరఖాస్తులకు చివర గడువు 23

(కొత్తవలస)

సైన్స్‌పై ఆసక్తి ఉండి సైన్స్ సబ్జెక్టులలో ఉన్నత విద్యావంతులై ఆ రంగంలో ప్రతిభా పాటవాలు చూపేందుకు, పరిశోధనలు చేయాలనుకునేవారూ ఉంటారు. వీరికి ఆర్థిక ఇబ్బందులు ఎదురై తమ ఆసక్తిని పక్కన బెడుతుంటారు. అటువంటి వారి కోసం కిషోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహ యోజనను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సైన్స్ విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది. అందుకు ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది కూడా దీనికి సంబంధించి ప్రకటన విడుదల చేసింది. ఈ పథకం కింద ఎంపికైన వారికి నెలకు రూ.ఐదు వేల నుంచి ఏడు వేల వరకు వేతనం అందిస్తుంది. దీనికి సంబంధించి ఈ నెల 23 లోగా ఆన్‌లైన్‌లో రిజస్ట్రేషన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. నవంబర్ ఐదున రాష్ట్రానికి సంబంధించి విజయవాడ, విశాఖపట్టణం కేంద్రాల్లో పరీక్షను నిర్వహిస్తోంది. ఎంపికైన విద్యార్థులకు డిగ్రీ స్థాయిలో రూ. ఐదు వేలు, పీజీ స్థాయిలో రూ.ఏడు వేలు అందిస్తుంది.

### ఈ ఉపకార వేతనానికి ఎవరు అర్హులు?

ప్రస్తుతం జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్, బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రాతపరీక్షకు విద్యార్హతను బట్టి మూడు స్ట్రీములుగా విడదీసింది. ఎస్‌ఏ, ఎస్‌ఎక్స్, ఎస్‌బీ. ఇందులో ఎస్‌ఏ ప్రస్తుత విద్యా సంవత్సరంలో (2017-18)లో సైన్స్ సబ్జెక్టులో (ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, బయోలజీ) జూనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఈ స్ట్రీములోకి వస్తారు. అలాగే పదో తరగతిలో గణితం, సైన్స్ సబ్జెక్టుల్లో కనీసం 80 శాతం మార్కులను సాధిం చిన వారు రాత పరీక్షకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగ విద్యార్థులకు 70 శాతం మార్కులు వస్తే సరిపోతుంది. దీంతో పాటు 2019-20 సంవత్సరా లలో బేసిక్ సైన్స్ (బీఎస్సీ, బీఎస్, బీస్టాట్, ఇంటి గ్రేటెడ్ ఎంఎస్) కోర్సులలో చదివితేనే ఈ స్కాలర్ షిప్ వర్తిస్తుంది.

స్ట్రీమ్ ఎస్‌ఎక్స్ ద్వారా హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో సైన్స్ సబ్జెక్టులో సీనియర్ ఇంటర్ చదువుతున్న వారు, స్ట్రీములోకి వస్తారు. వీరిలో గణితం, సైన్స్ సబ్జెక్టు లలో పదో తరగతిలో 80 శాతం, ఎస్టీ, ఎస్టీ, దివ్యాం గులైతే 70 శాతం మార్కులు జూనియర్ ఇంటర్‌లో సైన్స్ సబ్జెక్టులో 60 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 50 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. 2018-19లో సైన్స్ కోర్సులో చేరాల్సి ఉంటుంది. స్ట్రీమ్ ఎస్‌బీ ద్వారా ప్రస్తుత విద్యా సంవత్సరంలో సైన్స్ సబ్జెక్టులో ప్రథమ సంవత్సరం డిగ్రీ చదువుతున్నవారు అర్హులు. వీరు సైన్స్ సబ్జెక్టులో కనీసం 60 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.



### దరఖాస్తులు చేసుకునేది ఇలా..

ఆసక్తి కలిగిన వారు ఈ నెల 23లోగా ఆన్‌లైన్ రిజస్ట్రేషన్ చేసుకోవాలి. www.kvpy.iisc.ernet.in అనే వెబ్‌సైట్‌లో విజిట్ ఫర్ అప్లికేషన్ పోర్టల్ ఫర్ కేవీపీవై 2017 టెస్టు క్లిక్ చేసి రిజస్ట్రేషన్ చేసుకోవాలి. రిజస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు నవంబర్ ఐదున విశాఖపట్టణం, విజయవాడలో జరిగే జాతీయ స్థాయిలో జరిగే రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుంది. రాత పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూలను నిర్వహించి ఎంపిక చేస్తారు. ఫెలోషిప్‌కు ఎంపికైన వారికి నెలకు రూ.ఐదు వేలతో పాటు కంటిజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.20 వేలు ప్రభుత్వం అందజేస్తుంది. అలాగే ఎమ్మెస్సీలో రెండేళ్ల పాటు నెలకు రూ.ఏడువేలు చొప్పున కంటిజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.28 వేల చొప్పున అందజేస్తుంది. ఈస్కాలర్ షిప్‌లు కొనసాగాలంటే ప్రతి అకడమిక్ సంవత్సరంలో ప్రతిభ చూపితేనే స్కాలర్ షిఫ్ ఆ తర్వాత విద్యా సంవత్సరానికి కొనసాగుతుంది. లేదంటే ఆవిద్యా సంవత్సరానికి వచ్చే స్కాలర్ షిఫ్‌లో మార్పులూ చేస్తారు. ప్రతి విద్యా సంవత్సరంలోను సైన్స్ సబ్జెక్టులలో 60 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. ఇలా సాధించిన వారే తర్వాతి సంవత్సరం స్కాలర్‌షిఫ్ పొందడానికి అర్హత సాధిస్తారు.

# ఇంటర్ చదివే మైనార్టీ బాలికలకూ వరం..

● ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం ● సెప్టెంబర్ 30 చివరి తేదీ

ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులు చదవలేని మైనార్టీ బాలికల కోసం కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు అందజేస్తోంది. అందుకు మౌలానా అజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా వీటిని అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ మైనార్టీ అఫైర్స్ ద్వారా ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. మైనార్టీ వర్గాల విద్యార్థినుల నుంచి ప్రస్తుత విద్యా సంవత్సరానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తోంది. దరఖాస్తులను చేసుకోవడానికి సెప్టెంబర్ 30 తుది గడవుగా ప్రకటించింది. ఇంటర్మీడియట్ చదువుకునేందుకు ఏడాదికి రూ.12 వేలు ఉపకార వేతనంగా అందజేస్తుంది. అందుకు www.maefnic.in వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల పొందుపర్చాలి. దరఖాస్తుతో పాటు ధ్రువీకరణ పత్రాలను జతపర్చి పోస్టు ద్వారా కార్యాలయానికి పంపించాలి. కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్థిని తండ్రి నివసించే ప్రాంతంలో మంజూరు చేసిన విద్యార్థిని తండ్రి లేదా సంరక్షకుని ఆదాయ ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మార్కులు జాబితా నకలు, విద్యార్థిని ప్రస్తుతం చదువుతున్న కళాశాల/స్కూల్ సంస్థ ప్రిన్సిపాల్ ధ్రువీకరణ తప్పనసరిగా ఉండాలి.

దరఖాస్తులో సంబంధిత ఫారంలో విద్యార్థిని తెలిపిన వివరాలను ధ్రువీకరిస్తూ ప్రిన్సిపాల్‌తో సంతకం చేయించాలి. విద్యాసంస్థలో నమోదైనట్టు ఇచ్చే రశీదు, దరఖాస్తులో అతికించిన ఫొటోపై ఆవిద్యా సంస్థ ప్రిన్సిపాల్ సంతకం ఉండాలి. ఆధార్‌కార్డు, జాతీయ బ్యాంక్ పాస్‌బుక్ జెరాక్సు, అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు హిందీ లేదా ఇంగ్లీషులో మాత్రమే ఉండాలి.



### ఎవరు మైనార్టీలు?

మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బుద్దిస్టు, పార్సీ, జైన్) వర్గాలు బాలికలు మాత్రమే ఈ ఉపకార వేతనానికి అర్హులు. 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో (స్టేట్ లేదా సెంట్రల్) 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూల్, కళాశాల, విద్యా సంస్థల్లో విద్యార్థిని పేరు నమోదై ఉండాలి. విద్యార్థిని తండ్రి, సంరక్షకుని వార్షిక ఆదాయం లక్ష రూపాయలు లోపు ఉండాలి. దరఖాస్తులను సెప్టెంబర్ 30లోగా ఆన్‌లైన్ నమోదు చేసుకుని దరఖాస్తు ప్రింట్ తీసుకుని పైన తెలిపిన ధ్రువపత్రాలనుజత చేసి వెబ్‌సైట్‌లో పేర్కొన్న చిరునామాకు పోస్టు ద్వారా పంపిం చాలి. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదివేందు కు రూ.12 వేలు రెండు విడతలుగా అందజేస్తారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరినట్టు ధ్రువీకరించుకున్నాక రూ.ఆరు వేలు, మొదటి సంవత్సరం ఉత్తీర్ణత చెందిన తర్వాత రూ.ఆరు వేలు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు.

# శ్రమించి.. మార్గం చూపించి..

శ్రమదానంతో రోడ్డు నిర్మాణం చేపట్టిన గిరిజనులు
నందేడువలస నుంచి నూరువరహాలపాడు వరకు రహదారి

**పాచిపెంట:** ఎవరో వస్తారని.. ఏదో చేస్తారని ఎదురు చూడకుండా తమ మౌలిక సదుపాయాలు తామే చేకూర్చుకోవాలని ఆ గిరిజనులు నడుం బిగించారు. అనుకున్నదే తడవుగా నాలుగు గ్రామాలకు చెందిన గిరిజనులు శ్రమదానంతో నడకబాట నిర్మించుకున్నారు. ఇది మండలంలోని నందేడువలస నుంచి నూరువరహాలపాడు గ్రామం వరకు తొమ్మిది కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి తమ ఐక్యతను చాటుకున్నారు. అధికారులు, పాలకులకు తమ సమస్యలపై ఏకరువుపెట్టి అలసిపోయారు ఆ గిరిజనులు తమ సమస్యను తామే పరిష్కరించుకోవాలని నిర్ణయించుకుని నాలుగు పంచాయతీలకు చెందిన గిరిజనులు ఈ నెల ఐదో తారీఖు నుంచి శ్రమదానం చేసి దశాబ్ద కాలంగా ప్రతిపాదనలకే పరిమితమైన రహదారులు నిర్మాణానికి సంకల్పించారు. రాళ్లు తేలిన రహదారులపై నడక సాగించలేని వారంతా మూకుమ్మడిగా రోడ్డు నిర్మాణానికి కంకణం కట్టుకున్నారు. నందేడువలస నుంచి నూరువరహాలపాడు వరకు రోడ్డు నిర్మాణం చేపడితే సుమారు 50 గ్రామాలకు రాకపోకలకు అవకాశం ఏర్పడుతుంది. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడచినా రహదారులు లేక నరకయాతన పడుతున్నా వారంతా ఏకమయ్యారు. మండలం లోని పణుకువలస, దొరలవద్దండి, కొండ మోసూరు, గుమ్మిడివలస, తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు శ్రమదానంలో పాల్గొని ఎవరి గ్రామాల వద్ద వారు పనులు చేస్తున్నారు. సొంతంగా రోడ్డు పనులు చేయడంతో వారిలో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు సరైన మార్గం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని దీని నుంచి విముక్తికి ఆయా గ్రామాల వారందరమూ ఏకమై పనులకు సిద్ధమయ్యామని కేరంగి పంచాయతీ గిరిజన సర్పంచ్ సోముల లచ్చయ్య పేర్కొన్నారు.



శ్రమదానం చేపట్టకముందు రాళ్లు తేలి అధ్వానంగా ఉన్న నందేడువలస, నూరువరహాలపాడు రోడ్డు



శ్రమదానంతో రోడ్డు నిర్మిస్తున్న గిరిజనులు

# పిచ్చికుక్క స్వైరవిహారం

**● ఇద్దరి చిన్నారులు, పశువులకు గాయాలు**

**పాచిపెంట:** పి. కోనవలసలో గురువారం పిచ్చికుక్క స్వైర విహారం చే సింది. ఈ దాడిలో ఇద్దరి చిన్నారులు, నాలుగు పశువులకు గాయాలయ్యాయి. పిచ్చి కుక్క కాటుకు ఐదేళ్ల చోడిపల్లి గణేష్, ఆరేళ్ల వేగ్నేశ జయశ్రీ గురయ్యారు. దీంతో గ్రామస్థులు భయాందోళన చెందారు. కుక్కకు చిన్నారులు ఎదురు పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కుక్కను తరుముతుండగా మరో నాలుగు పశువులకు గాయపరిచి పరారైంది. గాయపడిని చిన్నారులకు సాలూరు సీహెచ్‌ఎన్సీలో చికిత్స అందించారు.




# జ్వరంతో విద్యార్థి మృతి

● ఐదు రోజులుగా అస్వస్థత
● కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి
● విషాదంలో తల్లిదండ్రులు

**జోగింపేట (సీతానగరం):** జోగింపేటలోని ఏపీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న పట్లసింగ్ గణేష్ (10) జ్వరంతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆశీర్వాదం అందించిన వివరాలిలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలం కొంగుకుప్ప గ్రామానికి చెందిన గణేష్ గత నెల 13న గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో చేరాడు. అయితే ఈనెల 12న గణేష్‌కు జ్వరం రావడంతో తల్లి దండ్రుల సహకారంతో పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సనందించినా జ్వరం తగ్గుముఖం పట్టకపోవడంతో వైద్యుల సలహా మేరకు బుధవారం ఉదయం బాలుడిని విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతున్న గణేష్ అదేరోజు సాయంత్రం మృతి చెందాడు. దీంతో తల్లి సాయమ్మ, తండ్రి చిన్నారావులు బోరున విలపిస్తున్నారు. గణేష్‌కు చికెన్ సెల్ ఎనీమియా అనే వ్యాధితో బాధపడుతున్నట్టు తల్లిదండ్రులు తెలిపినట్టు ప్రిన్సిపాల్ చెబుతున్నారు.




గురుకుల పాఠశాలలో వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్, మృతి చెందిన గణేష్ (ఫైల్)

ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ అప్పారావు పాఠశాలను సందర్శించి మృతికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థి గణేష్ మృతి చెందడంతో సహ విద్యార్థుల్లో విచారం అలుముకుంది.

# బలిగొన్న మద్యం వ్యసనం!

**● తాగుడు అలవాటుపై తండ్రి, భార్య మందలింపు**
**● మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య**

**విజయనగరం క్రైం:** మద్యానికి బానిసైన వ్యక్తిని తండ్రి, భార్య మందలించడంతో బుధవారం రాత్రి ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టూటౌన్ ఎస్‌ఐ దుర్గాప్రసాద్ అందించిన వివరాలిలా ఉన్నాయి. పీతల సత్యానారాయణ పట్టణంలోని కాటవీధిలో నివాస ముంటున్నారు. ఈయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు నాగేశ్వరరావు (25) కేబుల్ ఆపరేటర్ పనిచేస్తున్నాడు. ఆయనకు గుర్ల మండలం కెల్ల గ్రామానికి చెందిన శ్రీలక్ష్మితో ఐదేళ్ల క్రితం వివాహ మైంది. వీరికి మూడేళ్ల పాప, ఐదునెలల బాబు ఉన్నారు. ఇటీవల నాగేశ్వరరావు మద్యానికి బానిసై విధులు సరిగ్గా నిర్వర్తించకపోవడంతో తండ్రి, భార్య శ్రీలక్ష్మి మందలిస్తూ వస్తున్నారు. బుధవారం కూడా మద్యం తాగి రావడంతో వారు మందలించడంతో నా గేశ్వరరావు ఇంట్లోకి వెళ్లి తలుపు గడియ పెట్టుకున్నాడు. కుటుంబ సభ్యులు నిద్రపోతున్నాడనుకున్నారు. గురువారం ఉదయం ఎంతకీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి కిటికీలోంచి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉన్నట్లు గమనించి కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి నాగేశ్వరరావు ఆత్మహత్యకు కారణాలు తెలుసుకున్నారు. తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దుర్గాప్రసాద్ తెలిపారు.

# పని కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయాడు!

**విద్యుదాఘాతానికి పొందూరు వాసి దుర్మరణం**

**మెరకముడిదాం:** మండలంలోని జి.మర్రివలసలో విద్యుదాఘానికి ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలివి.. శ్రీకాకుళం జిల్లా పొందూరు గ్రామానికి చెందిన చౌదరి పాపయ్య (35) విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేస్తుండగా, షాక్ గురై, అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. తోటి సిబ్బంది, స్థానికులు ఆయనకు స్థానిక పీహెచ్‌సీలో ప్రథమ చికిత్సనందజేశారు. అనంతరం చీపురుపల్లి ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా, మార్గమధ్యలో పాపయ్య మృతి చెందాడు. రెస్కో పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుపనులు చేపట్టేందుకు విజయటవర్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ పనిలో భాగంగా పాపయ్య పనుల నిమిత్తం వచ్చాడు. విధి నిర్వహణలో ఉండగా, సిబ్బంది నిర్లక్ష్యమో మరే కారణమో తెలియదు కాని ఆయన మృతి చెందాడు..



108లో చికిత్స పొందిన పాపయ్య







## వీడని హత్య కేసు మిస్టరీ

**పార్వతీపురం:** పట్టణంలో సంచలనం సృష్టించిన పట్నాన మురళీకృష్ణ హత్య మిస్టరీ నేటికీ వీడలేదు. తుపాకీతో కాల్చి పరారైన దుండగులను పట్టుకొనేందుకు పోలీసు బృందాలు దర్యాప్తును కొనసాగిస్తున్నాయి. మురళీకృష్ణ హత్యకు సంబంధించి వ్యాపార భాగస్వాములను పోలీసులు ప్రశ్నించినప్పటికీ ఎటువంటి సమాచారం కేసుకు సంబంధించి లభించడం లేదని తెలుస్తోంది. రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఒక వ్యక్తిని తుపాకీతో కాల్చి దుండగులు పరారు కావడంతో పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులు తమదైన శైలిలో అన్ని కోణాల్లో దర్యాప్తు నిర్వహిస్తున్నప్పటికీ దుండగులు ఎవరన్నది ఇంకా తేలలేదు. దీనిపై గురువారం ఇన్‌చార్జి డీఎస్పీ త్రినాథ్ వద్ద ప్రస్తావించగా అన్ని కోణాల్లో దర్యాప్తును నిర్వహిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

## గాయత్రిలో నేడు రెడ్డీస్ ల్యాబ్ జాబ్ మేళా

**పార్వతీపురం టౌన్:** పట్టణంలోని గాయత్రీ డిగ్రీ కళాశాలలో రెడ్డీస్ ల్యాబ్ వారు నిరుద్యోగ యువతకు శుక్రవారం జాబ్ మేలా నిర్వహిస్తున్నట్టు గాయిత్రీ, వాసవీ కళాశాలల కరస్పాండెంట్ పీవీ మణికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 60 శాతం మార్కులు సాధించాలన్నారు. 2017లో ఇంటర్ పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులన్నారు. సెలక్షన్‌కు హాజరయ్యే వారు 10వ తరగతి ధ్రువీకరణ పత్రం, ఆధార్, విద్యార్థత జెరాక్స్‌లు, రెండు ఫొటోలతో హాజరు కావాలన్నారు.

# టీఎంసీ నియామకం ఎప్పుడు?


పట్టణ ఇందిరాక్రాంతి పథం కార్యాలయం

**• ఏళ్ల తరబడి ఖాళీ • మహిళలకు అందని ప్రభుత్వ ఫలాలు**

**పార్వతీపురం టౌన్:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (పట్టణ వెలుగు) కార్యాలయ టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ నియామకం కలగా మిగిలిపోతుంది. ఐదేళ్లగా ఈ పోస్టు ఖాళీగా ఉండడంతో పట్టణంలోని 950 మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు అరకొరగా అందుతున్నాయి. 2012లో ఇందిరా క్రాంతి పథం (టౌన్ మిషనర్ కో ఆర్డినేటర్) అధికారిగా ఉన్న లక్ష్మునాయుడు ఇక్కడ నుంచి విజయనగరం మెప్మా కార్యాలయానికి పదో న్నతిపై వెళ్లారు. అప్పటి నుంచి ఇన్‌చార్జ్‌లు, సీవోల పాలనలోనే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పాలన వ్యవహారాలను సాగుతున్నాయి. కోట్లాది రూపాయల రుణాల లక్ష్యాలను చేరుకోవాలంటే సమర్థుడైన టౌన్ మిషన్ కో ఆర్డినేటర్‌తోనే సాధ్యమవుతుందనేది వాస్తం. సంవత్సరాలు గడిచిపోతున్న టీఎంసీ నియామకంతో ప్రజా సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**మార్గదర్శకత్వం ఇచ్చేవారే లేరు**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలే మహారాణులంటూ ఊదరగొడుతుంది. మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా సీవోలు రుణాలను మంజూరు చేయిస్తున్నప్పటికీ ఆ రుణాలను ఎలా ఖర్చు చేసి, ఎలా ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలనే చెప్పి మార్గదర్శకత్వంలో నడిపించే టీఎంసీ లేకపోవడం విచారకరం. మహిళల ఆర్థిక స్వావలంబనే ముఖ్యమని చెబుతున్నమాటలు పారదర్శకతలేని మాటలగానే నిలిచిపోతున్నాయి.

ఇన్‌చార్జ్‌ల పాలనలో ఎన్నాళ్లయినా మ హిళా సంఘాలకు ఒరిగేదేమిలేదనేది వాస్తవం. శాశ్వత ప్రాతిపదికన టీఎంసీని నియమిస్తే మహిళా సంఘాల సభ్యులకు మేలు కలుగుతుందనే అభి ప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్అండ్‌బీ దారిలో అడుగుకో గొయ్యి

**పార్వతీపురం టౌన్:** పట్టణంలోని నవరత్న థియేటర్ కూడలి సమీపంలోని బైపాస్ రహదారి నుంచి కొత్తవలస రైల్వే గేటు దగ్గరి సాయిరాం కాలనీకి వెళ్లే రహదారి వరకు ఆర్అండ్‌బీ రహదారి గోతులమయంగా మారింది. పార్వతీపురం నుంచి శ్రీకాకుళం, విశాఖపట్నం నుంచి ఒడిశా, చత్తీష్‌గఢ్ వెళ్లే భారీ వాహనాలను ఈ రహదారిలోనే వెళ్తాలి. రోజు రోజుకు గోతులు పెద్దవి కావడంతో పాదచారుల, వాహన చోదకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. నవరత్న థియేటర్ కూడలి నుంచి రైల్వే గేటు మీదుగా ఫ్లైవర్ నిర్మాణం అవుతున్న సమయంలో ఈ రహదారి అధ్వానంగా మారడంతో వాహనచోదకులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. సుమారు మూడు నెలల నుంచి రహదారి అధ్వానంగా ఉందని, మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఆర్అండ్‌బీ అధికారులకు లిఖితపూర్వకంగా తెలిపినప్పటికీ స్పందన లేకపోవడం విచారకరమని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.


ఆర్అండ్‌బీ రహదారిలో గోతులు

## వేతనాల పెంపుపై ఆదేశాలు జారీ

**పార్వతీపురం:** రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ద్వారా నియామకమైన ఒప్పంద, ఔట్‌సోర్సింగ్, కేజీబీవీ విద్యాలయాల సిబ్బందికి వేతనాలు పెంచుతూ ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ గురువారం ఆదేశాలు జారీ చేశారని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సామల సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో పని చేస్తున్న మిస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్‌టీ, అకౌంటెంట్, తదితర సిబ్బందికి రూ. 17,755, ఐఈఆర్‌టీఈ, డీఎల్ఎంటీఎస్, తదితర సిబ్బందికి రూ. 20,255, మెసెంజర్స్, పార్ట్ టైం బోధకులకు రూ. 14,203 చొప్పున పెరిగినట్టు చెప్పారు. కేజీబీవీ ప్రత్యేకాధికారులకు రూ. 25 వేలు నుంచి రూ. 27,755, కేజీబీవీ సీఆర్‌టీలకు రూ. 19 వేలు నుంచి రూ. 21,755 చెల్లిస్తారని చెప్పారు. అదే విధంగా వంట మనిషి, అటెండర్, స్వీపర్, కంప్యూటర్ ఆపరేటర్, నైట్ వాచ్‌మెన్‌లకు రూ. 14,203 చెల్లిస్తారని తెలిపారు. కేజీబీవీ ఏఎన్ఎంలకు రూ. 17,755, పీఈటీలకు రూ. 21,755 చొప్పున చెల్లిస్తారని చెప్పారు. పెంచిన వేతనాలను ఆగస్టు 1 నుంచి అమలు చేయనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఘనంగా మహా విద్యా హోమం

**పార్వతీపురం టౌన్:** పట్టణంలోని దుర్గగుడివీధిలో శ్రీసర్వమంగళాదేవి పీఠం వద్ద హోమ సహస్ర చండీయాగంలో భాగంగా గురువారం యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డి, కుటుంబ సభ్యులతో మహా విద్యా హోమాన్ని నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ అనంతరం పరశు అర్చన, శ్రీచక్రార్చనలతో పాటు , వివిధ పూజలు చేయించారు. 9 గంటల నుంచి దీక్షా యోగ సంకల్పం, అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్ర మండల అవాహన అర్చనలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎం.అశ్విన్‌రెడ్డితో ప్రత్యేక హోమాలు, యజ్ఞాలు చేయించారు. సాయంత్రం చండీ హోమం, సహస్ర లింగార్చన, సుదర్శ హోమాలు, నీరాజన మంత్ర పుష్ప స్వస్తి వచనాలు రుత్వికుల వేదమంత్రాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కాళిదాసుశర్మ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం నుంచి శ్రావణ మాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీసర్వమంగళాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ పూజలకు ఒడిశాలోని పూరి గోవర్ధన పీఠాధిపతి అభేదానంద సరస్వతీ స్వామి, ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస నందా స్వామి పాల్గొంటారన్నారు.


పూజలు చేయిస్తున్న కాళిదాసుశర్మ

## చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**పార్వతీపురం:** పట్టణంలో శుక్రవారం నిర్వహించనున్న అగ్రిగోల్డ్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఆర్‌వీఎస్ కుమార్ కోరారు. గురువారం సీపీఐ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో 32 లక్షల మంది ఖాతాదారులు ఉన్నారని, ఇందులో 19.52 లక్షల మంది ఖాతాదారులకు అగ్రిగోల్డ్ సంస్థ రూ. 7,600 కోట్లను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన అగ్రిగోల్డ్ బాధితులకు రూ. 5 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం దీనిపై స్పందించాలని సూచించారు. ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ కస్టమ్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ నాయుడు, నాయకులు గెంబలి శ్రీనివాసరావు, గోవింద, ఎన్.అనంతరావు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న కుమార్

## వీరబ్రహ్మేంద్రస్వామిని అవమానించడం తగదు

**• విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు**

**పార్వతీపురం టౌన్:** పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని అవమానిస్తూ టీవీ కార్యక్రమాలు నిర్వహించి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోనేది లేదని పట్టణ శ్రీవిశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అరిటికట్ల ఉ మామహేశ్వరరావు అన్నారు. గురువారం ఆ సంఘ భవనంలో విలేఖరులతో మాట్లాడుతూ ఈ నెల 12న ఒక టీవీ ఛానల్‌లో వీరబ్రహ్మేంద్రస్వామిపై త ప్పుడు కార్యక్రమాన్ని ప్రచారం చేయడం బాధాకరమన్నారు. అలాగే ఈశ్వరీ అమ్మవారిపై తప్పుడు కథనంతో కూడిన కార్యక్రమాన్ని ప్రజలకు చెప్పడం, చూపించడం సరికాదన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి వారిని బ్రహ్మం అని సంబోధించి ఏకవచనంతో పిలవడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే నని అన్నారు. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్రం మొత్తం నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం ప్రచారానికి కారకులైనవారు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఎ.కోటేశ్వరరావు, కోశా ధికారి ఎన్. శంకరరావు, టి.శ్రీనివాసరావు, ఎ.నారాయణరావు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

## 22న చలో విజయవాడకు తరలి రండి

**పార్వతీపురం టౌన్:** చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మిక ఉద్యోగ సంఘం నాయకులు గాంధీ కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నెల 22న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోడపత్రిక విడుదల చేశారు. తాత తండ్రుల నుంచి పారిశుధ్య కార్మికులగా పనిచేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బం దులకు గురిచెయ్యడం సరికాదన్నారు. 279 జీవో తో ఎంతో మంది ఒప్పంద కార్మికుల కుటుంబాలు రహదారిన పడే అవకాశం ఉందన్నారు. 22వ తేదీన సీఎం క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామ న్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులంతా హాజరు కావాలన్నారు.


చలో విజయవాడ గోడపత్రికను విడుదల చేస్తున్న కార్మిక నాయకులు

## సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

**పార్వతీపురం:** రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం ద్వారా అందుతున్న వినతులను పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తహసీల్దార్ రఫీ అన్నారు. గురువారం మండలంలోని పులిగుమ్మి, బందలుప్పి గ్రామాల్లో సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య అయినా వినతులను అందిస్తే పరిష్కరించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, వీఆర్‌వోలు, ఆర్‌ఐ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ రఫీ

## గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గురువారం వరకు బుక్ చేసుకున్న జియ్యమ్మవలస మండలం పరజపాడు, గురుగుబిల్లి మండలం సుంకి, సంతోషపురం, పార్వతీపురం పట్టణ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దలచిన వారు 9666023456 నెంబర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

## సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ ------------------ ------ లై
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి


వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

## ఊపందుకున్న ఉభాలు

**పార్వతీపురం:** మండలంలో రైతులు ఉభాలు ప్రారంభించారు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో మడుల్లో నీరు చేరింది. దీంతో ఇప్పటివరకు ఉభాలు ప్రారంభించలేని రైతులు ఉభాలును ప్రారంభించారు. ఆలస్యంగా ఉభాలు ప్రారంభం కావడంతో ఈ ఏడాది పంట ఏ విధంగా ఉంటుందోనని రైతులు సందిగ్ధంలో ఉన్నారు.

## సస్యరక్షణ చేపడితే అధిక దిగుబడులు

**బలిజిపేట:** ఖరీఫ్‌లో వ్యవసాయ సిబ్బంది సూచనలను పాటిస్తూ సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్మ బీటీఎం ఎం.జయలక్ష్మి అన్నారు. గురువారం నారం నాయుడువలసలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ద్రవజీవ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. వరినాట్లు వేసే ముందు నారు చివర్లను తుంచి వరుస క్రమంలో నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం ఎం.యామినిదివ్య, వ్యవసాయాధికారి ఎ.నాగేశ్వరరావు, ఏఈవో, ఎంపీఈవోలు పాల్గొన్నారు.


వరినాట్లుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆత్మ బృందం

## మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయండి

**బలిజిపేట:** మూడోదశ ఓడీఎఫ్‌కు ఎంపికైన గ్రామాల్లో శత శాతం మరుగుదొడ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీరామ్మూర్తి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామకార్యదర్శులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణపురం, వెంగాపురం, నూకలవాడ, వెంగళరాయపురం, గంగాడ గ్రామాల్లో నిర్దేశించిన కాలానికి మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హనుమంతరావు, ఉపాధిహామీ ఏపీవో ఈశ్వరమ్మ, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.


గ్రామకార్యదర్శులతో సమావేశమైన ఎంపీడీవో

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**బలిజిపేట:** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బి.చిరంజీవులు అన్నారు. గురువారం బలిజిపేటలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గడిచిన మూడు సంవత్సరాల్లో 7,536 పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. 98 మంది బీసీలకు, 21 మంది కాపులకు రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. నీరుచెట్టులో భాగంగా రూ. 4 కోట్ల 13 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. నూకలవాడ, గళావల్లి, శ్రీరంగరాజపురం గ్రామాలకు రహదారులకు నిధులు మంజూరు అయ్యాయన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

# పూజలకు సిద్ధమవుతున్న వినాకులు

**• ప్లాస్టరాఫ్ పారీస్, రంగుల విగ్రహాలకు తగ్గిన గిరాకీ • మట్టి విగ్రహాలపై చూపు**

**సీతానగరం:** వినాయక చవితి కోలాహలం మండలంలో అప్పుడే మొదలైంది. చవితికి వినాయక విగ్రహాలు పెద్ద ఎత్తున సిద్ధం చేస్తున్నారు. ఏటా ప్రతీ గ్రామంలో వినాయక ప్రతిమలు ఉంచి కొలవడం ఆనవాయితీ. చాలా గ్రామాల్లో 9 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీంతో 15 రోజుల ముందు గానే గ్రామంలోని యువత చందాలు సేకరించేందుకు సిద్ధమయ్యారు. మట్టితో చేసిన వినాయకుని విగ్రహాలు వినియోగానికి యువత దృష్టి సారించింది. ఒక పెద్ద విగ్రహం తయారీకి 10 నుంచి 15 రోజుల వ్యవధి పడుతోంది. దీంతో నెల రోజుల ముందు నుంచే విగ్రహాల తయారు చేస్తున్నట్టు తయారీదారులు చెబుతున్నారు. ప్లాస్టరాఫ్ పారీస్ విగ్రహాలు, రంగులు వేసిన ప్రతిమలు వాడడంతో ఆ రసాయనాలు నీటిలో కలిసి కాలుష్యం ఏర్పడుతోంది. దీనితో మట్టి విగ్రహాల వైపే మొగ్గు చూపుతున్నట్టు చెబుతున్నారు.

**నిమజ్జనానికి నీరు కరువు**

ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో చెరువుల్లో చుక్కనీరు చేరలేదు. చవితి పూజలు అనంతరం విగ్రహాలను చెరువుల్లో, నదుల్లో నిమజ్జనం చేస్తారు. అయితే చెరువుల్లో నీరు లేకపోవడంతో ఎక్కడ నిమజ్జనం చేయాలో తెలియక భక్తుల్లో ఆందోళన నెలకొంది.


సీతానగరంలో అమ్మకానికి సిద్ధం చేసిన విగ్రహాలు

# ఐకమత్యంతో పని చేయండి

**• పార్టీ సమావేశంలో ఎమ్మెల్సీ జగదీష్**

**బలిజిపేట:** నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేసి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని శాసనమండలి సభ్యుడు ద్వారపురెడ్డి జగదీష్ పిలుపునిచ్చారు. గురువారం శ్రీ కన్యకాపరమేశ్వరి కళ్యాణమంటపంలో పార్టీ అధ్యక్షుడు పి.సత్యనారాయణరాజు అధ్యక్షతన మండల తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నప్పటికి నాయకుల సఖ్యత లేని కారణంగా అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ఒకే మాట ఒకే బాటగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల్లో ఐక్యత లోపిస్తే పార్టీకి తీవ్ర నష్టమన్నారు. ఈ సమావేశానికి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకటనాయుడు, ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ మండల రాధ, మాజీ ఎంపీపీ శంబాన సత్యంనాయుడు, పార్వతీపురం ఏఎంసీ ఛైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, ఆసుపత్రి సలహా సంఘ అధ్యక్షుడు వి.సుబ్బారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వి.సాయిరాం, పెంకి వేణుగోపాలనాయుడు, పి.నారాయణరావు, ఎం.పాపినాయుడు, ప్రసాదరావు. పి.రామ్మోహన్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమన్వయకమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్, హాజరైన నాయకులు, కార్యకర్తలు

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ

**బలిజిపేట:** పెదపెంకి జడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురజాడ విద్యా సంస్థల అధినేత ప్రోత్సాహకాలను అందజేశారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభకనబరచిన బలగ ఇంద్రాణి, ఎ.ఉపేంద్రలకు గురజాడ విద్యాసంస్థల అధినేత జి.స్వామినాయుడు దుశ్శాలువతో సత్కరించి మెమెంటో అందించారు. గ్రామపెద్ద సత్యంనాయుడు ఇద్దరు విద్యార్థులకు రూ. 12,500 చొప్పున పారితోషికం అందజేశారు. గులిపల్లి మోహన్‌గోపాల్ ఈ ఇద్దరు విద్యార్థులకు రూ. 500 చొప్పున, జి.అరుణ్‌కుమార్ రూ.500 చొప్పున, జి.శివరాం విద్యార్థులకు రూ. 500 చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామారావు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిభకనబరిచి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న దాతలను అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఈర్ల సంజీవనాయుడు, జి.అప్పలనాయుడు, పి.రామ్మోహన్, జి.శ్రీనివాసరావు, రవితేజ, దుర్గప్రసాద్ పాల్గొన్నారు.


విద్యార్థులను సత్కరిస్తున్న పెదపెంకి పెద్దలు

## పాఠశాల తనిఖీ చేసిన డిప్యూటీ డీఈవో

**చినమేరంగి (జియ్యమ్మవలస):** చినమేరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిప్యూటీ డీఈవో సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో వసతి సౌకర్యాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బదిలీల నేపథ్యంలో పాఠశాలలో తెలుగు బోధించేవారు ఒక్కరే ఉన్నారని, బీజే పురం ఉన్నత పాఠశాలలో తెలుగు బోధించేవారు ముగ్గురు ఉన్నందున అక్కడి నుంచి ఒకరిని ఇక్కడకు డిప్యూటేషన్‌పై పంపించాలని ఉపాధ్యాయులు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు.

## సార్వత్రిక పాఠశాలకు తుది గడువు 31

**కురుపాం:** 2017-18 విద్యా సంవత్సరంలో సార్వత్రిక పాఠశాలలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చేరగోరు విద్యార్థులకు ఈ నెల 31 వరకు గడువు ఉన్నట్టు ఎంఈవో ఎన్.సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 10వ తరగతిలో చేరగోరు వారు 15 సంవత్సరాలు నిండి ఉండాలని, ఇంటర్‌లో చేరేవారు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఈ నెల 31లోగా ఎలాంటి అపరాధ రుసుం లేదని తెలిపారు. ఆసక్తి గల వారు సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించి ప్రవేశాలు పొందాలని సూచించారు. ఇతర వివరాలకు సార్వత్రిక పాఠశాల జిల్లా కో ఆర్డినేటర్ ఎం.రమేష్‌బాబు, ఎంఈవో ఎన్.సత్యనారాయణలను సంప్రదించాలని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**గరుగుబిల్లి:** గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి అన్నారు. గురువారం గరుగుబిల్లి, హిక్కింవలస గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్‌లో పూర్తిస్థాయిలో వివరాలు లేకుంటే సమస్యలను తెలియపర్చాలన్నారు. రైతులకు అసౌకర్యం కలగకుండా రైతు సేవలో రెవెన్యూశాఖ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

# కాంగ్రెస్‌ను బలోపేతం చేయండి

**● మాజీ మంత్రి జెనక్‌దూడ్**

**పర్లాకిమిడి:** కార్యకర్తలు గ్రామ స్థాయిలో పర్యటించి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన మాజీ మంత్రి జెనక్‌దూడ్ పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీపై అసంతృప్తితో ఉన్నప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కడతారన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి దాశరథిగొమాంగో మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకూ కలిసికట్టుగా కష్టపడితే మోహన, పర్లాకిమిడిలు కాంగ్రెస్ పరమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సూర్యారావు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గజపతిరావు, పట్టణ అధ్యక్షుడు బసంత్‌పండా, ప్రేమికమండల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీసీసీ కార్యదర్శి దాశరథి గొమాంగో

## పేదల ఆర్థికాభివృద్ధికి కార్యాచరణ



మాట్లాడుతున్న తనక్‌మహంతి

**పర్లాకిమిడి:** పేదల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా కార్యాచరణ చేశామని డీఆర్‌డీఏ పీడీ తనక్‌మహంతి తెలిపారు. స్థానిక ఆంధ్రాబ్యాంకు శిక్షణ కార్యాలయ భవనంలో ఆయన మాట్లాడుతూ గజపతి జిల్లాలో 45 పంచాయతీల్లో సుమారు 20 వేల మంది దారిద్ర్యరేఖ దిగువఉన్న పేదలకు ఆర్థికంగా ఎదిగేందుకు పలు పథకాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీడీ సామంత్రాయ్‌తో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పెన్‌డౌన్



నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

**పర్లాకిమిడి:** గజపతి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న పెన్‌డౌన్ సమ్మె గురువారం రెండోరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జుదిష్టర్ రణసింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడో వేతన కమిషన్ అమలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరో రెండురోజులపాటు వేచి చూస్తామని, అప్పటికే అమలు కాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మినిస్టీరియల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌దే విశాఖ భూ కుంభకోణం పాపం

**● గిరిజన ఉద్యోగుల సంఘ న్యాయ సలహాదారు రేగు**

**సాలూరు:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తప్పుడు జీవో వల్ల బినామీ గిరిజన ఉద్యోగి ప్రస్తుతం రూ.4వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డాడని గిరిజన ఉద్యోగుల సంఘ న్యాయసలహదారు రేగు మహేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. విశాఖ భూకుంభకోణంలో ప్రధాన పాత్రదారి గేదెల గణేశ్వరరావు నకిలీ గిరిజన ధ్రువపత్రాలతో ఉద్యోగంలో చేరాడన్నారు. కురుపాం మండలం మొండెంఖల్ గ్రామానికి చెందిన గణేశ్వరరావు, ఆయన సోదరులు అప్పారావు, కృష్ణారావు, నారాయణరావు తెలగ కులానికి చెందినవారని, అడ్డదారిన గిరిజన ధ్రువపత్రాలు పొందారని చెప్పారు. ఎస్టీ మన్నెదొర ధ్రువ పత్రాలను పొంది ఉద్యోగాల్లో చేరారన్నారు. వీరంతా ఎస్టీ కాదని గిరిజన సంఘాల తరపున 1998లో ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈమేరకు వారిపై విచారణ జరిగిందని తెలిపారు. గేదెల గణేశ్వరరావు తదితరులు ఎస్టీ కాదని వారి ధ్రువపత్రాలు రద్దు చేస్తూ అప్పటి కలెక్టర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌సీ 847/2000 ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ ఆదేశాలపై అప్పట్లో ప్రభుత్వానికి అపీలు చేశారని, ఈ మేరకు బినామీ గిరిజనులు ఉద్యోగాల్లో కొనసాగారని వివరించారు. బినామీలను గిరిజనులుగా గుర్తిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజన శాఖ మంత్రి బాలరాజు జీవో 15, 2012లో జారీచేశారన్నారు. ఆతర్వాత నకిలీ గిరిజనులు వందల కోట్ల రూపాయలు విలువచేసే భూకుంభకోణాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వాల తప్పుడు నిర్ణయాలతో బినామీలు కుంభకోణాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బినామీలకు గిరిజన ధ్రువపత్రం మంజూరులో కృషి చేసిన గిరిజన నాయకులు ఆరిక గుంపస్వామి, విప్లవకుమార్‌ల పేరున కూడా విశాఖలో భూములు ఇచ్చినట్లు సిట్ విచారణలో తేలిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జారీచేసిన జీవో 15ను రద్దు చేయాలని ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. బినామీ గిరిజనుల భరతం పడతామని ఈసందర్భంగా వారు హెచ్చరించారు.



జీవోను చూపుతున్న రేగు, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప

# 4 వేల ఎకరాల్లో మొక్కలు నాటడమే లక్ష్యం

**● వెలుగు ఏపీడీ మురళి**



**బొబ్బిలి రూరల్:** జిల్లాలో 4 వేల ఎకరాల్లో మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామని జిల్లా వెలుగు ఏపీడీ మురళి తెలిపారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.548 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయాలనే లక్ష్యంగా ఉన్నామని తెలియజేశారు. ఇప్పటి వరకు రూ.148 కోట్లు రుణాలు మంజూరు చేశామని తెలిపారు. జిల్లాలో 39 వేల గ్రామాఖ్య సమాఖ్య సంఘాలు పనిచేస్తున్నాయన్నారు. వీటి అభివృద్ధికి విరివిగా రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. బ్యాంకు లింకేజీ రుణాలు శతశాతం రికవరీ అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. ఆమ్ ఆద్మీ బీమాపై మాట్లాడుతూ సక్రమంగా పనిచేస్తుందని చెప్పారు. సంఘ అధ్యక్షుడు ఎవరైనా అవినీతికి పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్ని చోట్ల గతంలో అవినీతి జరిగి ఉండవచ్చునని ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదన్నారు. ఈయన వెంట ఏసీ స్వర్ణలత, ఏపీఎం ఈశ్వరరావు, సీసీ మురళి ఉన్నారు.














# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ రాజ్‌కుమార్



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న డీడీ సునీల్ రాజ్‌కుమార్

**దాసన్నపేట:** దళిత బహుజన శ్రామిక యూనియన్, నేషనల్ క్యాంపైన్ ఆన్ దళిత హ్యూమన్‌రైట్స్ సంస్థల సేవలు అభినందనీయమని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ రాజ్‌కుమార్ అన్నారు. గురువారం తన కార్యాలయంలో డీబీఎస్‌యు, ఎన్‌సీడీహెచ్‌ఆర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా కొనసాగించేందుకు ఉపకారవేతనాలు, ఫీజ్ రీయింబర్స్‌మెంట్, మెయింటెన్స్ ఫీజు, ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజులకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. డీబీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థుల కు సరైన అవగాహన లేకపోవడం పాఠశాల యాజమాన్యాలు సకాలంలో ఆన్‌లైన్ చేయించకపోవడం, బయోమెట్రిక్ అవకపోవడం వంటి కారణాలవలన ఉపకార వేతనాలు ట్యూషన్ ఫీజులు పొందలేకపోతున్నారని తెలిపారు. ఈ సమస్యను అధిగమించాలంటే విద్యార్థులు సకాలంలో ఆన్‌లైన్‌లో జ్ఞానభూమి పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు రాయి మహేష్, ఎన్‌సిడిహెచ్‌ఆర్ కోఆర్డినేటర్ కాళిబాబు, కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 'ఐదునూర్లు' అమల్లో జిల్లాకు గుర్తింపు తేవాలి

## ● ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ



సమావేశంలో మాట్లాడుతున్న పీవో లక్ష్మీశ

**పార్వతీపురం :** రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలోని పార్వతీపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఐదు నూర్లు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, దీని అమలులో విజయనగరం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఐటీడీఏ పీవో డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో ఐదు నూర్లు పథకం అమలుపై ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, తదితరులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా పీవో మాట్లాడుతూ ఐదునూర్లు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రక్తహీనతను నివారించేందుకు గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. జాయింట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యామ్ సుందరి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కన్సల్టెంట్లు సూర్యదీప్తి, కృష్ణ ప్రాజెక్టు అమలుపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎంఎం రవికుమార్‌రెడ్డి, పార్వతీపురం ఐసీడీఎస్ పీవో విజయగౌరి, సూపర్‌వైజర్లు శకుంతల, ఉషారాణి, విజయగౌరి, జానకి, గోవిందమ్మ, ప్రభావతి, అరుణతో పాటు కొమరాడ, పార్వతీపురం మండలాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# చినుకు పడితే చీకటే..!

● చీటికీ మాటికీ విద్యుత్ అంతరాయం
● గ్రామాల్లో మరీ అధికం ● పునరుద్ధరణ పనుల్లో జాప్యం ● గొల్లుమంటున్న పల్లెలు



సబ్‌స్టేషన్

**చీపురుపల్లి రూరల్ :** అప్రకటిత విద్యుత్ కోతతో పల్లెలు గొల్లుమం టున్నాయి. చిన్నపాటి గాలికే కాదు.. చినుకు పడినా.. మండలంలోని మెజార్టీ గ్రామాలు గంటల తరబడి చీకట్లో మగ్గుతున్నాయి. పునరుద్ధరణ పనుల్లో జరుగుతున్న తీవ్రమైన జాప్యం గ్రామీణుల్ని ముఖ్యంగా రైతుల్ని కుంగదీస్తోంది. బ్రేక్ డౌన్ అనంతరం విద్యుత్‌ను పునరుద్ధరించడంలో ఇటీవల విపరీతమైన ఆలస్యం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మరో వైపు స్థానిక ఆర్ఈసీఎస్ అధికారులు మాత్రం తప్పంతా తమది కాదని, ఈపీడీసీఎల్ సంస్థ కూడా పలుమార్లు పవర్ నిలిపివేస్తోందని అంటున్నారు. తప్పెవరిదైనా, బాధ్యులెవరైనా పవర్ కట్ ఫలితాల్ని విద్యుత్ వినియోగదారులు గంటల తరబడి అనుభవించాల్సి వస్తోంది. ఈ పవర్ పాట్లు మండలంలోని వినియోగదారులందరూ ఎదుర్కొంటున్నా.. దీని ప్రభావం పల్లె జనంపై ఎక్కువగా పడుతోంది. మబ్బులు కమ్మినా, చిన్నపాటి చినుకులు పడినా వెంటనే విద్యుత్‌కు అంతరాయం కలుగుతోంది. ఇటీవల ఈ సమస్య అధికం కావడంతో జనం గగ్గోలు పెడుతున్నారు. చీపురుపల్లి మండలంలో ప్రస్తుతం గచ్చలవలస, పీకేపాలవలసల్లో విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయి. గరివిడిలోని 220 కేవీ సబ్‌స్టేషన్ నుంచి చీపురుపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు సరఫరా అయిన విద్యుత్ గచ్చలవలస, పాలవలస సబ్ స్టేషన్ల ద్వారా గ్రామాలకు సరఫరా అవుతోంది. ఎక్కడ ఏ చిన్నపాటి సమస్య తలెత్తినా ఆ పరిధిలోని సబ్‌స్టేషన్ వద్ద సరఫరా నిలిపివేసి అక్కడి మరమ్మత్తు పనులు నిర్వహించాలి. సమస్య గరివిడి 220 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోనిది అయినప్పుడు ఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది హాజరై సమస్యను పరిష్కరించాలి. అయితే, ఇక్కడ ఈ విధానం అమలవుతుందో లేదో గాని సమస్య ఎక్కడిదైనా మండలంలో మొత్తం గ్రామాలన్నింటినీ చీకట్లు అలముకుంటున్నాయి. దీంతో గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఆది, సోమవారాల్లో మండలంలోని దాదాపు అన్ని గ్రామాలు చీకటిలోనే మగ్గాయి. అలాగే, చీపురుపల్లి పట్టణంలో కూడా ఇటీవల పలుమార్లు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అయితే, ఈ అంతరాయానికి ఈపీడీసీఎల్ పరిధిలో తలెత్తిన సమస్యే ప్రధాన కారణమని ఆర్ఈసీఎస్ అధికారులు చెబుతున్నారు.

### ● కాల పరిమితి ముగిసిన కండక్టర్

మాటిమాటికీ విద్యుత్ అంతరాయానికి కాల పరిమితి ముగిసిన పాత కండక్టర్ (విద్యుత్ వైరు) కారణమన్న వాదన వినిపిస్తోంది. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం వేసిన వైర్లు బాగా పాడైపోవడం వల్ల చిన్నపాటి గాలి వీచినా తెగి పోయి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోం దన్నది కొంతమంది అంటున్నారు. ఏది ఏమైనా సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను తగ్గించాలని, పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

### ● సిబ్బంది కొరత

తరచుగా తలెత్తుతున్న విద్యుత్ సమస్యలకు సిబ్బంది కొరతే కూడా ఒక కారణమని అభిప్రాయం వినిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిన సాంకేతిక సిబ్బంది చాలకపోవడంతో ఫిర్యాదులకు సకాలంలో స్పందించలేకపోతున్నారు. రెగ్యులర్ లైన్ మెన్ నిర్వహించాల్సిన పనులు సీజేఎల్ఎంలు చేస్తున్నారని, దశాబ్దాలుగా నియామకాల ఊసెత్తని రెస్కో అధికారులు పనులన్నీ వారి చేతనే చేయిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.



ఆర్ఈసీఎస్ ప్రధాన కార్యాలయం

### ● విద్యుత్ కోతలు మా పరిధిలో లేవు



తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలు మా పరిధిలోనివి కావు. ఈపీడీసీఎల్ నిర్ణయం మేరకు ఇవి అమలవుతాయి. అంతరాయాలు, ఇతర ఫిర్యాదులకు సంబంధించి వీలైనంత వరకూ వెంటనే స్పందిస్తున్నాం. సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం గ్రీవెన్సును నిర్వహిస్తున్నాం. బ్రేక్‌డౌన్‌లు ఎదురైనప్పుడు మరింత మెరుగైన సేవలు అందజేయడానికి కృషి చేస్తాం. **- దన్నాన రామచంద్రుడు, చైర్మన్, ఆర్ఈసీఎస్, చీపురుపల్లి**

# జీసీసీ డిపో డీలర్ల భర్తీకి ఇంటర్వ్యూలు



హాజరైన అభ్యర్థులు

**పార్వతీపురం :** పార్వతీపురం డివిజన్ గిరిజన సహకార సంస్థ పరిధిలో గల గుమ్మలక్ష్మీ పురం, సాలూరు, పార్వతీపురం మండలాల్లో జీసీసీ డిపోల్లో ఖాళీగా ఉన్న 9 డీలర్ల పోస్టుల నియామకానికి సంబంధించి గురువారం ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఇటీవల డీలర్ల పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించారు. ఇందులో అర్హత సాధించిన 51 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. గుమ్మలక్ష్మీపురం మండలం మండ, ఉదయపురం, ఇరిడి, సాలూరు మండలం కొండమోదుల, కేరంగి, మెండంగి, పట్టు చెన్నేరు, గైశిల, పార్వతీపురం మండలం కొరిశీల గ్రామాల్లో గల జీసీసీ డిపోల్లో డీలర్ల నియామకాలను చేపట్టేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పీవో ఆధ్వర్యంలో జీసీసీ డీఎం భాస్కరరావు, ఆర్డీవో కార్యాలయ ఏవో రామకృష్ణ ఇంటర్వ్యూలను నిర్వహించారు.

# సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు



సేంద్రియ ఎరువుల మిశ్రమాన్ని తయారు చేస్తున్న దృశ్యం

**తోటపల్లి (గరుగుబిల్లి) :** సేంద్రియ ఎరువులు వినియోగం అధిక విస్తీర్ణంలో ఉపయోగించేందుకు అవసరమైన చర్యలు ముమ్మరం చేస్తున్నారు. తోటపల్లి జట్టు ప్రకృతి ఆదిదేవో భవన సముదాయంలో జట్టు సంస్థ, వ్యవసాయశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. ముందుగా తోటపల్లి, నాగూరు క్లస్టర్ల పరిధిలోని 10 గ్రామాల్లోని రైతులు రసాయనిక ఎరువులకు దూరంగా ఉండి పూర్తిస్థాయిలో సేంద్రియ ఎరువులను వాడేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని ఎంకేఎస్‌పీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మార్కొండ నూకంనాయుడు తెలిపారు. ఘన, ద్రవ, జీవ పదార్థాలను తయారు చేసి రైతులకు అందిస్తున్నామన్నారు. ఘన, జీవామృతాన్ని తయారు చేసేందుకు 100 కిలో ఆవు పేడ, 2 కిలోల శనగ పిండి, 2 కిలోల బెల్లం మిశ్రమానికి అవసరమైన మేర ఆవు మూత్రాన్ని కలిపి ముద్దగా చేయాలన్నారు. ఈ ముద్దలను గోడకు గాని, నేలకు గాని అతికించేలా చర్యలు చేపట్టాలన్నారు. వారం రోజుల తర్వాత గుండగా చేసి ఎకరా పొలానికి ఉపయోగిస్తే అధిక వరి దిగుబడులు సాధించవచ్చునన్నారు.సేంద్రియ ఎరువులను ఉపయోగించుకునేలా ఇప్ప టికే అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. రైతులకు అందుబాటులో ఉండే వాటిని వినియోగిస్తే ఆర్థికంగా బలోపేతంతో పాటు ఆరోగ్య భద్రత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ప్రతినిధి గొల్లు అన్నపూర్ణమ్మ, అప్పలనాయుడు, మురళీమోహన్, గౌరీశంకరరావు, తదితరులు పాల్గొన్నారు.


అనాథ వృద్ధులకు భోజనం, దుస్తులు అందిస్తున్న దృశ్యం (ఫైల్)

# ఆపద్బాంధవుడు

- స్పందించే హృదయం ఆయనది
- అనాథల మృతదేహాల దహన సంస్కారాలకు ఆర్థిక సాయం
- నిరుపేద విద్యార్థులకు చేయూత
- కళాకారులకు అవార్డుల ప్రదానం

**అనాథలు కనిపించినా.. నిరాదరణకు గురైన వృద్ధులు కంట పడినా.. ఆపదలో ఉన్న వారిని చూసినా అయ్యోపాపం అని సరిపెట్టే వ్యక్తి కాదు అతను. ఆత్మీయంగా పలకరిస్తాడు.. హత్తుకుంటాడు.. ఆదరిస్తాడు.. ఆపన్నులను పెద్దమనసుతో చేయందిస్తాడు.. రోడ్డు పక్కన ఎవరైనా అనాథలు మృతిచెందినట్టు తెలిస్తే దగ్గరుండి దహన సంస్కారాలు చేయిస్తాడు. సేవ చేయడంలోనే తృప్తి ఉంటుందని చెప్పిన తండ్రి మాటను ఆచరిస్తూ ఆయన పేరున ఓ సంఘం కూడా స్థాపించి సేవల్లోనే జీవిస్తున్న ఆయన పేరు శాంతారావు, ఎస్సీ కార్పొరేషన్‌లో సెక్షన్ రైటర్‌గా పనిచేస్తున్నారు.**

(కలెక్టరేట్)

ఎస్సీ కార్పొరేషన్‌లో సెక్షన్ రైటర్‌గా పనిచేస్తున్న శాంతారావు ఆపదలో ఎవరు కనిపించినా సాయం చేస్తుంటాడు. పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేయడం.. వృద్ధులకు ఆర్థిక సాయం పంపిణీ చేయడం.. నిరుద్యోగ యువకులకు ఉపాధిపై శిక్షణ ఇవ్వడం చేస్తుంటాడు. 2011లో తన తండ్రి గోపినాథం పేరున సాంస్కృతిక సేవా సంస్థను స్థాపించాడు. అప్పటి నుంచి వివిధ కళాకారులకు గోపినాథ్ పురస్కారం పేరిట అవార్డులు ప్రదానం చేస్తున్నాడు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన కళాకారులకు అవార్డులు ప్రకటిస్తుంటాడు. రాజకీయాలకు అతీతంగా అవార్డులు ప్రకటించడమే కాదు ప్రతి ఏడాది కలెక్టరు చేతులు మీదుగా ప్రదానోత్సవం నిర్వహిస్తుంటాడు. ఇదిలావుంటే వీటితోపాటు నిరుపేదలకు ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేస్తున్నాడు. అలాగే వృద్ధులకు వివిధ సేవ కార్యక్రమాలు నిత్యం చేస్తుంటాడు. అనాథలుగా ఉన్న వృద్ధులు ఎక్కడైనా కన్పిస్తే వారికి తన వంతుగా సాయం చేస్తూ వారి మన్ననలు పొందుతుంటారాయన. ఎవరూ తోడు లేని వృద్ధులకు భోజనం సదుపాయం కల్పిస్తూ దుస్తులు కూడా అందజేస్తున్నారు. ఐదు సంవత్సరాల నుంచి 1,82,300 రూపాయలు సాయం చేశారు. నిరుద్యోగ యువకులకు వివిధ ఉపాధి అవకాశాలపై శిక్షణ ఇచ్చేందుకు సాయం చేస్తున్నారు. వారికి కావాల్సిన పుస్తకాలు కూడా అందజేస్తున్నారు. వీరి కోసం చిన్న గ్రంథాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. వీరే కాకుండా వికలాంగులకు కూడా తన వంతు సాయం చేస్తున్నాడు. కలెక్టరు గ్రీవెన్స్‌కు వస్తున్న వారితో మాట్లాడి వారి బాధలు తెలుసుకుని తానే దరఖాస్తు రాసి ఇస్తుంటాడు. ఇదే కాకుండా ఎవరైనా అనాథలు మృతి చెందితే వారికి దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇప్పటివరకూ 16 మందికి 32 వేల రూపాయలు అందజేశాడు. ఈయన చేస్తున్న సేవలను వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం గుర్తించి ఇంత వరకూ 119 అవార్డులు ప్రదానం చేశాయి.


మాజీ మంత్రి మృణాళిని, కలెక్టర్ వివేక్‌యాదవ్ నుంచి ప్రశంస...(ఫైల్)

## సేవ చేయడం అదృష్టం



తనకు మిగిలిన వారి కంటే కాస్త ఆర్థిక వెసులుబాటు ఉండటంతో సేవ చేసే అదృష్టం వచ్చింది. సేవ చేయడంలోనే తృప్తి ఉంటుంది. తల్లిదండ్రులు మించిన దైవం లేదని తన తండ్రి చెప్పారు. ఆయన మాటలు మంచి స్ఫూర్తినిచ్చాయి. తండ్రి ఆశయ సాధన కోసం సామాజిక కార్యక్రమాలు చేస్తున్నాను. రానున్న రోజుల్లో మరెన్నో సేవలు చేయాలనుంది.

**- నాడిశెట్టి శాంతారావు, అధ్యక్షుడు, గోపినాథం సాంస్కృతిక సేవా సంఘం**


దహన సంస్కారానికి ఆర్థిక సాయం అందిస్తున్న శాంతారావు (ఫైల్)





**సమాజంలో చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవ్వడానికి మద్యం మహమ్మారేనని అందరికీ తెలుసు. దీని బారిన పడి ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయి. మరెంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. ఇటువంటి వారిని రక్షించేందుకు నేనున్నానంటోంది... ఆల్కహాలిక్స్ ఎనానిమస్ (ఏఏ) ఆశయ సాధన గ్రూప్. ఇది అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో గ్రూప్‌లుగా ఏర్పడి ఎంతో మందిని మద్యం మత్తు నుంచి బయటపడేలా చేస్తోంది. ఈ క్రమంలో కొత్తవలస కేంద్రంగా పదేళ్ల కిందట ఈ గ్రూపు ప్రారంభమైంది. ఎంతోమంది మందుబాబులను సాధారణ వ్యక్తులుగా మారుస్తూ వారి కుటుంబాల్లో ఆనందం నింపింది. ఈ క్రమంలో ఆశయ సాధన గ్రూప్ సాధించిన ప్రగతిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.**

# మార్పే ఆశయం!


- మద్యం మానేలా స్వచ్ఛందగా కౌన్సెలింగ్
- సమాజ చైతన్యానికి కృషి చేస్తున్న ఆల్కహాలిక్స్ ఎనానిమస్ ఏఏ ఆశయ సాధన గ్రూప్
- వారంలో రెండుసార్లు సమావేశాలు
- రాష్ట్రమంతటా శాఖలు...

(కొత్తవలస)

ప్రపంచంలో అందరికంటే అసంతృప్తిగా ఉండేవారు ఎవరైనా ఉన్నారంటే ఆ వరుసలో మందుబాబులు ముందుంటారు. మద్యానికి బానిసైన తనతోపాటు కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకుంటారు. ఇది ఎన్నో పరిశోధనల్లో తేలింది. అమెరికా వైద్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, వివిధ సంస్థలు తాగుబోతు తనాన్ని ఒక తీవ్రమైన వ్యాధిగా గుర్తించాయి. ప్రపంచంలో ముఖ్యమైన ప్రాణాంతక వ్యాధుల్లో మద్యం వ్యసనం కూడా ఒకటని గుర్తించబడింది. దీనికి వైద్యంలో చికిత్సలేదు. దీనిబారిన పడినవారు తాము సర్వనాశనం అవడమే కాకుండా కుటుంబానికి కూడా నష్టపరుస్తారు. తాగుబోతుతనం అనేది అస్వస్థత, భయం పెంచుతూ పోయేవ్యాధి. దీనికి నివారణే లేదు. ఇలాంటి వారికోసమే అంతర్జాతీయ స్థాయిలోనే ఆల్కహాలిక్స్ ఎనానిమస్ (ఏఏ) ఆశయ సాధన గ్రూపుల ఏర్పాటు చేసింది. ఈ గ్రూపులో సభ్యులుగా చేరినవారు ముందుగా తాము తాగుబోతుమని ఒప్పుకుంటారు. దేశంలో కూడా ఇటువంటి గ్రూపులు అన్నిరాష్ట్రాల్లోనూ ఉన్నాయి. రాష్ట్రంలోని 13జిల్లాలోనూ ఈ గ్రూపులు పనిచేస్తూ మద్యంబాబులను మందు మానిపించేందుకు కృషి చేస్తున్నాయి. మద్యానికి బానిసలుగా ఉన్నవారిని గ్రూపులో చేర్పిస్తే వారితో తాగుడు మాన్పించి సాధారణ వ్యక్తులుగా మారుస్తామని కొత్తవలస గ్రూపుసభ్యులు చెబుతున్నారు. కొత్తవలసలో సుమారు పదేళ్ల కిందట ఈ గ్రూపును ఏర్పాటు చేశారు. ఈ గ్రూపును నడుపుతున్నవారు కూడా ఒకప్పుడు మద్యానికి బానిసలైనవారే కావడం విశేషం. వీరు వేరేప్రాంతాల్లో ఉన్న ఈ గ్రూపుల్లో చేరి పరిపక్వత చెంది మద్యం మహమ్మరిని తరిమికొట్టారు. ఆ అనుభవాలతోనే ఇప్పుడు మద్యం మత్తులో ఊగుతున్న చాలామందికి కొత్త జీవితాలు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నారు. తాగేవారందరూ తాగుబోతులు కాదని, మానుకోవాలని దృఢంగా భావిస్తే చాలా సులభంగా మద్యం తాగడం మానేయవచ్చని గ్రూపు సభ్యులు చెబుతున్నారు. మద్యంవ్యసనం నుంచి బైయటపడేందుకు ఉచితంగా

నే

తమ గ్రూపు ద్వారా సహాయం పొందవచ్చం టున్నారు. ఇందులో సభ్యత్వానికి ఎటువం టి రుసుము చెల్లించా ల్సిన అవసరం లేదని గ్రూప్ సభ్యులు తెలిపారు. తమ గ్రూపు లో చేరిన స్థానికులు ఎంతోమంది తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవనం గడుపుతున్నారని తెలిపారు.






- తుమ్మికాపల్లికి చెందిన శివయ్య (పేరుమార్పాం) కొన్నేళ్ల కిందటి వరకూ నిత్యమూ మద్యం తాగుతూ కుటుంబాన్ని పట్టించుకొనేవాడు కాదు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోయింది. దీంతో శివయ్య కుటుంబ సభ్యులు ఏఏ ఆశయ గ్రూప్‌ను ఆశ్రయించారు. దీంతో ఆ వ్యక్తి మద్యం మానేలా గ్రూప్ సభ్యులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అనతి కాలంలోనే శివయ్య మద్యం మానేసి ఏంచాక్కా వ్యాపారం చేసుకుంటూ పదిమందికి మార్గదర్శంగా నిలిచాడు.

- శృంగవరపుకోటకు చెందిన లక్ష్మయ్య (పేరుమార్పాం) ప్రభుత్వ ఉద్యోగి. ఈయన మద్యానికి బానిసై అందరిచేత చీత్కారాలు పడేవాడు. వచ్చిన జీతం వచ్చినట్టే ఖర్చు చేసేసేవాడు. దీంతో కుటుంబానికి ఆసరాగా ఉండాల్సింది పోయి భారంగా తయారయ్యాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ఏఏ గ్రూప్‌ను ఆశ్రయించారు. కొన్నాళ్లు కౌన్సిలింగ్ ఇప్పించారు. దీంతో లక్ష్మయ్య పూర్తిగా మారిపోయాడు. ఇప్పుడు కొత్తవలసలోనే తన విధులను నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు.

ఇలా చెప్పుకుంటూపోతే కొత్తవలసతోపాటు పరిసర గ్రామాల్లోని ఎంతోమంది మద్యంబాబుల జీవితాల్లో ఏఏ గ్రూప్ సభ్యులు వెలుగులు నింపారు.

## వారంలో రెండుసార్లు...

కొత్తవలస గ్రూపులో చేరిన తాగుబోతులను మార్చడానికి రెండు ప్రాంతాల్లో వారంలో రెండేసార్లు సమావేశాలను నిర్వహిస్తుంటారు. ప్రతి సోమవారం, గురువారాల్లో రాజపాత్రుని పాలెం సమీపంలోని విన్నకోట వెంకటరాజు తోట ఆవరణలోనూ, ప్రతి మంగళవారం, శనివారం సాయంత్రం కొత్తవలస సంతమార్కెట్ స్థలంలోనూ ఈ సమావేశాలు నిర్వహిస్తుంటారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు నిర్వహిస్తుంటారు. తమ గ్రూపులో ఎవరు సభ్యులుగా ఉన్నారు? ఎటువంటి అవగాహన కల్పిస్తున్నామనే విషయాలు గోప్యంగా ఉంచుతామని నిర్వాహకులు చెబుతున్నారు. ఎవరైనా మద్యానికి బానిసలైతే ఒకసారి మావద్దకు తీసుకొచ్చి చూడాలంటూ చెబుతున్నారు. వివరాలకు 9989142606, 9618428023 నెంబర్లలో సంప్రదించాలని గ్రూప్ సభ్యులు తెలిపారు.

## అన్ని జిల్లాల్లోనూ గ్రూపులు

తాగుడు సమస్య నుంచి బైటపడడానికి ఏర్పాటు చేసిన ఏఏ ఆశయ సాధన గ్రూపులు కొత్తవలసలోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఉన్నట్టు స్థానిక గ్రూప్ సభ్యులు తెలిపారు. ఆయా ప్రాంతాలవారు వారికి దగ్గర్లోని గ్రూపులో చేరి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. ఫోన్లలో సంప్రదిస్తే అందుకు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.


విజయనగరం పట్టణంలో కురుస్తున్న వాన

## జిల్లాలో వర్షం

**(విజయనగరం, ఆంధ్రజ్యోతి) :** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో గురువారం భారీవర్షం కురిసింది. కొద్ది రోజులుగా ఉదయం వేసవిని తలపించే ఎండ కాయడం... సాయంత్రానికి వర్షం కురవడం జరుగుతోంది. అయితే గురువారం ఉదయం నుంచే వాతావరణం చల్లగా ఉంది.. సాయంత్రానికి మాత్రం వర్షం కురిసింది. జిల్లా కేంద్రమైనంతోపాటు, పార్వతీపురం, సాలూరు, ఎస్.కోట, గజపతినగరం తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అయితే ఖరీఫ్‌కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 40 శాతం ఉభాలు జరగ్గా, గురువారం కురిసిన వర్షం నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు శుక్రవారం నుంచి ఉభాలు విస్తృతం చేసేందుకు నిర్ణయించారు. మరో రెండు రోజలపాటు ఇదే వాతావరణం కొనసాగితే, రైతాంగం ఉభాలు వేసేందుకు ముందుకు వచ్చే అవకాశం వుంది..









# విభిన్నంగా.. వినాయకుడు

- వివిధ ఆకృతుల్లో కొలువుదీరనున్న గణనాథుడు
- జోరుగా విగ్రహాల తయారీ









**మరోవారం రోజుల్లో ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలకు విగ్రహాల తయారీ ముమ్మరంగా సాగుతోంది. విభిన్న ఆకృతుల్లో స్వామివారి విగ్రహాలను కళాకారులు తయారు చేస్తున్నారు. భక్తులను ఆకట్టుకునే రంగులతో రూపొందిస్తున్నారు. ఈనెల 25న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వాహకులు ఆర్డర్లు ఇస్తున్నారు. ఈ మేరకు పెద్దపెద్ద విగ్రహాలను తయారు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో తయారైన విగ్రహాలు వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు తయారీదారులు తరలిస్తున్నారు.**

- విజయనగరం


ఇతర ప్రాంతాలకు విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

# ప్రారంభించి... వదిలేశారు!




● రైతుబజారు నిర్వహణలో మార్కెటింగ్ శాఖ విఫలం ● అందుబాటులో ఉండని తాజా కూరగాయలు
● కొనుగోలుదారులు రాక వెలవెలబోతున్న బజారు ● ఆసక్తి చూపని పట్టణ వాసులు

**శృంగవరపుకోట:** ఎస్.కోటలో ఇటీవల ఏర్పాటు చేసిన రైతుబజారు నిర్వహణలో మార్కెటింగ్ శాఖ విఫలమైంది. ఇక్కడ తాజా కూరగాయలు దొరక్కపోవడంతో పట్టణ ప్రజలు వచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు. నిత్యం వినియోగదారులతో కిటకిటలాడాల్సిన రైతు బజారు వెలవెలబోతోంది. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఆనుకుని అందుబాటులో రైతుబజారు ఏర్పాటు చేసినా వినియోగదారులు కన్నెత్తి చూడడంలేదు. దీనికి దగ్గరగా వున్న శ్రీనివాసకాలనీ, గాంధీనగర్, కాపువీధి, టీచర్స్ కాలనీ, అఫిషియల్ కాలనీవాసులు కూడా రైతు బజారులో కూరగాయలను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపని పరిస్థితి. అన్ని రకాల కూరగాయలు లభ్యం కాకపోవడమే కారణం. దళారీ వ్యవస్థ లేకుండా రైతులు నేరుగా కూరగాయలు విక్రయించేందుకు ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతుబజారు ఏర్పాటు చేసింది. ఇక్కడ ఉన్న రైతులకు పొలాలు ఉన్నాయే తప్ప కూరగాయలు సాగు చేస్తున్న దాఖలాలు లేవు. రూ.కోటి విలువైన స్థలంలో రూ.50లక్షలకు పైబడి నిర్మించిన రైతు బజారులో పూర్తిస్థాయిలో తాజా కూరగాయలు విక్రయించేలా రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మార్కెటింగ్ శాఖపై ఉంది. ఆదిశగా చర్యలు చేపడితే రైతులతో పాటు పట్టణవాసులకు మేలు జరిగే అవకాశం ఉంది.


బెండకాయలు, ఉల్లిపాయలు విక్రయిస్తున్న రైతు

### పాతబస్టాండు మార్కెట్ వైపే మోజు...

ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో పాతబస్టాండు స్థలంలో దశాబ్ధాలుగా కూరగాయల దుకాణాలు ఉన్నాయి. దేవిబొమ్మ కూడలి నుంచి విజయనగరం, విశాఖపట్టణం, అరకు రహదారులను కలుపుకొని సెంటర్ ఉండడంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందింది. ఇక్కడ అన్ని రకాల తాజా కూరగాయలు హోల్‌సేల్, రిటైల్ ధరకు వ్యాపారులు అమ్ముతుంటారు. ఇక్కడి వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. మండలవాసులతో పాటు ఎల్.కోట, వేపాడ మండలాలకు చెందిన వారు పాతబస్టాండు వద్ద సరిపడా కూరగాయలు కొనుగోలు చేస్తుంటారు.


ఎస్.కోటలో రోడ్డుపై విక్రయిస్తున్న ఆకుకూరలు

## ఎంఆర్ బజారులో వసతుల్లేవ్!

**విజయనగరం రూరల్:** జిల్లా కేంద్రంలోని ఎంఆర్ రైతుబజారు అభివృద్ధికి నోచుకోవడం లేదు. 1999లో ఏర్పాటు చేసిన రైతుబజారులో మౌలిక వసతుల్లేవు. ఇక్కడ తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం లేదు. కూరగాయలు నిల్వ చేసుకునే గదులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుబజారులో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఆవరణలో కుళ్లిన కూరగాయలను పడేస్తున్నారు. వీటిని పారిశుధ్య కార్మికులు తరలించకపోవడంతో చెత్త పోగులుగా దర్శనమిస్తున్నాయి. వర్షం పడితే వాటి నుంచి దుర్వాసన వస్తోంది. దీంతో రైతులతో పాటు కొనుగోలుదారులు మూక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి. పందుల సంచారం ఎక్కువగానే ఉంది. ఎస్టేట్ అధికారి విధుల నిర్వహణకు సైతం సరైన భవనం లేదు. రైతుబజారులో రేకుల షెడ్డుల్లోనే కూరగాయలను రైతులు విక్రయిస్తున్నారు. రేకులకు రంధ్రాలు పడడంతో వర్షం పడితే కూరగాయలు తడిసిపోతున్నాయి. ఇక్కడ 62 షాపులు కేటాయించారు. కేవలం 30మంది మాత్రమే కూరగాయలు విక్రయించేందుకు అవసరమైన వసతులు ఉన్నాయి. సరైన షెడ్లు లేక 23షాపులు ఖాళీగా ఉన్నాయి. ఇందులోనే డీఆర్‌డీఏ ఒక షాపు, సీఎంఈవై గ్రూపులు నాలుగు షాపులు నిర్వహిస్తున్నారు.

### రోజురోజుకూ పెరుగుతున్నాయి

మార్కెటింగ్‌శాఖ ఏర్పాటుచేసిన రైతు బజారులో రోజురోజుకూ కూరగాయల విక్రయాలు పెరుగుతున్నాయి. నిత్యం అన్ని రకాల కూరగాయలు 15 నుంచి 20 క్వింటాళ్ల వరకు విక్రయిస్తున్నాం. మొదట్లో గుర్తించిన రైతుల్లో కొంతమంది కూరగాయాలు తీసుకురాకపోవడంతో కొంత ఇబ్బంది కలిగింది. ప్రస్తుతం 30 మంది రైతులు కూరగాయలు విక్రయిస్తున్నారు. కొత్తగా 25 మంది రైతులను గుర్తించాం. పాతబస్టాండులో ధర కన్నా ఇక్కడ తక్కువకే కూరగాయలు లభ్యమవుతున్నాయి.

**- సీహెచ్ సతీష్, ఎస్టేట్ అధికారి, ఎస్.కోట**

## సమాచారం

### ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ అభ్యర్థులకు ఐటీడీఏ చేయూత

**పార్వతీపురం:** ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌కు వెళ్లే నిరుద్యోగ యువతకు వచ్చే నెల 8వ తేదీ వరకు ఉచిత భోజన వసతి, ట్రాక్ సూట్లు, షూస్, స్టడీ మెటీరియల్స్‌ను అందిస్తూ శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అభ్యర్థుల ఎంపిక ఈనెల 19న వైటీసీలో నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులతో పాటు డిగ్రీ చదువుతున్న వారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు 1998 జనవరి 13 నుంచి 2001 జూన్ 27 మధ్యలో జన్మించి ఉండాలని, అన్ని కులాల వారు అర్హులని అన్నారు. ఎత్తు 152.5 సెంటీ మీటర్లు, ఛాతి 5 సెంటీమీటర్లు కలిగి ఉండాలని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగయువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9502276560, 9491044638 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

### నేడు కోస్టల్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్లు

**కొత్తవలస:** వీరభద్రపురం పంచాయతీ నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించనున్నామని ప్లేస్‌మెంట్ అధికారి అడపా శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 2015 నుంచి 2017 సంవత్సరాలలో కోస్టల్ కళాశాలతోపాటు ఇతర కళాశాలల్లో ఇంజినీరింగ్, డిప్లమో, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎప్పారు. కళాశాలకు చెందిన సీఎంఎస్, ఐటీ సర్వీసులో పని చేసేందుకు 300 వరకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు సీతం వెబ్‌సైట్‌లో చూడాలన్నారు. పేర్లను నమోదు చేసుకునేందుకు ఎటువంటి ఫీజులు చెల్లించనవసరం లేదన్నారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యేవారి కోసం కొత్తవలస రైల్వేస్టేషన్, కొత్తవలస ఆర్టీసీకాంప్లెక్సుల వద్ద తమ కళాశాలకు చెందిన బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మహిళలు దేశానికి ఆదర్శం కావాలి

● రాష్ట్ర గనుల శాఖా మంత్రి రంగారావు ● రూ.1.28 కోట్లు స్త్రీనిధి రుణాలు పంపిణీ


స్త్రీనిధి చెక్కు అందిస్తున్న మంత్రి రంగారావు

**బొబ్బిలి:** రాష్ట్రంలోని మళిలు ఆర్థికస్వావలంబన సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని, దీనికోసమే స్త్రీనిధి రుణాలు ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేస్తున్నారని రాష్ట్ర గనులశాఖా మంత్రి సుజయకృష్ణ రంగారావు అన్నారు. గురువారం బొబ్బిలి మున్సిపల్ కార్యాలయంలో స్త్రీనిధి రుణాలపై డ్వాక్రా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క మున్సిపాలిటీకి, కార్పొరేషన్‌కు ఇవ్వని స్త్రీ నిధి రుణాలు బొబ్బిలి పురపాలక సంఘానికి ఇచ్చారన్నారు. ఈ రుణాలు తీసుకున్న మహిళలు వ్యాపారం, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించి వాటి ద్వారా ఆర్థికస్వావలంబన పొందాలని సూచించారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తే వారికి తిరిగి వడ్డీ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకుంటే ఆస్తుల పత్రాలు చూపించాల్సి వుంటుందని, ముఖ్యమంత్రి మాత్రం మహిళలపై నమ్మకంతో ఉచితంగానే రుణాలు అందిస్తున్నారని తెలిపారు. పట్టణస్థాయిలో ఫెడరేషన్ ద్వారా మహిళలకు రుణాలు అందజేస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి మాట్లాడుతూ ఎప్పటినుంచో స్త్రీనిధి రుణాలు పురపాలక సంఘంలోని మహిళలకు ఇవ్వాలని కోరుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు సుజయ కృష్ణరంగారావు, నారాయణల సహకారంతో స్త్రీనిధి రుణాలు తెప్పించుకోగలిగామని తెలిపారు. ఈరుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలపడాలని కోరారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న పొదుపు సంఘాలకు కోటి రూపాయల వరకు స్త్రీ నిధి సంస్థకు హామీగా ఉంటూ మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించేందుకు తమవంతు కృషి చేస్తామని టీడీపీ నాయకుడు తూముల భాస్కరరావు అన్నారు. అనంతరం మొదటి విడతగా మంజూరైన రూ.1.28 కోట్లు విలువైన చెక్‌ను మంత్రి రంగారావు మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, రౌతు రామ్మూర్తి నాయుడు, రాంబార్కి శరత్, కమిషనర్ శంకరరావు, మెప్మా అధికారులు, తదితర శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

### టీడీఆర్ బాండ్లు పంపిణీ

పట్టణంలోని రోడ్డు విస్తరణకు సహకరించిన గృహ యజమానులకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో టీడీఆర్ బాండ్లను మంత్రి రంగారావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ యజమానుల సహకారం అందించిండం అభినందనీయమన్నారు. ఇంకా కొంతమంది అనుమతి పత్రాలు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. కొందరు కోర్టులో వేసిన కేసులు ఉపసంహరించుకుని పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు.

### ఇసుక ధరలు క్షేత్రస్థాయిలో తెలియజేయండి

(విజయనగరం, ఆంధ్రజ్యోతి)

ఇసుక విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ధరల వివరాలను క్షేత్రస్థాయిలో తెలియజేయాలని రాష్ట్ర గనులు శాఖ మంత్రి సుజయ్ కృష్ణారంగారావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ విధానం ప్రకారం ఇసుక ఉచితమన్నారు. లోడింగ్, రవాణా చార్జీల నిమ్మితం కొంత మొత్తం సదరు ట్రాక్టరు యజమానికి చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ మొత్తం ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగం నిర్దేశించిందన్నారు. ఈ మొత్తం కంటే అధిక మొత్తం ఎవరి నుంచైనా తీసుకుంటే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన సమయంలోగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. తోటపల్లి, జంఝావతి, తారకరామ తీర్థసాగర్‌తో పాటు పలు ప్రాజెక్టులు పూర్తికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

# Who can approach Insurance Ombudsman?

## BANK PO/ CLERKS EXAM SPECIAL

### BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

**1. What is PMVVY? Give details.**
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

**2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?**
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

**3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?**
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

**4. Current Account and Saving Account (CASA) deposits are called as what?**
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

**5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?**
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

**6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?**
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

**7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?**
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

**8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .**
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

**9. Which type of General Insurance Policies can be purchased online?**
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

**10. When a person can renew his general insurance policy?**
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

**11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?**
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

**12. What is the premium per member under PMSBY?**
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

**13. Who is the Master Policy Holder for PMSBY?**
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

**14. What is "Group insurance"?**
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

**15. What is the method of Appropriation of Premium in PMSBY?**
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

**16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?**
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

**17. Who can approach Insurance Ombudsman?**
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

**18. Is there any time limit to approach the insurance ombudsman?**
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

**19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?**
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

**20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?**
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

**21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?**
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

**22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)**
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

**23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?**
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

**24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?**
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

**25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?**
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

**26. The second life insurer in India to go public soonis?**
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

**Praturi Potayya Sarma**

**ANSWERS**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) e | 4) c | 7) a | 12) a | 17) c | 22) a |
| 2) b | 5) d | 8) a | 13) c | 18) a | 23) a |
| 3) b | 6) e | 9) e | 14) b | 19) b | 24) d |
| | | 10) a | 15) d | 20) c | 25) a |
| | | 11) a | 16) e | 21) d | 26) a |

## ఉద్యోగాలు

### బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 20**

**కాంట్రాక్ట్ వ్యవధి:** మూడేళ్లు

**విభాగాలు - ఖాళీలు:** టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్‌ఎస్‌ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

**వేతనం:** నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

**అర్హత:** (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** 35 ఏళ్లు మించరాదు

**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 26

**చిరునామా:** General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

**వెబ్‌సైట్:** www.kannada.bmrc.co.in

## అడ్మిషన్స్

### ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

**దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31

**దరఖాస్తు పంపాల్సిన చిరునామా:** ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

**వెబ్‌సైట్:** www.skltshu.ac.in

### ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

**రీసెర్చ్ విభాగాలు:** సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 30

**చిరునామా:** Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

**వెబ్‌సైట్:** www.iias.ac.in


# భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

## భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్‌ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జేమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్‌ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్‌ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. భూగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్తొగ్రఫి
సి) అల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) జోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లిన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లస్టర్
సి) ఆండ్రొమెడా డి) బెటిల్‌గ్లక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) $9.3 \times 8^{10}$ km బి) $9.8 \times 10^{12}$ km
సి) $9.3 \times 10^{12}$ km డి) $9.4 \times 10^{12}$ km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సామేజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సామైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

## పోటీ పరీక్షల ప్రత్యేకం

## జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకోనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
బి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్ఫియర్ బి) కరోనా
సి) క్రోమోస్ఫియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్ఫియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

| సమాధానాలు | | | | | |
|---|---|---|---|---|---|
| | | 13) బి | 20) సి | 27) ఎ | 34) ఎ |
| 1) సి | 7) ఎ | 14) బి | 21) డి | 28) డి | 35) సి |
| 2) బి | 8) బి | 15) డి | 22) ఎ | 29) సి | 36) సి |
| 3) సి | 9) సి | 16) ఎ | 23) బి | 30) ఎ | 37) బి |
| 4) ఎ | 10) ఎ | 17) సి | 24) సి | 31) బి | 38) ఎ |
| 5) బి | 11) డి | 18) డి | 25) బి | 32) ఎ | 39) సి |
| 6) డి | 12) ఎ | 19) సి | 26) సి | 33) సి | 40) ఎ |

## ఉద్యోగాలు

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 21
**రెగ్యులర్ పోస్టులు:** డీజీఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఏజీఎం(సైబర్ సెక్యూరిటి) 1, డీఎం(ఐఎస్ ఆడిట్) 5
**కాంట్రాక్ట్ పోస్టులు:** వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 22
**దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**వెబ్‌సైట్:** www.sbi.co.in

### సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 5
**క్యాంపస్‌లు:** రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
**వేతనం:** నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
**ఎంపిక:** టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 26న
**వెబ్‌సైట్:** www.ccrhindia.nic.in

### ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**పోస్టులు - ఖాళీలు:** రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
**దరఖాస్తు ఫీజు:** 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
**వేదిక:** Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
**వెబ్‌సైట్:** www.iifpt.edu.in

### ఎన్‌ఐపిసిసిడి

**న్యూఢిల్లీ**లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 25
**అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
**వయసు:** 65 ఏళ్లకు మించరాదు
**వేతనం:** నెలకు రూ.45,000
**ఎంపిక:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**వెబ్‌సైట్:** www.nipccd.nic.in/vac.html

### సిఎస్‌ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
**ఖాళీలు:** 13
**అర్హత:** బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్ ) పూర్తిచేసి ఉండాలి.
**ఇంటర్వ్యూలు:** ఆగస్టు 29, 30
**వెబ్‌సైట్:** www.immt.res.in

### బిఆర్ఎయు

**డా.** బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 5
**విభాగాలు:** లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
**దరఖాస్తు ఫీజు:** రూ.2000
**పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 29
**వెబ్‌సైట్:** www.brau.edu.in

### ఐడబ్ల్యుఎస్‌టి

**బెంగళూరు**లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 6
**పోస్టులు:** స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 15
**చిరునామా:** Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
**వెబ్‌సైట్:** http://iwst.icfre.gov.in

## ఎస్సీల రుణాలకు సబ్సిడీ మంజూరు

**గుమ్మలక్ష్మీపురం:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకున్న లబ్ధిదారులు ఆయా మండలాల ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లను కలిసి ఖాతాల్లో సబ్సిడీ డబ్బు పడింది లేనిది చూసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఏఈవో ఎస్. నాగేశ్వరరావు తెలిపారు. గుమ్మలక్ష్మీపురంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాయితీ సొమ్ము రాని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుని ఎంపీడీవో, బ్యాంకు మేనేజర్ సంతకాలతో సంప్రదించాలని కోరారు.

### జీసీసీ ద్వారా పంట రుణాలు

**గుమ్మలక్ష్మీపురం:** గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజన రైతులకు రూ. 15 లక్షలు రుణాలను అందిస్తున్నట్టు జీసీసీ బ్రాంచ్ మేనేజర్ ఎంవీ రమణ తెలిపారు. ఈ రుణాలను సకాలంలో రైతులకు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

# వ్యాధులొస్తే బాధ్యులెవరు?

● యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా ● వందలాది గేదెలు తరలింపు
● చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

**కొమరాడ:** పశు వధపై ప్రభుత్వం నిషేధం విధించినా వందలాది పశువులు ఒడిశా నుంచి తరలివస్తున్నాయి. ఒడిశాలోని అమలాబడి వారపు సంతలో వ్యాపారులు కొనుగోలు చేసిన పశువులను అంతర్ రాష్ట్ర రహదారిలో మండలానికి తీసుకొచ్చి విక్రమపురం పంచాయతీ చంద్రంపేట గ్రామ పొలిమేరల్లో ఉంచుతున్నారు. వీటిని గురువారం పార్వతీపురం వారపు సంతలో వ్యాపారులకు కొంతమంది విక్రయిస్తుండగా, మరికొందరు నేరుగా లారీలు, వ్యానుల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ తంతు అధికార యంత్రాంగానికి తెలిసినా తెలియనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

పశువులను మందగా ఉంచడంతో కొన్ని సందర్భాల్లో ఒకట్రెండు పశువులు మృత్యువాత పడుతున్నాయి. వాటిని అక్కడే పూడ్చడంతో చంద్రమ్మపేట గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వ్యాపారాలు చేస్తున్న వారు సమీప గ్రామస్థులు కావడం గమనార్హం. గ్రామాల్లో పారిశుధ్యం లోపించి


చంద్రమ్మపేట సమీపంలో గేదెల మంద

వ్యాధులు ప్రబలినప్పుడు హడావిడి చేసే అధికారులు వందలాది పశువులు గ్రామ పొలిమేరల్లో మందగా వేయడం, కబేళాలకు తరలించడం చేస్తున్నా ఎందుకు స్పందించడం లేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## చప్పగొత్తిలిలో వనరాజా కోళ్ల పంపిణీ

**చప్పగొత్తిలి (గుమ్మలక్ష్మీపురం/కురుపాం రూరల్):** కురుపాం మండలం చప్పగొత్తిలిలో గురువారం ఐటీడీఏ ఆధ్వర్యంలో వనరాజా కోళ్లను పంపిణీ చేశారు. కురుపాం ఎంపీపీ ఆనిమ ఇందిరాకుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రూ. 4,560లు విలువ గల 45 కోడి పిల్లలు, 2 కోడి గుడ్లను రూ. 810 ఇస్తున్నారు. సీసీడీపీ పథకం కింద గిరిజనులకు అందిస్తున్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గేదెల రామలక్ష్మి, ఏపీఎం ఆర్.రామకృష్ణ, సీపీలు పి. నాగేశ్వరరావు, ఎన్.రాజారావు, ఎన్.లక్ష్మణరావు పాల్గొన్నారు.


వనరాజా కోళ్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఇందిరాకుమారి

## జీసీసీ ఆవరణలో వనం-మనం

**గుమ్మలక్ష్మీపురం:** గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార సంస్థలో గురువారం వనం-మనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జీసీసీ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య పనులు చేపట్టారు. పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం కాగు, బాదం, వేప, తదితర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జీసీసీ అకౌంటెంట్ ఎస్.రాము, సిబ్బంది పాల్గొన్నారు.


జీసీసీ ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

## ఇంటర్నెట్ మూగనోముతో ఇబ్బందులు

**గరుగుబిల్లి:** ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహణకు ఇంటర్నెట్ మూగనోము పట్టడంతో అవాంతరం కలుగుతోంది. మండల కేంద్రంలోని రెవెన్యూ, ఉపాధి, మండల అభివృద్ధి కార్యాలయాల్లో ఇంటర్నెట్ మంగళవారం నుంచి పనిచేయకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు కున్నా సంబంధిత కార్యాలయంలో అవసరమైన పత్రాలను మంజూరు చేస్తున్నారు. అయితే పూర్తిగా రెండు రోజుల నుంచి ఏపీ స్వాన్ పని చేయక పలువురికి సకాలంలో ధ్రువపత్రాలు అందడంలేదు. కొన్నాళ్లగా అవాంతరాలు ఏర్పడటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు., ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో ఇంటర్నెట్‌తో కుస్తీపడుతున్న దృశ్యం

## సారాతో వ్యక్తి అరెస్టు

### 140 లీటర్ల మద్యం స్వాధీనం

**కురుపాం:** ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి సారా తరలిస్తున్న వ్యకిని పట్టుకుని కురుపాం పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం కురుపాం శివారులో స్టోన్ క్రషర్ సమీపంలో ముందస్తు సమాచారంతో రెక్కీ నిర్వహించి ఆరు ట్యూబులు, మోటారుసైకిల్, 140 లీటర్ల సారాతో వెలగాడ చంద్రును పోలీసులు పట్టుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.బాలాజీరావు తెలిపారు. గొలుసు దుకాణాలకు మద్యం అక్రమ రవాణా, సారా అక్రమ రవాణాపై కూడా స్థానిక పోలీసులు కొరడా ఝుళిపిస్తూ కేసులు నమోదు చేస్తుంటే కురుపాం ఎక్సైజ్ పోలీసులకు మాత్రం చీమకుట్టినట్టై నా లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. గతంలో కూడా మండలంలో గొలుసు దుకాణాలపై దాడులు చేసి స్థానిక పోలీసులు కొంతమందిపై కేసులు పెట్టారు.


సారాతో పట్టుబడిన నిందితుడు

## వర్షాలకు రహదారులు జలమయం

**గరుగుబిల్లి:** మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులు జలమయమవుతున్నాయి. కొన్నాళ్లుగా రహదారులు అస్తవ్యస్తంగా ఉండటంతో గోతుల్లో వర్షపు నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బీవీ పురం నుంచి చిన గుడబకు వెళ్లే రహదారి గోతులమయమైంది. ఈ వర్షాలకు నీరు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉండడంతో ఈ ప్రాంతవాసులకు నిత్యం కష్టాలు ఎదురవుతున్నాయి. ఈ మార్గంలో నాటుబళ్లు వెళ్లలేని విధంగా ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సన్యాసిరాజుపేట రహదారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఉల్లిభద్ర ఎర్రన్న గుడి సముదాయం నుంచి రావుపల్లి వెళ్లేవరకు ఉన్న రహదారికి నిధులు మంజూరైనా పనులు ప్రారంభం


గోతుల మయమైన చినగుడబ రహదారి

కాలేదు. దీంతో గోతుల్లో నీరు చేరింది. రహదారులను మెరుగుపర్చాలని వినతులు అందించినా మోక్షం కలగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గ స్థాయి సమావేశానికి హాజరుకండి

**గరుగుబిల్లి:** కురుపాం నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఈ నెల 21న మండల పార్టీ ప్రతినిధులు విధిగా కురుపాం హాజరుకావాలని మండల వైసీపీ అధ్యక్షుడు ఉరిటి రామారావు తెలిపారు. గురు వారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కురుపాం ఎమ్మెల్యే పి.పుష్పశ్రీవాణి ఆధ్వ ర్యంలో నిర్వహించే ప్రత్యేక సమావేశానికి బూత్ కమిటీ సభ్యులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు అధి కంగా తరలిరావాలన్నారు. గ్రామాల్లో సమస్యలను సమావేశంలో చర్చించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బి.అప్పలనాయుడు, రౌతు రామినాయుడు, పెదిరెడ్డి సింహాచలం పా ల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామారావు

## అకస్మాత్‌గా వెలసిన ఉపాధి సమాచార పట్టికలు

**గరుగుబిల్లి:** ఉపాధి హామీ పథకంలో పనుల పరిశీలనకు కేంద్ర బృందం రానున్న సమాచారంతో అధికారులు ఆకస్మాత్తుగా మండల అభివృద్ధి కార్యాలయాల్లో సమాచార పట్టికలను ఏర్పాటు చేస్తున్నారు. పథకం ప్రారంభమైనప్పటి నుంచి కార్యాలయ ప్రాంగణంలో ఎటువంటి సమాచారం పొందుపర్చలేదు. ఇటీవల కేంద్ర బృందం కొన్ని జిల్లాల్లో పనులు పరిశీలించిన సమయంలో అవకతవకలు బయటపడిన విషయం విదితమే. దీంతో జిల్లా పరిధిలో పనులు పరిశీలనకు వస్తున్నట్టు సమాచారం అందింది. ఇప్పటికే మండలాల పరిధిలో 2016 ఏప్రిల్ నుంచి ప్రారంభమైన వివరాలను రికార్డుల్లో పొందుపర్చే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. రెండు సంవత్సరాలకు చెందిన సమాచారాన్ని ఈ నెల 20లోగా పూర్తి చేయాలని



మండల కార్యాలయంలో సమాచార పట్టికలు

సూచించారు. ఉపాధి పథకానికి సంబంధించి పంచాయతీ పరిధిలో 7 రకాల రిజిస్టర్లు, కార్యాలయం పరిధిలో 17 రకాల రిజిస్టర్లు నిర్వహించాలని నిబంధనలు ఉన్నాయి. వీటిపై సంబంధిత యంత్రాంగం దృష్టి సారించలేదు. ఆకస్మాత్తుగా బృందం వస్తున్న దృష్ట్యా ఏర్పాట్లు చేస్తున్నారు. మండల అభివృద్ధి కార్యాలయ గోడపై 2017-18 సంవత్సరానికి సంబంధించి, అలాగే 2016-17లో నిర్వహించిన పనులు వివరాలు, పూర్తయిన పనులు, మొత్తం వ్యయంతో పాటు 2014 నుంచి చేసిన పనులను పొందుపర్చారు. ఇందులో కూడా ఎక్కువ తప్పులు దొర్లాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పథకం ప్రారంభమైనప్పటి నుంచి నిర్వహించిన పనుల పరిశీలనకు సామాజిక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ఏ రికార్డులను చూపించారో అర్థం కాని విధంగా ఉన్నాయి. అంతా సక్రమంగా ఉన్నాయని క్లీన్ చిట్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఒక సారి తనిఖీకి మండలానికి సుమారు రూ. 2 లక్షలు వరకు వెచ్చించారు. తీరా వీరు వెలికి తీసింది ఏమీ లేదు. కేంద్ర బృందం ఏ మేర పరిశీలన చేస్తుందో వేచి చూడాలి.

# దినఫలాలు



**అదృష్టసంఖ్యలు : 3, 8**



**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.



**మిథునరాశి: (మే21-జూన్21):** బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



**సింహరాశి: (జూలై24-ఆగస్టు23):** సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘ కాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.



**కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23):** వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.




**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# మొదటి పేజీ తరువాయి

## కిలిమంజారోపై 'విజయ' హాసం

నుంచి డిగ్రీ వరకు సాలూరు తదితర ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో పూర్తిచేశాడు. హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాడు.

***విద్యార్థి నాయకుడిగా..***

విద్యార్థి దశలో గిరిజన విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా, కార్యదర్శిగా రమణ పనిచేశాడు. పోరాటాల్లో నిత్యం పాల్గొనేవాడు. ట్రైబల్ యూత్ టాప్ ఆఫ్ ద వరల్డ్ యాత్రలు చేశాడు. గిరజనులు ఉన్నత స్థానంలో ఉండాలని నిరంతరం తపన పడేవాడు. 2017 ఫిబ్రవరిలో రమణ తొలుత బీపీరాయ్ శిఖరం అధిరోహించాడు. 18 వేల అడుగుల ఎత్తున ఉన్న శిఖరం ఎక్కాడు. అక్కడ విజయపతాకం ఎగురవేశాడు. 2017 మార్చిలో మరోసారి ఎవరెస్టు శిఖరం బృంద సభ్యులతో పయనమయ్యాడు. 7800 కిలోమీటర్లు వెళ్లిన తరువాత ఉత్తరప్రదేశ్‌కు చెందిన రవికుమార్ (బృందసభ్యుడు) అక్కడి నుంచి 200 అడుగుల కిందకి పడి మరణించాడు. దీంతో ఎవరెస్టు అధిరోహణకు అంతరాయం ఏర్పడింది. ముందుగా సిక్కిం రాష్ట్రంలో హిమాలయ మౌంటెన్ ఇయర్ ఇంగోస్టిట్యూట్ డార్జిలింగ్‌లో తర్ఫీదు పొందాడు. ఎ సర్టిఫికెట్ పొందిన తర్వాత కిలిమంజారో పర్వతారోహణకు బయలు దేరాడు.

**ప్రభుత్వ చేయూత**

పర్వతారోహణ శిక్షణ కోసం రూ.30 లక్షలు కావాలని పార్వతీపురం ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందించాడు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సాయం అందించింది. ఈ సహాయంతో శిక్షణ పొందాడు. రూ.3 లక్షలు విరాళాల రూపంలో అందాయి. కిలిమంజారో పర్వతారోహణకు ముందు శిక్షణ తీసుకునేందుకు పలు విద్యాసంస్థలు, స్నేహితులు ప్రజా ప్రతినిధులు సుమారు రూ.3లక్షలు అందజేశారు. రమణకు చేయూతనందించారు. ప్రస్తుతం సీతానగరం మండలం గిరిజన సంఘం ప్రతిభ పాఠశాలలో అవుట్ సోర్సింగ్‌లో రమణ విధులు నిర్వహిస్తున్నాడు.

***గర్వంగా ఉంది***

'మా కుమారుడు రమణ పర్వతారోహణ పూర్తి చేసి దేశానికి పేరు తెచ్చాడంటే సంతోషంగా ఉంది. గర్వంగా అనిపిస్తోంది. కూటికోసం ఎన్నో కష్టాలు పడ్డాం. వెదురుబుట్టలు అల్లి పిల్లలను చదివించాము. గ్రామంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం. నేడు అన్నీ పటాపంచలయ్యాయి' అని రమణ తల్లిదండ్రులు హర్షం వ్యక్తంచేశారు.

## ఇది బాధాకరం

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వనరులు, నిధులు పుష్కలంగా ఉన్నా సకాలంలోని పనులు పూర్తి చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నిధుల మంజూరుకు కలెక్టరుకు అనుమతి ఉన్నా పనులు చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక నుంచి ఏ కార్యక్రమం చేసినా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని చెప్పారు. నిధులు తెప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాజెక్టుల వారీగా సమీక్ష చేశారు. తోటపల్లి ద్వారా 1.40 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నామని చెప్పారు. జిల్లా సామర్థ్యం మేరకు ప్రజలకు సాగు నీరు అందించడానికి జలవనరులు శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. సాగు నీటి ప్రాజెక్టుల క్యాలెండరు రూపొందించాలని, అందులో పనులు ప్రారంభ తేదీలు, సాగు నీరు విడుదల చేసే తేదీలు తదితర అంశాలు పొందిపర్చి ఆయా ప్రాజెక్టుల వద్ద ప్రదర్శించాలన్నారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందించాలని స్పష్టంచేశారు. కాలువులు, చెరువుల మరమతులు పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ కొలిక్కితేవాలన్నారు. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టుకు ఇంకా సేకరించాల్సిన 265.83 ఎకరాలు భూమిని పూర్తి చేయాలని ఆదేశించారు. జలవనరుల శాఖ ఎస్ఈ పోస్టుల భర్తీకి మంత్రి హామీ ఇచ్చారు. ఆడారి గెడ్డ ప్రాజెక్టుకు సంబంధించి రిజర్వాయిర్ పూర్తయినా, కాలువ పనులు పూర్తి కానందున నిరుపయోగంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. వెంగళరాయసాగర్ ప్రాజెక్టు కింద అదనంగా ఐదు వేల ఎకరాలకు నీరందించాల్సి ఉందన్నారు. అనంతరం కలెక్టరు వివేక్ యాదవ్ మాట్లాడుతూ గజపతినగరం, బొబ్బిలి బ్రాంచి కెనాల్ భూసేకరణను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి జగదీష్, శాసన సభ్యులు నారాయణస్వామినాయుడు,లలితకుమారి, చిరంజీవులు ,జేసీ లత్కర్, డీఆర్వో ఆర్ఎస్ రాజకుమార్, జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీరు త్రిమూర్తులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎందుకంత ప్రేమో!

**(విజయనగరం-ఆంధ్రజ్యోతి/కొమరాడ)**

స్వచ్ఛ విజయనగరం సాకారంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి కలెక్టర్ వివేక్‌యాదవ్ అగ్రప్రాధాన్యం ఇస్తూ రెండు విడతల్లో పెద్ద ఎత్తున నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఒకేసారి ఎంపిక చేసిన గ్రామాల్లో నిర్మాణాలను ప్రారంభించారు. ఇందుకోసం మండలాల వారీగా అధికారులకు బాధ్యతలు అప్పగించారు. వారు అనేక రూపాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులోనూ అక్రమాలకు దిగిన కొందరు అధికారులు నేతలకు సహకరిస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. నాణ్యతలో ఏ మాత్రం నిబంధనలను పట్టించుకోలేదు. వెరసి కొన్ని చోట్ల మరుగుదొడ్లు ఉన్నఫలంగా కూలిపోయాయి. కాగా ఈ తంతులో లోపాలను తెలియజేస్తూ 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలను ప్రచురించింది. వాటిని చదివిన కలెక్టర్ వివేక్‌యాదవ్ దర్యాప్తునకు ఆదేశించారు. అవకతవకలు వెలుగులోకి వచ్చి 70 రోజులు కావస్తోంది. దర్యాప్తునకు ఆదేశించి నెలకు పైబడింది. ఇంతవరకు దర్యాప్తు ఊసేలేదు. విచారణలో జరుగుతున్న జాప్యంపైనా కథనం వెలువడింది. ఈ వ్యవహారంలో ఎంపీడీవో స్థాయి అధికారులు నిధులు దుర్వినియోగం చేశారన్నది ప్రధాన ఆరోపణ. మరుగుదొడ్ల నిర్మాణంలో చోటుచేసుకున్న అవినీతిపై వేరే ఉన్నతాధికారికి విచారణ బాధ్యత అప్పగించాల్సి ఉంది. అలా కాకుండా ఎంపీడీవో కేడర్‌లో ఉన్న వాటర్‌షెడ్ ఏపీడీని దర్యాప్తు అధికారిగా నియమించారు. దీంతో ఆ ప్రక్రియలో కూడా జాప్యం జరుగుతోంది. ఏదైతేనేం ఇంతవరకు దర్యాప్తునకు సంబంధించిన నివేదికలు కలెక్టర్‌కు అందలేదు.

***అక్రమాలిలా..***

మరుగుదొడ్లు నిర్మాణ బాధ్యతలను కొమరాడ, కురుపాం తదితర మండలాల్లో వైడీవో నెట్‌వర్క్ అనే స్వచ్ఛంద సంస్థకు అప్పగిస్తూ లక్షలాది రూపాయల నిధులు కట్టబెట్టారు. వాస్తవంగా ఈ సంస్థ అవకతవకలకు పాల్పడుతున్నట్లు భావించి గంట్యాడ మండలంలో పనులు అప్పగించకుండా గతంలో బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. అయినప్పటికీ మళ్లీ ప్రభుత్వం ఆ సంస్థకే మరుగుదొడ్ల నిర్మాణాన్ని అప్పగించింది. కాగా కొమరాడ మండలంలో పది గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం వెలుగు కార్యాలయ సిబ్బంది స్త్రీనిధి నుంచి రూ.1.56 కోట్లు కావాలని ప్రతిపాదించారు. అయితే ప్రతిపాదనల ప్రకారం మరుగుదొడ్డి మంజూరైన వారి పేరున కాకుండా వారికి నచ్చిన పేర్లతో స్త్రీ నిధి రుణాలు మంజూరు చేశారు. ఇక్కడే అక్రమాలకు బీజం పడింది. కొన్ని చోట్ల నిర్మాణాలు జరగకుండానే నిర్మాణాలు పూర్తయినట్లు చెల్లింపులు జరగడం మరో విశేషం. తొడుము గ్రామ పంచాయతీని వంద గంటల్లో 10 వేలు మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపిక చేశారు. ఈ పంచాయతీలో 130 మందికి ప్రభుత్వం అనుమతి వచ్చింది. 93 మందికి స్త్రీనిధి ద్వారా అడ్వాన్సులు ఇచ్చారు. అడ్వాన్సులు చెల్లించిన 93 మందిలో 22 మంది పేర్లు ప్రతిపాదనల్లో లేకపోవడం విశేషం. అంతేకాకుండా గ్రామంలో అనేక మరుగుదొడ్లు నిర్మాణం కాకుండానే మే నెలలో బిల్లులు చెల్లించేశారు.

***నిబంధనలు తుంగలోకి..***

బిల్లులు చెల్లించాలంటే గ్రామస్థాయిలో టెక్నికల్ అసిస్టెంట్ రికార్డింగ్ చేసి ఈసీ చెక్ మెజర్‌మెంట్ చేశాకే చెల్లింపులు జరగాలి. అవేవీ లేకుండానే బిల్లులు డ్రా చేశారు. ఇటీవల తొడుము గ్రామాన్ని జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి శ్రీహరి పరిశీలించారు. కేవలం గోతులే ఉండడాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఇలా ఒక వైపు దర్యాప్తు జరుగుతున్నా కొద్ది రోజుల కిందట దుర్గాదేవి గ్రామైక్య సంఘం నుంచి రూ.1.50 లక్షలు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది బంధువుకు చెల్లించారు. ఉలిపిరి పంచాయతీలో 234 మందికి రూ.30.66 లక్షలు అడ్వాన్సుగా అందించారు. ఈ నిధులు బంగారమ్మ గ్రామైక్య సంఘానికి జమ కావాలి. కాని పాలెం గ్రామంలో ఉన్న బంగారమ్మ వీవోకు జమయ్యాయి. నిధులను తిరిగి వెనక్కి పంపించాల్సి ఉన్నప్పటికీ సీసీ తనకు నచ్చిన విధంగా బదిలీ చేశారు. అలాగే ఈ గ్రామంలో 22 మంది లబ్ధిదారులకు స్త్రీనిధి నుంచి వ్యక్తిగత ఖాతాలకు నేరుగా రూ.15 వేలు వంతున చెల్లింపులు జరిగాయి. వీరు తిరిగి స్త్రీనిధికి డబ్బులివ్వలేదు.

***నిబంధనలు ఇలా..***

స్త్రీ నిధి ద్వారా లబ్ధిదారులు రుణం తీసుకోవాలంటే ముందు గ్రామంలో ఉన్న స్వయం సహాయక సంఘం (చిన్న సంఘం) సభ్యులు తీర్మానం చేయాలి. ఆ తీర్మానాన్ని గ్రామైక్య సంఘం (పెద్ద సంఘం)లో పెట్టి తీర్మానం ఆమోదించాలి. అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సీసీ పంపించాలి. ఆ తర్వాత వీవో ఖాతాకు మంజూరైన నిధులు జమవుతాయి. వాటిని చిన్న సంఘానికి బదిలీ చేస్తారు. అనంతరం వారు మరుగుదొడ్లు నిర్మించుకున్నాక స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వచ్చిన నిధులను స్త్రీనిధికి తిరిగి చెల్లించాలి. ఒకవేళ వ్యక్తిగతంగా మరుగుదొడ్లు నిర్మించుకోలేకపోతే సభ్యులందరూ తీర్మానం చేసి కాంట్రాక్టర్‌కు ఎంవోయూ పద్ధతిపై ఇవ్వవలసి ఉంటుంది. కానీ మండలంలో జరిగిన మరుగుదొడ్ల నిర్మాణాల్లో ఎక్కడా ఈ నిబంధనలు పాటించిన పాపాన పోలేదు.

## ఏఎంసీ చైర్మన్‌గా 'కర్రోతు'

**(విజయనగరం-ఆంధ్రజ్యోతి)**

జిల్లాలోని పూసపాటిరేగ మండలంలోని వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ(ఏఎంసీ)ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ ఏడాది పాటు అధికారంలో ఉంటుంది. ఏఎంసీ చైర్మన్‌గా కర్రోతు సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా కాగితాల సత్యనారాయణ లకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. వీరితో పాటు 17 మంది సభ్యులతో కమిటీని ప్రకటించారు. ఇందుకు సిబంధించిన ఉత్తర్వులు గురువారం విడుదలయ్యాయి.

బి.అప్పన్న, పి.పెంటయ్య, సీహెచ్ అరుణ, కె.కృష్ణ, పి.రామునాయుడు, ఎ.సుధీర్, ఎమ్.శ్రీనివాసరాజు, పి.సూరిబాబు, ఎస్.రహీమ్, సీహెచ్ ఆనంద్, ఎస్.రామకృష్ణరాజు, ఎ.శ్రీనివాసరావు, యు.దేముడుతో పాటు మరో నలుగురు ప్రభుత్వ అధికారులుగా ఉన్న వారిని నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.



**చికెన్ ధరలు**

| | బాయిలర్ | వెన్‌కాబ్ |
|---|---|---|
| రిటైల్‌ధర | 70 | 73 |
| విత్‌స్కిన్ | 140 | 122 |
| స్కిన్‌లెస్ | 150 | 144 |



**కోడి గుడ్లు (నెక్)**

| | |
|---|---|
| విశాఖపట్నం | రూ.360 |
| విజయనగరం | రూ.364 |
| శ్రీకాకుళం | రూ.364 |

## జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▶......................
2. YABB ▶......................
3. TOAC ▶......................
4. CHIR ▶......................
5. ICNH ▶......................

## జంతర్‌మంతర్

1. ర్ణయంని ▶......................
2. భఅయం ▶......................
3. దులుస్తు ▶......................
4. రోపక్షం ▶......................
5. యికిరా ▶......................

## చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.
**- గౌతమ బుద్ధుడు**



# 'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



**ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.**

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

### లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

### మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


## టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


## ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

## బొమ్మ గీయండి



## రంగులు వేయండి




## నవ్వుల్ నవ్వుల్

**టీచర్ :** రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
**రోహిత్ :** పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
**టీచర్ :** !!!

## చుక్కలు కలపండి



## దారి కనుక్కోండి



## జత పరచండి



## జవాబులు

**జంబ్లింగ్ వర్డ్స్** : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్** : 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా?** : విజేత

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా

**● విశాఖ వేదికగా దివ్యాంగుల నార్త్ జోన్ క్రికెట్ పోటీలు ● నాలుగు జిల్లాల నుంచి వంద మంది క్రీడాకారుల హాజరు**



క్రికెట్ ఆడుతున్న దివ్యాంగులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉక్కు క్రీడా విభాగాధిపతి కుమార్

**ఉక్కు టౌన్‌షిప్ (విశాఖపట్నం), ఆగస్టు 17:** ఏపీ నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు విశాఖ ఉక్కు స్టేడియంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో క్రీడాకారులు ఎంతో ఉల్లాసంగా.. ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒక చేతితో బౌలింగ్ చేయడంతో పాటు ఒక చేతితోనే బ్యాటింగ్ చేసి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. అద్భుతం దివ్యాంగులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి, చూపరులను మంత్రముగ్ధులను చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో నాలుగు జిల్లాలకు చెందిన సుమారు వంద మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఇక్కడ రాణించిన వారిని సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేయనున్నారు.

తొలుత ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎంఎస్ కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.చంద్రరావులు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దివ్యాంగులమనే భావన లేకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే.. ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. పోటీల్లో ఓటమి ఎదురైనా.. నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దువ్వాడ సీఐ ఎన్.సాయి మాట్లాడుతూ, దివ్యాంగులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. దివ్యాంగులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూదన్ నాయక్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేశ్, క్రీడా విభాగం అధికారులు శ్రీనివాసరావు, క్రాంతికుమార్, స్టీల్ ప్లాంట్ ఎస్‌ఐ ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**● తొలి రోజు ఫలితాలు**

ముందుగా విశాఖపట్నం, విజయనగరం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విజయనగరం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 14.1 ఓవర్లకు 76 పరుగులు చేసి, ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన విశాఖ జట్టు 9.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసి, విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో శ్రీకాకుళం, తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం జట్టు 13.1 ఓవర్లలో 89 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పుగోదావరి జట్టు 10.2 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి, లక్ష్యాన్ని ఛేదించింది.



**● పెరుగుతున్న స్నేహభావం**

– ఎం.రాజు, విజయనగరం

ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా చాలామంది స్నేహితులను కలుసుకునే అవకాశం దక్కింది. గత ఏడాది జరిగిన పోటీల్లో కలుసుకున్న మేమంతా మళ్లీ ఇప్పుడు కలుసుకున్నాం. గెలుపే లక్ష్యంగా పాల్గొంటున్నాం. మమ్మల్ని చాలామంది తక్కువగా చూస్తున్నారు. అలా చూడవద్దని మా మనవి.

**● విజయమే లక్ష్యంగా..**

– బి.రాజు, తూర్పుగోదావరి

విజయమే లక్ష్యంగా పోటీల్లో తలపడుతున్నాను. సమాజంలో మేమంటే ఓ చిన్నచూపు ఉంది. అలా కాకుండా బాగా ఆడి అందరితో పాటు మేమూ సమానమని చూపాలన్నదే నా లక్ష్యం. దీంతో కష్టపడి ఆడుతున్నా.

**● ఆడడం నా అదృష్టం**

– నీలం నాగేశ్వరరావు, విశాఖపట్నం

ఇటువంటి పోటీల్లో పాల్గొన్నాలన్నదే నా జీవిత లక్ష్యం. అయితే పోటీల్లో ఎలాగైనా పాల్గొనాలని కష్టపడ్డాను. బాగా ఆడాను. నార్త్ జోన్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపిక కావాలన్నదే ముందున్న ధ్యేయం.



**● సౌకర్యాలు బాగున్నాయి**

– కోదండరావు, శ్రీకాకుళం

ఇక్కడ అన్ని సౌకర్యాలు బాగున్నాయి. ముఖ్యంగా మైదానం చాలా బాగుంది. క్రికెట్ ఆడేందుకు ఎంతో అనువుగా ఉంది. ఈ పోటీల్లో ఎలాగైనా.. విజయం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నదే నా లక్ష్యం. ఈ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ కూడా తీసుకున్నా.

## రూ.3.85 కోట్లతో మౌలిక వసతులు

**● కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణానికి చర్యలు ● ఐసీడీఎస్ పీడీ రాబర్ట్స్**



**పార్వతీపురం:** జిల్లాలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పనకు కలెక్టర్ వివేక్ యాదవ్ రూ.3.85 కోట్లు మంజూరు చేసినట్టు ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్ చెప్పారు. గురువారం ఆయన ఐటీడీఏ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. 596 అంగన్‌వాడీ కేంద్రాలకు గాను 154 అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయని, మిగతా వాటిని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. 319 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని, మరో 123 భవనా నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.7.5 లక్షలు కేటాయించినట్టు తెలిపారు. అలాగే 3729 అంగన్‌వాడీ కేంద్రాలకు 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వంట పాత్రలు కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. మున్సిపాల్టీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇంగ్లీషు మీడియం పాఠశాలల పనితీరు బాగానే ఉందని, 921 పంచాయతీల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో న్యూట్రో గార్డెన్స్ ఏర్పాటు చేపడుతున్నట్టు ఆయన చెప్పారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

**● గాడ్ ఫాదర్ లేకుండా ఎదిగా..: సినీ హాస్య నటుడు పృథ్వీరాజ్**



**పార్వతీపురం టౌన్:** యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని సినీ హాస్య నటుడు పృథ్వీరాజ్ కోరారు. బుధవారం రాత్రి పార్వతీపురం లయన్స్ కల్యాణ మండపంలో జరిగిన స్నేహితుడి వివాహానికి హాజరైన ఆయన విలేఖరులతో కాసేపు ముచ్చటించారు. ఆయన మాటల్లో.. డ్రగ్స్ మహమ్మారి ప్రభావం నేడు సినిమా పరిశ్రమపై పడటం బాధాకరం. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, ఎస్వీ రంగారావు, అల్లు రామలింగయ్య వంటి మహా నటులను సినీ పరిశ్రమ అందించింది. నేను సినీ రంగంలో నిలదొక్కుకోవడానికి దాదాపు 15 ఏళ్ల పట్టింది. అగ్ర కథానాయకుల నుంచి యువ కథానాయకుల వరకు అందరి సినిమాల్లో నటించిన ఏకైక నటుడిని కావడం ఆనందంగా ఉంది. గాడ్ ఫాదర్లు లేకుండా ఎదిగాను. నటుడుగా, కమెడియన్‌గా మనో ధైర్యంతో ముందుకు వెళ్తున్నాను. దేవుడు ఆశీర్వాదం ఉన్నంత కాలం సినీ రంగంలో కొనసాగుతా. నేటి యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కోరుతున్నాను. ప్రేక్షకుల అభిమానం ఉన్నంత కాలం సినీ రంగం వెలుగొందుతుంది.

## సౌత్ జోన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

**దత్తిరాజేరు:** కడపలో ఈనెల 20, 21 తేదీల్లో జరుగనున్న సౌత్ జోన్ మీట్ అథ్లెటిక్ పోటీలకు కె.కొత్తవలస రెసిడెన్షియల్ విద్యార్థులు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ఎం.పెంటయ్య తెలిపారు. అండర్-16 షార్టుపుట్‌లో ఎం.రాజు, జావెలిన్‌త్రో డిస్క్‌త్రోలో జి.దేముడు, అండర్-14లో షాట్‌పుట్‌లో కె.చంద్రశేఖర్ ఎంపికైనట్టు చెప్పారు.

**సాలూరు:** సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఎ.అపర్ణ ఎంపికైందని ప్రిన్సిపాల్ బలగ సహదేవుడు, పీడీ గౌరీశంకరరావు గురువారం తెలిపారు. అండర్-18 బాలికల విభాగంలో 400 మీటర్ల పోటీకి అపర్ణ ఎంపికైందన్నారు. ఇటీవల విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన పోటీల్లో ఈమె ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.



దత్తిరాజేరు: ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

## విజేతలకు బహుమతుల ప్రదానం

**శృంగవరపుకోట:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్.కోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు గురువారం క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్వీ సత్యశేఖర్ బహుమతుల ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఎంఎన్ ప్రసాద్ బృందం, రన్నరప్‌గా నిలిచిన గణేష్ బృందం నిలిచారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డీవీ సూర్యనారాయణ, చీఫ్ కోచ్ పోట్నూరు శ్రీరాములు, క్లబ్ సభ్యులు ఉన్నారు.



క్రీడాకారులతో ఫ్రెండ్స్ రిక్రియేషన్ సభ్యులు

## ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

**తెర్లాం:** తెర్లాం పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్సుపల్లి రాము హామీనిచ్చారు. గురువారం ఆసుపత్రి కమిటీ చైర్మన్‌గా రాము ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు సరైన చికిత్స అందించి, ప్రజల మన్ననలు అందుకోవాలని వైద్యసిబ్బందికి సూచించారు. నిధులు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శుద్ధ వాటర్ ప్లాంట్‌ను ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రెడ్డి రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటనాయుడు, వెంగళవలస సర్పంచ్ శశిభూషణరావు, సభ్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు

● ఎంపీపీ శ్రీరాములునాయుడు

**రొంపల్లి (రామభద్రపురం):** రైతులకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములునాయుడు తెలిపారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం రొంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ రత్నకుమార్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. దీనికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. గతంలో గ్రామ అధికారులు రికార్డుల నిర్వహణలో నిబంధనలు పాటించకపోవడంతో భూ వివరాలు తప్పుల తడకగా నమోదు అయ్యాయని, దీనివల్ల అన్నదమ్ముల ఆస్తి పంపక విషయాల్లో తగాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అలాగే బ్యాంకుల్లో రుణాలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను గుర్తించిన ప్రభుత్వం వారంలో రెండు రోజులు రైతుల ముంగిటే భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారుల ద్వారా సదస్సులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. తహసీల్దార్ రత్నకుమార్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రికార్డుల సక్రమంగా నిర్వహణకు రైతులు సహకరించాలని కోరారు. వెబ్‌ల్యాండ్ ఆధారంగా వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచి, తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విధానం ద్వారా కేవలం 10 నిమిషాల్లోనే మీసేవ కేంద్రాల ద్వారా పట్టాదారు పాసు పుస్తకం, టైటిల్ డీడ్ పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం రైతుల ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సమావేశంలో సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్‌ఐ శోభ, వీఆర్వోలు, సర్పంచ్ రాధిక, మురళీమనోహర్, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

**బొబ్బిలి రూరల్:** గ్రామాల్లో రైతు సమస్యలు పరిష్కరించేందుకు రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ కె.సూర్యనారాయణ తెలిపారు. గురువారం కోమటిపల్లి, పెంట లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాసుపుస్తక తప్పొప్పుల సవరణ, 1బీ, అడంగల్, చేర్పులు, మార్పులపై దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పూర్వీకుల ఆస్తి పంపకాలకు సంబంధించిన డాక్యుమెంట్లను, జెరాక్స్ కాపీలు ఇస్తే, ఎవరి పేరున ఉన్నది వారిపై ఆన్‌లైన్ చేసి, ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రొంపల్లిలో స్వీకరిస్తున్న తహసీల్దార్, ఎంపీపీ

## సదస్సులకు ఉభాల దెబ్బ

**తెర్లాం:** లింగాపురం, అంట్లవార గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతుల సేవలో రెవెన్యూ శాఖ సదస్సులకు ఉభాలు దెబ్బతీస్తున్నాయి. నాలుగు రోజుల కిందట కురిసిన వర్షాలకు రైతులు వరినాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో సదస్సులకు హాజరుకావడం లేదు. అధికారుల వినియోగించుకోవాలని తహసీల్దార్ కె.సుభాష్‌బాబు కోరినప్పటికీ, రైతులు హాజరు కాకపోవడంతో నిరుత్సాహం వ్యక్తం చేశారు. అయితే సదస్సులు కాస్తా వాయిదా వేయాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ బి.సంతోషికుమారి, సర్వేయర్ పోలిపల్లి, వీఆర్వో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఫిజియోథెరపి సేవలు అందిస్తున్న రాజమోహన్

## ఫిజియోథెరపితో సత్ఫలితాలు

**రామభద్రపురం:** దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా అందజేస్తున్న ఫిజియోథెరపి సేవలు సత్ఫలితాలు ఇస్తాయని వైద్యాధికారి రాజమోహన్ తెలిపారు. గురువారం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపి సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారానికి ఒక రోజు కేంద్రంలో అందజేస్తున్న సేవలను ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ ఈశ్వరరావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## 'పేదల మధ్య చిచ్చు పెట్టొద్దు'

**దిబ్బగుడివలస(బొబ్బిలి రూరల్):** పేదల మధ్య చిచ్చు పెట్టవద్దని సీపీఐ నాయకురాలు పి.నాగమ్మ కోరారు. గురువారం దిబ్బగుడివలసలో రైతు కూలీ సంఘం నాయకుడు వెన్నెల వేణు ఇంటి ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దిబ్బగుడివలస, గోపాలరాయుడుపేట గ్రామాల్లో ప్రభుత్వ భూమిని పేదలు సాగు చేసుకుంటున్నారు. ఈ భూమిపై వెన్నెల వేణు కొంతమంది పేదలను ఉసిగొలిపి, ప్రభుత్వం నుంచి పట్టాలు ఇస్తామని అసత్య ప్రచారంతో ఇరువర్గాల మధ్య తగాదాలు సృష్టించడం సరికాదన్నారు. ఈ పద్ధతిని విరమించుకోవాలని, తప్పును సరిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటప్పడు, వై.అప్పలస్వామి, ఆర్.వెంకయ్య, శ్రీరాం, సీహెచ్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆందోళన

**బొబ్బిలి:** నంద్యాల ఉప ఎన్నికలో రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి బలహీన వర్గాలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళితులు మంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఆందోళనకారులను అడ్డుకున్నారు. అనంతరం ఆదినారాయణ రెడ్డిని అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు సోరు సాంబయ్య, వై.గోపాలం, ఆర్.పైడిరాజు, ఒమ్మి రమణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

**బొబ్బిలి:** మున్సిపల్ పాఠశాలతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు కోరారు. ఈ ఏడాది పదో తరగతిలో 10/10 పాయింట్లు సాధించిన పొట్టి శ్రీరాముల హైస్కూల్‌కు చెందిన విద్యార్థి సాసుబిల్లి జగదీష్‌కు గురువారం బొబ్బిలి మున్సిపల్ కార్యాలయంలో రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందని, కార్పొరేట్‌కు దీటుగా ఇంగ్లీషు బోధన చేపట్టడమే కాకుండా ఐఐటీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ అచ్యుతవల్లి, వైస్ ఛైర్మన్ రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తూముల భాస్కరరావు, హెచ్ఎం ఎ.శ్రీనివాసరావు, భాస్కరరావు, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ మోహనరావు పాల్గొన్నారు.



విద్యార్థి జగదీష్‌కు నగదు అందిస్తున్న మంత్రి రంగారావు

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

● ఎంఈవో తిరుమలప్రసాద్

**రామభద్రపురం:** విధుల నిర్వహణలో అలసత్వం వద్దని, అంకితభావంతో పనిచేయాలని ఎంఈవో తిరుమల ప్రసాద్ ఉపాధ్యాయులకు ఆదేశించారు. మండలంలో వివిధ పాఠశాలలకు బదిలీపై వచ్చిన హెచ్ఎంలతో గురువారం ఎమ్మార్సీ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. సమయపాలన పాటించి, ఉత్తమ విద్యా బోధనకు కృషి చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని, ముందుగా ఆధార్ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్‌ఫోన్‌ల వినియోగం చరాదన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, విధులకు హాజరుకావాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూను తప్పనిసరిగా అమలుచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సీఆర్‌పీలు సురేష్, నిర్మల, రామారావు, వెంకటేష్, ఎమ్మార్సీ కొల్లి ఈశ్వరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

## ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

**చీపురుపల్లి:** ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు విద్యార్థులు, యువత ముందుకు రావాలని రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.త్రినాథరావు పిలుపునిచ్చారు. జిల్లా రెడ్‌క్రాస్, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో గురువారం చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు మొదటిగా ఆయా గ్రామాల్లో ఉన్న యువత ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్యాస్ స్టౌ వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం అవసరమని తెలిపారు. అవగాహనతోనే ప్రమాదాల నివారణ సాధ్యమని, ప్రమాదాలకు గురైన వ్యక్తులకు ప్రథమ చికిత్స ఎంతో అవసరమన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి ఎ.వెంకటరావు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలపై అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలకు అవగాహన కల్పించామని, విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వినియోగించే సమయంలో చుట్టుపక్కల గ్యాస్ సిలిండర్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

# సమస్యల పరిష్కారంలో ఉదాసీనత

ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేసీ రాజు

**నారాయణప్పవలస(బొబ్బిలి రూరల్):** దీర్ఘకాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఉదాసీనత వైఖరి అవలంబిస్తుందని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేసీ రాజు ఆవేదన చెందారు. నారాయణప్పవలస ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ పాఠశాలల్లో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, పాఠశాలలు ప్రారంభించి 50 రోజులైనా నేటికి పాఠ్య పుస్తకాలు అందలేదని వాపోయారు. అలాగే జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పరస్పర బదిలీలు, స్పౌజ్ ఆధారిత బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ పాఠశాలల్లో పదోన్నతులు చేపట్టాలని, ఆదర్శ పాఠశాలల సిబ్బందికి 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని కోరారు. ఏకీకృత సర్వీసు నిబంధనలు తక్షణమే అమలు చేయాలన్నారు. పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాగరాజు, నరసింగరాజు, మురళీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాజు

## గ్యాస్ సమాచారం

ఈనెల 15న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 16న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

## లారీ ఢీకొని ఒకరికి గాయాలు

**రామభద్రపురం:** రామభద్రపురం చిన్నమ్మ తల్లి గుడి వద్ద గురువారం లారీ ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇదే గ్రామానికి చెందిన పప్పల చిన్నం నాయుడు తన పొలానికి సైకిల్‌పై వెళ్తుండగా, బొబ్బిలి నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. దీంతో గాయాలపాలైన చిన్నంనాయుడును గ్రామస్థులు బాడంగి పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయనగరం ఎంఆర్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఎస్ఐ డీడీ నాయుడు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## బొబ్బిలిలో సినిమాలు

| | |
|---|---|
| సాయిగణపతి | - లై |
| శ్రీవాసవి | - జయ జానకి నాయక |
| వెంకటకృష్ణ | - పిదా |
| వెంకటేష్ | - భూతాల దిబ్బ |
| శ్రీలక్ష్మి | - నేనే రాజు నేనే మంత్రి |

## పాఠశాలల అభివృద్ధికి సర్పంచ్ విరాళం

చీపురుపల్లి రూరల్: పేరిపి సర్పంచ్ ఎలకల శాంతమ్మ ఆ పంచాయతీలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి విరాళాలు అందజేశారు. పేరిపి ఉన్నత పాఠశాల కోసం రూ.5 వేలు, ప్రాథమిక పాఠశాలకు రూ.2,500 ఆయా పాఠశాలల హెచ్ఎంలు లుక్క రామకృష్ణ, మీసాల అప్పలనాయుడులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నా, చిన్నచిన్న అవసరాల కోసం ప్రజా ప్రతినిధులు, స్థానికులు తమ సహకారం అందించాలని పిలుపునిచ్చారు.


గుర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది, ప్రజలు

### గ్రామాల్లో బెల్టుషాపులు వద్దు

గుర్ల: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్మూలించాలని ఎక్సైజ్ సీఐ శైలజారాణి పిలుపునిచ్చారు. గురువారం గుర్ల గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో సీఐ పాల్గొని, మాట్లాడారు. నిబంధనలకు వ్యతిరేకంగా బెల్టుషాపులు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కిరాణా షాపుల్లో తనిఖీలు చేశారు.

### విద్యార్థులకు అన్యాయం చేస్తే చర్యలు

చీపురుపల్లి రూరల్: మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూను సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థులకు అన్యాయం చేయాలని చూస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో నాయుడు హెచ్చరించారు. గురువారం ఆయన ఇటకర్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం గుడ్లు అందజేయాలని, ఫిర్యాదులు అందితే చర్యలు తప్పవన్నారు. అనంతరం విద్యార్థులతో కాసేపు మాట్లాడారు.

### ఆధునిక యంత్రాలతో లాభాలు


రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

మెరకముడిదాం: సాగులో ఆధునిక యంత్రాలు వినియోగిస్తే, అధిక లాభాలు పొందవచ్చని ఏవో పి.ప్రసాదరావు తెలిపారు. గురువారం భైరిపురం గ్రామంలో మెషిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా వరినాట్లు వేయడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12 రోజుల వయస్సున్న నారు నాటడం వల్ల పిలకలు ఎక్కువగా వేయడంతోపాటు అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు దుర్గారావు, శ్రావణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

### తూతూ మంత్రంగా టీడీపీ సమావేశం

చీపురుపల్లి: టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు అధ్యక్షతన గురువారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో తూతూ మంత్రంగా సాగింది. ప్రతి నెల సమావేశం అనవాయితీ. అయితే ప్రతి నెల తీర్మానాలు చేయడమే తప్ప, సమస్యలు పరిష్కారం కావడం లేదని కొంత మంది నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. దీంతో సమావేశానికి ఎక్కువ మంది నాయకులు హాజరుకాకపోవడంతో మమ అనిపించారు. ఈ సందర్భంగా కామునాయుడు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కార్యకర్తల పాటుపడాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు కలిశెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ ఆరతి సాహు, పతివాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కామునాయుడు

# సహకారంతోనే సమస్యల పరిష్కారం

చీపురుపల్లి రూరల్: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఆర్ఆర్ఎల్ పాత్రో రైతులకు సూచించారు. గురువారం పత్తికాయవలసలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. భూ సమస్యలు పరిష్కారానికి సదస్సులు దోహదపడతాయన్నారు. ఇప్పుడు నిర్లక్ష్యం చూపించి, తరువాత కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేయడం మంచిది కాదన్నారు. ఎటువంటి సమస్యకైనా సదస్సులో పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, నాయకుడు దన్నాన జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే డీటీ మూర్తి ఆధ్వర్యంలో విజయరాంపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.


గరివిడిలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు, పత్తికాయవలసలో మాట్లాడుతున్న తహసీల్దార్ పాత్రో

గుర్ల: రైతుల సహకారం ఉంటే రెవెన్యూ సమస్యలు నిమిషాల్లో పరిష్కారం అవుతాయని తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి అన్నారు. గురువారం దేవునికణపాక గ్రామంలో నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులో ఆమె మాట్లాడారు. రైతుల సహకారం లేకపోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజాప్రతినిధులు, మంత్రులు వచ్చినపుడు సమస్యలు నెరవేరలేదని చెప్పడం సరికాదన్నారు. తగాదాలు, అన్నదమ్ముల మధ్య భూ సమస్యలను గ్రామపెద్దల సమక్షంలోనే పరిష్కరించుకోవాలని సూచించారు. సాగులో ఉన్న భూమికి సంబంధించిన వివరాలు ఆన్‌లైన్ చేసుకోవాలని, లేకుంటే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీటీ సత్యం, ఆర్ఐ గురుమూర్తి, నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం చేపట్టిన రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆర్ఈసీఎస్ డైరెక్టర్ వెంపడాపు రమణమూర్తి రైతులకు సూచించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం కోనూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు వ్యయ ప్రయాసలు పడి, కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామాలకు అధికారులను రప్పించి, సమస్యలు పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. అనంతరం రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంపడాపు అన్నపూర్ణ, మాజీ సర్పంచ్ బూడి శ్రీరాములు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

చీపురుపల్లి: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు విద్యార్థులు, యువత ముందుకు రావాలని రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.త్రినాథరావు పిలుపునిచ్చారు. జిల్లా రెడ్‌క్రాస్, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో గురువారం చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాధరావు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు మొదటిగా ఆయా గ్రామాల్లో ఉన్న యువత ప్రాణ, ఆస్తి నష్టాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్యాస్ స్టౌ వినియోగంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తం అవసరమని తెలిపారు. అవగాహనతోనే ప్రమాదాలు నివారణ సాధ్యమని, ప్రమాదాలకు గురైన వ్యక్తులకు ప్రథమ చికిత్స ఎంతో అవసరమన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి ఎ.వెంకటరావు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలపై అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రజలకు అవగాహన కల్పించామని, విద్యార్థుల్లో కూడా చైతన్యం తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కట్టెల పొయ్యిలు వినియోగించే సమయంలో చుట్టుపక్కల గ్యాస్ సిలిండర్లు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ అసిస్టెంట్ మేనేజర్ వీవీ అప్పలనాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ తాతారావు, ఆశయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, ఎన్ఎస్ఎస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న త్రినాథరావు


### ఫిజియోథెరపితో సత్ఫలితాలు

గరివిడి: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రతి రోజూ ఫిజియోథెరపి చేస్తే సత్ఫలితాలు వస్తాయని వైద్యాధికారి డిహెచ్ మబింద తెలిపారు. గురువారం మండల భవిత భవనంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపి సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాల పిల్లల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఎ.రామారావు, ఐఈఆర్‌టీలు గొరజాన రమణ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గరివిడి: గిరిజన గ్రామమైన ఐతమవలస గ్రామంలో రామాలయం నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆలయం నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు ఎం.వేణుగోపాల్, పడాల శంకర్, ఒఎస్ఎన్ మూర్తి, జె.లక్ష్మణ్, సర్పంచ్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం


చీపురుపల్లి, గరివిడిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవోలు, సిబ్బంది

చీపురుపల్లి: పట్టణంలోని రామాంజనేయ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు ఎం.రాజేశ్వరరావుకు గురువారం ఎంఈవో రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజానికి మంచి యువకులను అందించాలంటే పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు మంచి అలవాట్లతో కూడిన విద్యను బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకుడు గంగుపల్లి సత్యనారాయణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు, సీఆర్పీ రామకృష్ణ, హెచ్ఎం సురేష్, ఉపాధ్యాయుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: రేగటి ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, చుక్కవలస ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ అయిన కె.శ్రీనును గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో రామారావు మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసీఎస్ వైస్ చైర్మన్ సురేష్‌కుమార్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.సత్యశ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఎం.రఘునాథరావు పాల్గొన్నారు.

### సమాచారం

● **నేడు ఎమ్మెల్యే పర్యటన**

గరివిడి: చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని శుక్రవారం కొడూరు గ్రామంలో పర్యటించనున్నారు. గ్రామంలో రూ.16 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, రూ.4 లక్షల నిధులతో నిర్మించిన పాఠశాల మరుగుదొడ్లు ప్రారంభించనున్నారు. అలాగే ఎమ్మెల్యే మృణాళినిని సన్మానించనున్నట్టు టీడీపీ నాయకులు అడపా సూర్యనారాయణ, ఎలకల వెంకునాయుడులు తెలిపారు.

### చీపురుపల్లిలో సినిమాలు

| | |
|---|---|
| అనురాగ్ | - జయ జానకీ నాయక |
| అమోఘ్ | - నేనే రాజు నేనే మంత్రి |
| వంశీ | - లైన్ |
| విష్ణు | - ఫిదా |
| నటరాజ్ | - గౌతమ్ నంద |



## 44 మద్యం సీసాలు స్వాధీనం

**రామన్నపేట (గజపతినగరం రూరల్):** మండలంలోని రామన్నపేటలో గురువారం నిబంధలనకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తు న్న వెలగాడ సత్యవతిని అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎస్ఐ భాస్కరరావు తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి 44 మద్యం సీసాలు ఆమెనుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న దృశ్యం

# ఎన్నాళ్లీ.. చదువులు?

- ఉన్న రెండు భవనాలు శిథిలం
- చుక్కపేట పాఠశాలలో విద్యార్థుల అవస్థలు

**దత్తిరాజేరు:** మండలంలోని చుక్కపేట మండల ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. దీంతో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. ఈ పాఠశాలలో 30 మంది చదువుతున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారు. గతంలో రెండు భవనాలలో వేర్వేరుగా తరగతులు నిర్వహించేవారు. ఒక భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి, ఎపుడు ఏ ప్రమాదం వాటిల్లుతుందోనని భయాందోళనతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దానికి తాళాలు వేశారు. ఉన్న ఒకే గదిలో ఒకటో తరగతి నుంచి ఐదు వరకు గల విద్యార్థులకు బోధన సాగిస్తున్నారు. దీంతో ఇరుకుగా ఉన్న గదిలో విద్యార్థులంతా గందగోళానికి లోనవుతున్నారు. ఒక్క గదిలో ఐదు తరగతుల నిర్వహణ ఎలా అనేది ఆందోళన కలిగించే అంశం. ఇటు ఉపాధ్యాయులకూ ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. ఉన్న ఒక్క ఆ ఒక్క గది కూడా శిథిలావస్థలోనే ఉంది. కొద్దిపాటి వర్షానికే కారిపోతోందనివిద్యార్థులు వాపోతున్నారు.



శిథిలావస్థలో పాఠశాల భవనం

### రేకులూడిన వంటగది..

వంటగది కూడా శిథిలావస్థకు చేరింది. మధ్యాహ్నా భోజనాల తయారీ కష్టమవుతుందని నిర్వాహకులు అంటున్నారు. వరుసగా రెండు మూడు రోజులు వర్షాలు పడితే.. పూర్తిగా పాఠశాల గదంతా చిత్తడిగా మారుతోంది. విద్యార్థులు, పుస్తకాలు తడిచి ముద్దవుతున్నాయి. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని ఉపాధ్యాయులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి భవన మరమ్మతు చేయించాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.





రేకులు ఎగిరిపోయిన వంటగది.. ఒకే గదిలో ఐదు తరగతులు నిర్వహణ..

## గ్రామాల్లో చురుగ్గా ఇంటింటి సర్వే



దావాలపేటగ్రామంలో సర్వే చేపడుతున్న ఈవోపీఆర్డీ

**దావాలపేట (గజపతినగ రంరూరల్):** మండలంలోని గ్రామ పంచాయతీల్లో అధికా రులు చురుగ్గా ఇంటింటి స ర్వే చేపడుతున్నారు. గురు వారం దావాలపేటలో ఈవో పీఆర్డీ కె. జనార్దనరావు ఆధ్వ ర్యంలో ప్రతి ఇంటిలో ఉన్న వారి జనాభాతోపాటు, భూ వివరాలు, ఇంటి పన్ను వసూ లు, ఆధార్ అనుసంధానం తదితర అంశాలను పరిగణ లోకి తీసున్నారు. 28గ్రామ పంచాయతీలకు గానూ ఇ ప్పటివరకు 20 పంచా య తీల్లో సర్వే పూర్తి చేసి నట్లు ఈవోపీఆర్డీ తెలిపారు

## శ్రీవరి సాగుతో అధిక దిగుబడి



వి. కృష్ణాపురంలో శ్రీవరి సాగు పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

**దత్తిరాజేరు:** శ్రీవరి సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయాధికారిణి గోవిందమ్మ తెలిపారు. గురువారం వి. కృష్ణాపురంలోని మన్మధరావు పొలంలో శ్రీ వరి సాగులో వేసిన 7 కొత్త రకాల వంగడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలుపునివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఎరువుల వినియోగం తగు మోతాదులో చేపట్టాలని సూచించారు. వరుస పద్ధతిలో నాట్లు వేస్తే గాలి ప్రసరణ జరిగి వేరువ్యవస్థ వృద్ధి చెంది ఏపుగా దుబ్బులు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి తిరుపతిరావు , ఎంపీఈవోలు సాయి లక్ష్మి, పార్వతి, రైతులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం



తమ్మారాయుడుపేటలో గోడలతో నిలిచిన భవనం

**తమ్మారాయుడు పేట (గజపతినగరం రూరల్):** మండలంలోని తమ్మారాయుడుపేటలో అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. మూడేళ్ల కిందట రూ. 6.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే గుత్తేదారులు ఏడాది వరకు పనులు చేపట్టి తర్వాత అసంపూర్తిగా పనులు నిలిపివేశారు. దీంతో గ్రామంలోని పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహించాల్సి వస్తుందని కార్యకర్త ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత మార్చి లోగా పనులు పూర్తి చేయకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లే పరిస్థితి ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇకనైనా భవన నిర్మాణం పనులు వే గవంతంగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులతోపాటు అంగన్‌వాడీ సిబ్బంది కోరుతున్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం

**మెంటాడ:** ఉద్దంగి గ్రామంలో బెల్టుషాపులపై గురువారం ఆంద్ర ఎస్ఐ భాస్కరరావు దాడి చేశారు. నిల్వ ఉంచిన 22మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. షాపు నిర్వహకుడు కత్తిరాజుపై కేసు నమోదు చేశారు.

## సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించండి

- బొండపల్లి జడ్పీటీసీ బాలాజీ

**గజపతినగరం రూరల్:** గ్రామాల్లో సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని బొండపల్లి మండల జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ అన్నారు. గురువారం స్థానిక డంపింగ్ యార్డులో ప్రజా ప్రతినిధులు, అధికారులకు నిర్వహిస్తున్న రెండో రోజు తరగతుల్లో భాగంగా గురువారం ఆయన పాల్గొన్నారు. ఇంటినుంచి సేకరించిన చెత్తనుంచి వర్మీ కంపోస్టు ఎరువుగా ఉపయోగించుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. దీనివల్ల అటు పరిసరాల పరిశుభ్రతతోపాటు చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. మండలంలో నాలుగైదు చోట్ల ఇటువంటి వర్మీకంపోస్టు తయారీ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఈ కేంద్రాలపై అవగాహన ఉండాలన్నారు. రైతుల్లో కూడా సేంద్రీయ ఎరువులతో కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో బొండపల్లి ఎంపీపీ ఎల్లమ్మ, బొం డపల్లి, మెంటాడ ఎంపీడీవోలు జి. వెంకట రావు, ప్రకాశరావు రీసోర్స్ పర్సన్లు శ్రీకాంత్, శేషుబాబు, ఈవో సుగుణాకరరావు సర్పంచ్ నరవ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు బాలాజీ

## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్

**వేమలి (గజపతినగరంరూరల్):** గ్రా మాల్లో రైతులకు సంబంధించి భూ సమ స్యలను పరిష్కారించేందుకు ప్రభుత్వం రెవె న్యూ సదస్సులు ఏర్పాటుచేసిందని తహసీల్దార్ బి.శేసగిరిర రావు అన్నారు. గురువారం వే మలి లో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్ర మం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 182 మంది రైతులకు సంబంధించి రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు చెప్పారు. సమస్యలను పరిష్కరించి వారికి అవసరమైన అడంగల్, పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేస్తామన్నారు. గ్రామాల్లోకి అధి కారులు రావడంతో రైతులు ఈసభలను సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సంజీవరావు, సర్వేయర్ రా జు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

**దత్తిరాజేరు:** పెదమానాపురంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మీజెల్, రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 9 నెలల నుంచి ఐదేళ్ల చిన్నారులకు టీకాలు వేశారు. చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వే య డం వల్ల కొన్ని ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించవచ్చని సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు , సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లున్నారు.

## ఘనంగా రామకృష్ణ పరమ హంస జయంతి



పరమహంస చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**శృంగవరపుకోట :** స్థానిక బాపూజీ సేవాసం ఘంలో గురువారం రామ కృష్ణ పరమహంస జయంతిని ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకుడు మోపాడ మరియదాస్ మాట్లాడుతూ భగవంతుని నివాసం భక్తుని హృదయంలోనే ఎంతో ఇష్టంగా వుంటుందన్నారు. రామ కృష్ణ సందేశాలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు. కార్యక్రమంలో దనాల చంటి, ఎన్.రాజా రావు, బర్లస్వామి నాయుడులు వున్నారు.

## రెవెన్యూ సదస్సులు వినియోగించుకోండి

**లక్కవరపుకోట :** మండలంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని తహసీల్దార్ జె.రాములమ్మ అన్నారు. గురువారం మండలంలోని రేగ గ్రామంలో సదస్సు నిర్వహించామని తెలిపారు. ఈసదస్సుకు రైతుల నుంచి 9 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తు దారులకు రసీదులు ఇవ్వడంతో పాటు వారు సమర్పించే దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించండి



ఆందోళన చేస్తున్న ముఠాకార్మికులు

**కొత్తవలస:** మండలంలోని ముఠా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డేగల అప్పలరాజు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గాడి అప్పారావుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కె.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 1న కొత్తవలస వర్తక సంఘానికి నోటీసు ఇచ్చామని తెలిపారు. గతంలో కుదుర్చుకున్న ఒప్పందం ముగిసిపోయిందని, మళ్లీ కొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని పలుమార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. 2016 మే నుంచి కొత్త వేతనాలను అమలు చేయాలని, ప్రస్తుతం ఇస్తున్న పీసు రేట్లపై 90 శాతం పెంచాలని, ప్రతి ముఠా కార్మికునికి రెండు జతల బట్టలు ఏటా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం నాయకులు సూరడ్డి శ్రీను, జక్కాన సత్యానారాయణ, జామి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ వ్యాక్సిన్‌ను పరిశీలించిన ఏఎంసీ బృందం


నవోదయలో విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ రెడ్డి

**శృంగవరపుకోట రూరల్ :** మండలంలోని కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో ఆంధ్రా మెడికల్ కళాశాల బృందం గురువారం పర్యటించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వేసిన ఎంఆర్ వ్యాక్సిన్ గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ రెడ్డి వ్యాక్సిన్ వలన కలిగే ఉపయోగాలను విద్యార్థులనుంచి రాబట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దామ అంజయ్య, కొట్టాం పీహెచ్‌సీ సీహెచ్‌వో వేణుగోపాలరావు, సిబ్బంది వున్నారు. మండలంలో వున్న 72 పాఠశాలల్లో వ్యాక్సిన్ శతశాతం పూర్తి చేశామని వేణుగోపాలరావు తెలిపారు.

## రేపు పిటిషన్ జమాబంది

**వేపాడ :** మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 19న పిటిషన్ జమాబంది నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వి.పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమానికి జమాబంది అధికారిగా తోటపల్లి రిజర్వాయర్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ సాల్మన్‌రాజు హాజరవుతారన్నారు. భూసమస్యలు, ఇతర సమస్యలు ఉంటే రైతులు, ప్రజలు దరఖాస్తులు అందజేయవచ్చునని తెలిపారు.

## ఘనంగా రామకృష్ణ జయంతి


నివాళులర్పిస్తున్న దృశ్యం

**శృంగవరపుకోట :** స్థానిక బాపూజీ సేవాసంఘంలో గురువారం రామకృష్ణ పరమహంస జయంతిని ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకుడు మోపాడ మరియదాస్ మాట్లాడుతూ భక్తహృదయం భగవంతుని నివాసం భక్తహృదయంలోనే ఎంతో ఇష్టంగా వుంటుందన్నారు. రామ కృష్ణ సందేశాలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు. కార్యక్ర మంలో దనాల చంటి, ఎన్.రాజా రావు, బర్లస్వామినాయుడులు వున్నారు.

# స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయరూ..!


కొత్తవలస జంక్షన్‌లో ఉన్న రైల్వేగేట్

**కొత్తవలస:** కొత్తవలస-విశాఖపట్నం రహదారిలోని కొత్తవలస పాత రైల్వేస్టేషన్, కొత్త రైల్వేస్టేషన్‌లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సాయినగర్ వాసులు కోరుతున్నారు. విశాఖపట్నం నుంచి కొత్తవలస, లక్కవరపుకోట మండలాల్లోని వివిధ పరిశ్రమలకు లారీల ద్వారా ముడిసరుకులు రవాణా చేస్తున్నారని, ఈ వాహనాల వేగానికి నియంత్రణ లేకపోవడంతో తరచూ ఈ ప్రాంతంలోనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని సాయినగర్ వాసులు వాపోతున్నారు. ఈ రెండు రైల్వేస్టేషన్ మధ్యలో గత ఐదు నెలల కాలంలో రోడ్డు ప్రమాదాలు సంభవించి పలువురు గాయపడగా, ముగ్గురు మృతి చెందారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

## కులమతాలకతీతంగా సమాజ సేవ చేయండి


జగన్నాథంను సన్మానిస్తున్న పాస్టర్ సంఘ సభ్యులు

**శృంగవరపుకోట రూరల్ :** క్రిష్టియన్ సోదరులు కుల, మతాలకు అతీతంగా సమాజసేవ చేయాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం అన్నారు. గురువారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో వున్న చర్చిలో మండల పాస్టర్ ఫెలోషిప్ 9వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విలియంకే 256వ జయంతిని నిర్వహించారు. విశాఖకు చెందిన క్రిష్టియన్ లైవ్‌సెంటర్ డైరెక్టర్ కె.సుధీర్‌కుమార్‌మహంతి కేకును కట్‌చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జగన్నాథం మాట్లాడుతూ విలియంకే క్రైస్తవ మత ప్రచారంతో పాటు ఎంతో సంఘసేవ చేశారని ముఖ్యంగా విద్య, వైద్య రంగంలో చక్కటి సేవలు అందించడంతో పాటు వ్యవసాయరంగంలో పెనుమార్పులు తీసుకొచ్చి దేశంలోని రైతులకు ఎంతో ప్రయోజనం కల్పించిన మహనీయుడుగా కొనియాడారు. ఈ మతబోధకులు కుడా తమ మతంను ప్రచారం చేసుకోవడంతో పాటు ప్రజలకు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మండల పాస్టర్స్ పెలోషిప్ సంఘ అధ్యక్షుడు వి.జాషువా, కార్యదర్శి డీఎస్,రాజు, కోశాధికారి డేవిడ్‌పాల్, అడ్వైజర్ దేవప్రసాద్, డాక్టర్ వి.భూషణం వైసీపీ నాయకులు దుల్ల మహేశ్, జగ్గుబాబు, జ్యోతిప్రసాద్, కొప్పాక లక్ష్మణరావు తదితరులు వున్నారు. అనంతరం రొంగలిని పాస్టర్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**దళిత మహాసభ, మాల మహానాడు నాయకులు డిమాండ్**

**వేపాడ :** ఎస్సీ, ఎస్టీలను కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఆధినారాయణరెడ్డి తక్షణమే ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని దళిత మహాజన సభ, మండల మాలమహానాడు అధ్యక్షులు కొమనాపల్లి రాము,గట్టు గోవిందలు డిమాండ్ చేశారు. గురువారం వేపాడ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మంత్రి మాట్లాడిన విధానం చూస్తే దళిత ప్రజలను అవమానపర్చడమే ధ్యేయంగా వ్యహరిస్తున్నారన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ దళితుల అభివృద్ధికి హక్కులు కల్పించారని అన్నారు. రాజ్యాంగంపై కనీస అవగాహన లేని మంత్రి ఆదినారాయణరెడ్డిలాంటివారిని దళితులు ఓట్లు వేసి గెలిపించినందుకు సిగ్గుపడుతున్నారని అన్నారు. ఎస్సీలకు రాజ్యాంగం రిజర్వేషన్ కల్పించి 70 ఏళ్లు దాటుతున్నప్పటికి అభివృద్ధి చెందలేదని, వారికింకా బాగుపడడం సాధ్యం కాలేదన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు మరడాన చెల్లయ్య,మరడాన దేముడు,గుడివాడ.శ్రీను,రిక్కి.సన్నిబాబు,తదితరులు ఉన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థికి నగదు బహుమతి


నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

**వేపాడ :** 2016-17 విద్యా సంవత్సరం ఇంటర్ సెకండియర్ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఇసరాపు వెంకటేష్‌కు ఎస్.కోటకు చెందిన స్నేహ స్వచ్ఛంద సంస్థ సభ్యులు గురువారం నగదు బహుమతితో పాటు ప్రతిభా పురస్కారం అందజేసి సత్కరించారు. ఈసందర్భంగా సంస్థ కార్యదర్శి మంతా సుబ్బారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇంటర్‌లో వెంకటేష్ మంచి ప్రతిభ కనబర్చి ప్రభుత్వ కళాశాలల ప్రతిష్ట పెంచారని కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటేష్‌కు నగదు రూ.2016లు, ప్రతిభా పురస్కారం(సీల్డ్) అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాము, మూర్తి, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేలిన ట్రాన్స్‌ఫార్మర్

**శృంగవరపుకోట రూరల్ :** మండలంలోని పోతనాపల్లి సంప్‌వద్ద గురువారం సాయంత్రం కురిసిన వర్షం, వీచిన గాలులకు విద్యుత్‌లైన్లు కలిసిపోవడంతో ట్రాన్స్‌పార్మర్ పేలిపోయింది. దీంతో పోతనాపల్లి గ్రామంలో వున్న మంచినీటి ట్యాంకుకు నీరు సరఫరా చేసే మోటారు దగ్ధమైంది. వీటితోపాటు సమీపంలో వున్న ఇళ్లల్లో ఫ్రిజ్‌లు, టీవీలు, ఫ్యాన్లు కాలిపోయాయని స్థానికులు తెలిపారు. మంచినీటి పథకంకు నీరు సరఫరా చేసే మోటార్ కాలిపోవడంతో గ్రామానికి మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దీనివలన ఎన్ని రోజులు మంచినీరు రాదోనని స్థానికులు అందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే సిబ్బందిని పంపి మరమ్మతుల పనులు చేయిస్తున్నామని ఏఈ సురేష్‌కుమార్ తెలిపారు.

## ఎంఆర్ టీకాతో ప్రయోజనం


సూక్ష్మప్రణాళికను పరిశీలిస్తున్న డా.వెంకటరెడ్డి

**జామి:** మీజిల్స్ రుబెల్లా టీకా 9 నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వయస్సు వారికి ఎంతగానో ప్రయోజనకర మని జిల్లా పరిశీలకులు డా.లిఖితపూడి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఉదయం జామి పీహెచ్‌సీకి ఎంఆర్ టీకాలు పరి శీలన నిమిత్తం వచ్చారు. ఈ సందర్భంగా డా వెంకటరెడ్డి సూక్ష్మప్రణాళిక టీకాలు అందించే దినములు సిబ్బంది పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మాధవరాయమెట్ట జాగారం గ్రామాలలో జరుగుతున్న టీకాల శిబిరాలను పరిశీలించారు. ఒకే టీకాతో మీజిల్స్ రుబెల్లా వ్యాధులు నివారణ చేయవచ్చని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా శిక్షణా కేంద్రం ప్రాజెక్టు ఆఫీసర్ డా.బాలకృష్ణ టీకాల శిబిరాలను పరిశీలించడానికి పీహెచ్‌సీకి వచ్చి సూక్ష్మ ప్రణాళికను అమలు చేసే విధానం పరిశీలించారు. టీకాలు అందించే విధానంపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి భాగ్యరేఖ, ఎన్ అనీల్ ప్రేమకుమార్, సిబ్బంది మూర్తి, ముత్యాలమ్మ, జయ, చినతల్లి, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**లక్కవరపుకోట :** మండలంలోని రెల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులను గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉపాద్యాయులు ఇ.శ్రీనివాసరావు, టి.వీర్రాజు,ఎస్.రామకృష్ణ,ఆంజనేయలను గ్రామ సర్పంచ్ జి.అప్పన్నదొర, గ్రామ పెద్దలు కిట్టప్పదొర తదితరులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సినిమాలు

### శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------నేనేరాజు..నేనే మంత్రి
శ్రీవెంకటేశ్వర ------జయజానకినాయక

### కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా--------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

### జామి

జ్యోతి-------------జయజానకినాయక

ఆంధ్రజ్యోతి
4
శుక్రవారం 18 ఆగస్టు 2017
నెల్లిమర్ల
నెల్లిమర్ల । డెంకాడ । భోగాపురం । పూసపాటిరేగ

## రుబెల్లా టీకా వేయించుకోండి

**రావాడ(భోగాపురం):** తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ రుబెల్లా టీకా చేయించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సునీల్ అన్నారు. రావాడ, జమ్మయ్యపేట, కవులవాడ పరిధిలో 960 మంది విద్యార్థులకు గురువారం రుబెల్లా టీకా వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకా అందరూ తప్పని సరిగా వేయించుకోవాలని దీని ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు.

పాఠశాలల్లో ఉన్న వారే కాకుండా బయట ఉన్నవారు కూడా ఈ టీకా వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెస్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న శ్యామలరావు దంపతులు

## సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన

**నెల్లిమర్ల:** కొండగుంపాం ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠకు గురువారం శంకుస్థాపన చేశారు. టీడీపీ నాయకుడు, స్వర్గీయ పతివాడ వెంకటప్పడు జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు పతివాడ శ్యామలరావు ఆర్థిక సాయంతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీంతో శ్యామలరావు దంపతులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు పతివాడ సూర్యనారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ పతివాడ రామునాయుడు, నాయకులు పతివాడ శంకరరావు, శీర ఈశ్వరరావు, పతివాడ పోతునాయుడు, యడ్ల కళ్యాణ్, పతివాడ శ్రీనివాసరావు, గొర్లె రామానాయుడు, గరుగుబిల్లి చంటి, చెల్లూరు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లుపై అవగాహన లేకే..



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

**భోగాపురం:** మరుగుదొడ్ల వినియోగంపై అధికారులు అవగాహన కలిగించకపోవడం వల్లే చాకివలసలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు. గురవాఆరం ఆయన పార్టీ మండల కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. చాకివలస, లింగాలవలస, రెడ్డికంచురు గ్రామాల్లో శతశాతం మరుగుదొడ్లు నిర్మించామంటూ అధికారులు అవార్డులు పొందారని, శతశాతం పూర్తి చేసినట్టు రికార్డుల్లో చూపుతున్నారేగాని వాస్తవంగా నిర్మించలేదన్నారు. అలాగే మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కలిగించడం లేదన్నారు. చాకివలసలో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన లేకే బహిరంగ మలవిసర్జనకు వెళ్లడం వల్లే మృతిచెందారని అన్నారు. అలాగే గ్రామాల్లో వైసీపీకి చెందిన సర్పంచ్‌లు అభివృద్ధి పనులు చేస్తున్నా.. మండల ఇంజినీరు బిల్లులు చేయడంలేదని, టీడీపీ నాయకులు చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో నాయకులు రావాడ బాబు, ప్రభాకరరెడ్డి, మైలపల్లి సోదరులు పాల్గొన్నారు.

## వేతనాల పెంపుపై ఆదేశాలు జారీ

**పార్వతీపురం:** రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ద్వారా నియామకమైన ఒప్పంద, ఔట్‌సోర్సింగ్, కేజీబీవీ విద్యాలయాల సిబ్బందికి వేతనాలు పెంచుతూ ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ గురువారం ఆదేశాలు జారీ చేశారని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సామల సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్‌టీ, అకౌంటెంట్ తదితర సిబ్బందికి రూ.17,755, ఐఈఆర్‌టీఈ, డీఎల్ఎంటీఎస్ తదితర సిబ్బందికి రూ. 20,255, మెసెంజర్స్, పార్ట్ టైం బోధకులకు రూ.14,203 చొప్పున పెరిగినట్టు చెప్పారు. కేజీబీవీ ప్రత్యేకాధికారులకు రూ.25 వేలు నుంచి రూ.27,755, కేజీబీవీ సీఆర్‌టీలకు రూ.19వేలు నుంచి రూ.21,755 చెల్లిస్తారని చెప్పారు. వంట మనిషి, అటెండర్, స్వీపర్, కంప్యూటర్ ఆపరేటర్, నైట్ వాచ్‌మెన్‌లకు రూ.14,203 చెల్లిస్తారని తెలిపారు. కేజీబీవీ ఏఎన్ఎంలకు రూ.17,755, పీఈటీలకు రూ.21,755 చొప్పున చెల్లిస్తారని చెప్పారు. పెంచిన వేతనాలను ఆగస్టు1 నుంచి అమలు చేయనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు.

# రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

**● డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు**

**నెల్లిమర్ల:** సామాజిక సేవా కార్యక్రమాలు చేసేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకురావాలని డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లువెంకటరమణ పిలుపునిచ్చారు. సేవా సమితి ఆధ్వర్యంలో మొయిదలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని దంత వైద్యుడు డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన చనమల్లు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు యువకులు, విద్యావంతులు ముందుకురావాలని, రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసినట్టు అని తెలిపారు. జిల్లాలో రక్త నిల్వల కొరత వల్ల ఎంతో మంది ఆసుపత్రిల్లోనూ, ప్రమాదాల్లోనూ మృతిచెందుతున్నారని, అపోహలు వీడి రక్తదానం చేయాలని కోరారు. నాఫెడ్ డైరెక్టర్ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, రక్తదాన శిబిరాలతోపాటు ఇతర సేవా కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సూచించారు. దంత వైద్యుడు సూర్యనారాయణరాజు మాట్లాడుతూ, యువకులు సామాజిక స్పృహతో ముందుకెళ్లి, గ్రామాభివృద్ధికి కూడా నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగాన శ్రీనివాసరావు, నాయకులు సముద్రపు రామారావు, మిల్లు శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి పతివాడ అప్పారావు, సేవా సమితి అధ్యక్షుడు దవళ లక్ష్మణరావు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, ఎంపీటీసీ సంచాన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువత

ఇదిలా ఉండగా, శిబిరంలో 28 మంది రక్తదానం చేశారు.

# రుణాల రికవరీ వేగవంతం చేయాలి

**● వెలుగు ఏసీ రాజ్యలక్ష్మి**

**నెల్లిమర్ల:** గరివిడి క్లస్టర్‌లో గల ఆరు మండలాల్లోని స్వయం సహాయ సంఘాలకు గతంలో మంజూరు చేసిన స్త్రీనిధి రుణాల రికవరీ వేగవంతం చేయాలని వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ రాజ్యలక్ష్మి ఆదేశించారు. గురువారం నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో ఏపీఎంలు, సీసీలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గడువు దాటినా.. చెల్లించని మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రుణం వినియోగించుకున్న స్వయం సహాయ సంఘాల మహిళలకు అవగాహన కల్పించి రికవరీకి కృషి చేయాలని, రికార్డుల నిర్వహణపై కూడా అవగాహన కల్పించాలని అన్నారు.

రుణాలను సొంతానికి వాడుకోకుండా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని రాజ్యలక్ష్మి సూచించారు. ఈ సమావేశంలో నెల్లిమర్ల ఏపీఎం విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

**తూడెం(భోగాపురం):** కడప జిల్లా జమ్మలమడుగులో ఈనెల 18 నుంచి 20 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు తూడెం హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్ఎం సూర్యనారాయణ గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన అల్లబోయిన రమేష్, కోరాడ నాగరాజు, కొయ్య నరేంద్ర, కొయ్య దుర్గాప్రసాద్, జీరు అప్పలరాజులు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను పీఈటీ సూర్యనాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా పెనుమత్స జన్మదినం

**నెల్లిమర్ల:** మాజీ మంత్రి, వైసీపీ కేంద్ర పాలక మండలి సభ్యుడు పెనుమత్స సాంబశివరాజు 85వ జన్మదిన వేడుకలు గురువారం మొయిదలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెల్లిమర్లతో పాటు చీపురుపల్లి, ఎస్.కోట నియోజక వర్గాలకు చెందిన పార్టీ నాయకుల, కార్యకర్తలు తరలివచ్చి, పెనుమత్సకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకు కట్ చేసి, పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, పార్టీ జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, నాఫెడ్ డైరెక్టర్ కేవీ సూర్యనారాయణరాజు, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, నాయకులు అంబళ్ల శ్రీరాములునాయుడు, పీవీవీ సూర్యనారాయణరాజు, జడ్పీటీసీ గేదెల సన్యాసినాయుడు, మాజీ జడ్పీటీసీ సింగుబాబు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న సాంబశివరాజు, చిన్న శ్రీను

## కేసు నమోదు

**భోగాపురం:** గూడెపువలస గ్రామంలో బుధవారం రాత్రి అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన వారిపై, నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. గూడెపువలస గ్రామంలో అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తున్నట్టు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసినట్టు చెప్పారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపు

**విజయనగరం క్రైం:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించినట్టయితే నేరాలు అదుపు చేయవచ్చని ఎస్పీ జి.పాలరాజు అన్నారు. గురువారం పోలీస్ శిక్షణ కళాశాలలో శిక్షణ పొందుతున్న స్టైఫండరీ పోలీస్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడారు. సమాజంలో టెక్నాలజీ గణనీయంగా పెరిగిందని చెప్పారు. పోలీసు శాఖ కూడా అధునాతన టెక్నాలజీని వినియోగిస్తుందని తెలిపారు. సీసీటీఎన్ఎస్, ఈక్యాబ్స్, ఎంటర్‌ప్రైజెస్ ఎడిషన్, ఎల్ఎంఎస్, ఈ లెర్నింగ్ క్యాట్ మొదలైన వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. డీజీపీ సూచనల మేరకు కానిస్టేబుల్ శిక్షణను డీఎస్పీ, ఎస్ఐలతో సమానంగా శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్స్‌పాల్ రాజశిఖామణి మాట్లాడుతూ కళాశాలలో చక్కటి వసతులతో పాటు అధునాతన కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. శిక్షణ పొందే ప్రతి కానిస్టేబుల్ శిక్షణ కాలం నుంచి ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న వృద్ధులకు వారి కున్న చట్టాలపై అవగాహన కల్పించే విధంగా శిక్షణార్థులకు అందిస్తానని చెప్పారు.. క్రమ శిక్షణతో కూడిన శిక్షణకు ప్రాధాన్యం ఇస్తా మని తెలిపారు. శిక్షణ సమయంలో ప్రతీ అంశంపై శిక్షాణార్థులు దృష్టి సారిస్తే విధి నిర్వహణలో చక్కటి ప్రతిభను కనబర్చవచ్చుని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి 606మంది స్టయిఫండరీ కానిస్టేబుల్స్‌కు తొమ్మిది నెలల పాటు నెలల శిక్షణ ఇవ్వనున్నామని ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ సత్తిరాజు, డీఎస్పీలు బీఏ పవన్‌కుమార్, సీఐలు, ఆర్ఐలు, సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.



ఎస్పీ పాలరాజును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

## ఉత్తీర్ణత శాతాన్ని పెంచండి

**బొబ్బిలి:** ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి రంగారావు కోరారు. ఈ ఏడాది పదో తరగతిలో 10/10 పాయింట్లు సాధించిన పొట్టి శ్రీరాముల హైస్కూల్‌కు చెందిన విద్యార్థి ఎస్.జగదీష్‌కు గురువారం బొబ్బిలి మున్సిపల్ కార్యాలయంలో రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు.

## సినిమాలు

**నెల్లిమర్ల**

| | |
|---|---|
| సాయిసుభద్ర : | లై |
| శ్రీనివాస : | జయ జానికి నాయక |

**పూసపాటిరేగ**

| | |
|---|---|
| శ్రీసాయికృష్ణ : | నక్షత్రం |

**భోగాపురం**

| | |
|---|---|
| శ్రీగోపాలకృష్ణ : | లై |

## ఆరోగ్యంపై అవగాహనకు కళాజాత

**దుగ్గేరు( సాలూరు రూరల్ ):** గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు ఐటీడీఏ పీవో లక్ష్మీశ ఆదేశాలతో సంతల్లో కళాజాతల ద్వారా ప్రచారం చేస్తున్నారు. గురువారం మక్కువ మండలం దుగ్గేరు సంతలో ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను బుర్రకథ కళాకారులు వివరించారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని తదితర అంశాలను వివరించారు. వ్యాధులు ప్రబలితే తక్షణ వైద్యం పొందాలని తదితర అంశాలను అభినయం ద్వారా కళాకారులు గిరిజనులను ఆకట్టుకున్నారు.



దుగ్గేరు సంతలో బుర్రకథ చెబుతున్న కళాకారులు

# నిర్మాణాలు ప్రారంభించకుంటే ఇళ్లు రద్దు చేస్తాం

● మక్కువ హౌసింగ్ ఏఈ అప్పారావు

**మక్కువ (సాలూరు రూరల్):** ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల సకాలంలో నిర్మాణ పనులు ఆరంభించకుంటే వాటిని రద్దు చేస్తామని మక్కువ మండల హౌసింగ్ ఏఈ వల్లూరి అప్పారావు హెచ్చరించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఎన్టీఆర్ గృహణ నిర్మాణ పథకంలో మండలానికి 250 ఇళ్లు మంజూరయినట్టు తెలిపారు.

వాటిలో 169 ఇళ్లు ప్రారంభించారని, 81 ఇళ్లు ఇంకా లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్లకు ప్రత్యేకంగా మరో రూ.25 వేల సాయం అందించనున్నామన్నారు. వివిధ దశల్లో ఈసాయమంది



మాట్లాడుతున్న ఏఈ అప్పారావు

స్తామన్నారు. ఇందిరమ్మ పథకంలో వివిధ ఫేజ్‌ల్లో మంజూరైన 984 ఇళ్లల్లో కేవలం 14 మాత్రమే ప్రారంభించలేదన్నారు.

పీఎంఏవై కింద 2016-2017 ఏడాదిలో మండలంలో 209 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో కేవలం 33 మాత్రమే పనులు సాగుతున్నాయన్నారు. వాటిలో ఇంకా 176 ఇళ్లు ప్రారంభించాల్సి ఉందన్నారు.ఈ ఏడాది అదే పథకంలో 158 ఇళ్లు మంజూరయినట్టు తెలిపారు. వీటి లో ఎస్సీఎస్టీలకు 123 ఇళ్లు, బీసీలకు 31, మైనార్టీలకు నాలుగిళ్లు మంజూరయినట్టు తెలిపారు. ఈ ఇళ్లు డిసెంబర్ కల్లా వీటిని పూర్తి చేయాలన్నారు.

## పారిశుధ్య సమస్య రానీయొద్దు



గాడివీధిలో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్

**సాలూరు:** పట్టణ వాసులకు పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని గాడివీధి, నెయ్యిలవీధి, శివాజీ జంక్షన్‌లలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. పూడికలతో నిండిపోయిన కాలువలు వెంటనే శుభ్రం చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్. అప్పలస్వామి, సిబ్బందికి ఆదేశించారు. రోడ్లపై చెత్త వేస్తున్నవారిపై చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఇంటింటికీ చెత్త సేకరణ పూర్తిస్థాయి లో జరగాలన్నారు. పారిశుధ్య సమస్య ఉంటే ఎప్పటికప్పుడు పురసేవ యాప్ ద్వారా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రోడ్లపై ఉన్న చెత్త కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న తహసీల్దార్ జనార్దనరావు

**సాలూరు రూరల్:** భూ సమస్యలు తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవడానికి రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలని తహసీల్దార్ పి. జనార్దనరావు పిలుపునిచ్చారు. గురువారం తుండలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో భూ వివాదాలకు సంబంధించి పోతికేసు, పేర్లుమార్పులు, సరిహద్దుల గుర్తింపు తదితర సమస్యలను పరిష్కరించడానికే ఈ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. అడంగళ్లు దిద్దుబాటుకు నాలుగు వినతులను స్వీకరించారు. ఆర్ఐ గణేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దబ్బగెడ్డ ( సాలూరు రూరల్ ):** మక్కువ మండలం దబ్బగెడ్డ గ్రామంలో తహసీల్దార్ కేవీ రామారావు ఆధ్వర్యంలో గురువారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా 24 వినతులను స్వీకరించారు.

## చిరుధాన్యాల సాగుతో లాభాలు

**ఆలగరువు (సాలూరు రూరల్):** చిరుధాన్యాల సాగుతో లాభాలు ఆర్జించవచ్చునని మక్కువ వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు పిలుపునిచ్చారు. గురువారం ఆయన అలగరువులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు సాగును ప్రోత్సహించడానికి ఐటీడీఏ శతశాతం రాయితీపై 800 కిలోల రాగుల విత్తనాలు ఉచితంగా అందించిందన్నారు. వీటిని సాగు ఆశాజనంగా ఉందన్నారు. రైతులు పంట మార్పిడి విధానాలను అవలంభించాలన్నారు. అలాగే వివిధ సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది వంశీ, ఆనంద్ పాల్గొన్నారు.



అలగరువులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారి

# గిరిజనుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**సాలూరు రూరల్:** గిరిజనుల అభివృద్ధికి టీడీపీతోనే సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు చోడవరపు గోవిందరావు అన్నారు. గురువారం జోగుమామిడిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము గిరిజనుల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చామన్నారు. టీడీపీ హయాంలో తుండ పంచాయతీ అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం రూ.3 కోట్లతో ప్రభుత్వం నాలుగు రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని వివరించారు. టీడీపీ గిరిజన నేతలు చోడిపిల్లి మాలతీదొర, దొర లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గిరిజనులకు అన్యాయం జరిగిందన్నారు. వారిపేరు మీద ఇళ్లు మంజూరైతే వాటిని కొందరు దళారులు కాజేశారని ఆరోపించారు. ఇళ్లు, పింఛన్లు తదితర సంక్షేమ పథకాల్లో గిరిజనుల పేరిట తీసుకుని మోసగించారని అన్నారు. మత్స శ్యాం, బూస తవుడు, ఆముదాల పరమేశు ప్రభుత్వ పథకాలను వివరించారు. తుండ సర్పంచ్ తిరుపతిరావు,మందయ్య, ఆముజూరు శ్రీనివాసరావు, కరిబుగత



మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు గోవిందరావు

భాస్కరరావు, పాపారావు పాల్గొన్నారు.

### పార్టీ వీడలేదు

తాము పార్టీ వీడలేదని తుండ పంచాయతీలోని వంజరపు లక్ష్మణరావు, చోడిపల్లి వీరయ్య, ఉయ్యాల బూరయ్య తదితర 23 మంది విలేఖరులకు తెలిపారు. తాము పార్టీ మారినట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

## రికార్డులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు



అంగన్‌వాడీ కేంద్రంలో స్టాక్ చూస్తున్న తహసీల్దార్ రామారావు

**దబ్బగెడ్డ (సాలూరు రూరల్):** మక్కువ మండలం దబ్బగెడ్డలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ కేవీ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. అయితే ఇన్‌చార్జి కార్యకర్తకు పలు సూచనలు చేశారు. పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు.

### ఉపాధి అక్రమాలపై విచారణ

**సాలూరు రూరల్:** ధూళిభద్ర, ఎగువ శెంబి గిరిజన గ్రామాల్లో ఉపాధి కూలీ చెల్లింపుల్లో వచ్చిన అక్రమాల ఆరోపణలపై ఏపీవో లక్ష్మీపతిరాజు గురువారం విచారణ జరిపారు. కూలీ చెల్లింపుల్లో కొందరు సగం సొమ్ము వసూలు తీసుకుంటున్నారని ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో గిరిజన కూలీలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టారు. కూలీల నుంచి వాంగ్మూలం తీసుకున్నామని, నివేదికను ఎంపీడీవోకు సమర్పించనున్నట్టు ఏపీవో తెలిపారు.

# రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి



వినతిపత్రమిస్తున్న డి. శిర్లాం గ్రామస్థులు

**మక్కువ (సాలూరు రూరల్):** మక్కువ మండలం డి. శిర్లాంనకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ, గ్రామస్థులు జన్మభూమి కమిటీ సభ్యుడు పెంట తిరుపతిరావు, ఎంపీడీవో జి. రామారావులకు విన్నవించారు. గురువారం వారంతా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. తమ గ్రామంలో రెండు వేల వరకు జనాభా ఉన్నారన్నారు. వంద మందికి పైగా విద్యార్థులున్నారన్నారు. తామంతా మక్కువ రావడానికి రోడ్డు సౌకర్యం లేక తిప్పలు పడుతున్నామన్నారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి కష్టాల తొలగించాలన్నారు.

# అమ్మో.. దెయ్యం

● ఎగువశెంబిలో గాయాలతో ఇద్దరి మృతి

● మూఢనమ్మకంతో గిరిజనుల్లో భయం



నిర్మానుష్యంగా ఉన్న ఎగువ శెంబి గ్రామం

**సాలూరు రూరల్:** ఏజెన్సీలో గిరిశిఖర గ్రామమైన ఎగువ శెంబిలో ఇద్దరు ప్రమాదాలతో మృతి చెందడంతో స్థానికుల్లో దెయ్యం భయం అలుముకున్నది. గ్రామానికి చెందిన తాడంగి కుంబులు (33) వేటకు వెళ్లి గాయాలతో తిరిగి వచ్చాడు. అతను కొద్దిరోజుల అనంతం గతనెల 14న మృతి చెందాడు. ఈ నెల 8న నేరేళ్లవలస సంతకు వచ్చిన తాడంగి పీడి (40) వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా, ప్రమాదవశాత్తు జారి పడడంతో గా యపడ్డాడు. నాటు వైద్యమందించారు. గ్రామీణ వైద్యులను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. దీంతో ఈ ఇద్దరూ గాయాలతో మృతి చెందడటంతో దెయ్యాలయ్యారనే అనే వదంతులు గ్రామంలో వ్యాపించాయి. దీంతో గిరిజనులు భయంతో ఉన్నారు. ఏది ఏమైనా సరైన వైద్యం చేయించుకోకపోవడంతోనే ఈ ఇద్దరూ చనిపోయారు. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించపోవడం విశేషం.

## గాయత్రీ పథకం దరఖాస్తుకు 30తో గడువు పూర్తి

**విజయనగరం టౌన్:** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ప్రవేశపెట్టిన పలు పథకాలకు మంచి స్పందన లభిస్తోందని బ్రాహ్మణ కార్పొరేషన్ సమన్వయకర్త డాక్టరు పి.రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గురుడు, వశిష్ట, ద్రోణాచార్య వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. గాయత్రీ పథకానికి సంబంధించి ఈనెల 30 చివరి తేదీ అని, భారతీ విద్యాపథకానికి సంబంధించి వచ్చేనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 94404 19155 నెంబరును సంప్రదించాలని కోరారు.



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

## తూతూమంత్రంగా సామాజిక తనిఖీ

**విజయనగరం రూరల్:** ఉపాధి పనుల్లో అవినీతిని బయట పెట్టే సామాజిక తనిఖీ కార్యక్రమం డుమా ఏపీడీ ఇందిరారమణి ఆధ్వర్యంలో గురువారం విజయనగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. 15 పంచాయతీలకు సంబంధించి గత ఏడాది చేపట్టిన పనులు, నిధుల వినియోగంపై చర్చించారు. కొండకరకాం, రాకోడు, కోరుకొండపాలెం, దుప్పాడ, బియ్యాలపేట, మలిచెర్ల, సారిక, చెల్లూరు, చాకలిపేట, గుంకలాం పంచాయతీల్లో నీటి కుంటలు నిర్మాణం, బిల్లుల చెల్లింపుల్లో అవినీతి చోటు చేసుకుందని తేల్చారు. సంబంధిత సిబ్బందిపై అపరాధ రుసుం విధిస్తూ సమావేశాన్ని ముగించేశారు. సామాజిక తనిఖీలో జడ్పీటీసీ సభ్యుడు తుంపిల్లి రమణ, ఏపీవో శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీరామ్మూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**విజయనగరం టౌన్:**పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద వున్న భాష్యం పబ్లిక్ స్కూల్‌లో స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు మేకా కాశీవిశ్వేశ్వరుడు, పివి నర్సింహారాజులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసే విగ్రహాలు వల్ల పర్యావరణం కలుషితమవుతుందని చెప్పారు. ఈ విగ్రహాలు చెరువులు, సముద్రంలో నిమజ్జనం చేసే సందర్భంలో వేగంగా ప్లాస్టర్ ఆఫ్ పారీస్ కరగదన్నారు. చెరువులు, సముద్రంలో ఉన్న చేపలు తదితర వాటికి హాని కలుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో స్పార్క్స్, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు పి.వి.పద్మనాభం, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సుల హవా!

- అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత
- నిత్యం ట్రాఫిక్‌జామ్
- పట్టించుకోని అధికారులు



రాజీవ్ స్టేడియం రోడ్డులో నిలిపిన ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలు

**విజయనగరం-(ఆంధ్రజ్యోతి):**విజయనగరం పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచడం వల్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ చేపడుతున్నా ఫలితం ఇవ్వడం లేదు. ముఖ్యంగా ట్రావెల్ బస్సులను రోడ్డుపైనే వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. సగం రోడ్డును వారే ఆక్రమించేస్తున్నారు. గంటస్తంభం నుంచి మున్సిపల్ కార్యాలయం రహదారి, రాజీవ్ స్టేడియం ఆవరణ తదితర రహదారుల్లో బస్సులు పార్కింగ్ చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో పట్టణంలోని ప్రధాన రహదారులు రద్దీగా ఉంటాయి. ఈ సమయంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు పట్టణంలోకి ఇతర ప్రాంతాల నుంచి రావడం, ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకు వెళుతుంటాయి. ట్రావెల్స్ యజమానులు రోడ్డుపైనే బస్సులు నిలిపి ప్రయాణికులను ఎక్కిస్తుండడం వల్ల కొంతమేర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అత్యవసర వాహనాలకు సైతం దారి ఇవ్వడం లేదు. ఈ బస్సు యజమానుల నుంచి అధికారులకు మామూళ్లు అందుతుండడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నా విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ట్రావెల్ బస్సుల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా చూడాల్సివుంది.

# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

- మున్సిపల్ సమావేశంలో చైర్మన్ రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, హాజరైన సభ్యులు

**విజయనగరం టౌన్:** నిర్దేశించిన సమయంలోగా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. వార్డుల్లో వున్న సమస్యలను కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. కొన్ని సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండడం, కౌన్సిలర్లు పదే,పదే అవే సమస్యలు ప్రస్తావిస్తుండడంతో చైర్మన్ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారో సభ్యులకు వివరించాలన్నారు. టీడీపీ కౌన్సిలరు కొర్నాన రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ, అలకానంద కాలనీ రోడ్డుపై కొంతమంది వ్యక్తులు పాత ఇనుప వ్యాపారం చేస్తూ రోడ్డుపై ఆయా వస్తువులను పడేస్తున్నారన్నారు. దీనిపై తక్షణమే స్పందించాలన్నారు. ఆరోడ్డుపై వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టౌన్ ప్లానింగు అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని చైర్మన్ రామకృష్ణ అదేశించారు. మరో కౌన్సిలరు కోండ్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ, తమ ప్రాంతంలో అనధికార కట్టడాలు ఎక్కువ అవుతున్నాయని, టౌన్‌ప్లానింగు అధికారులు దీనిపై స్పందించడం లేదన్నారు. అభయహస్తం, పింఛన్ల కేటాయింపుల పంపిణీ గందరగోళంగా మారిందని తెలిపారు. విద్యుత్ దీపాల సమస్య తీవ్రంగా వుందని కౌన్సిలర్లు సభ దృష్టికి తెచ్చారు. ఎప్పుడు వెలుగుతాయో తెలియడం లేదని కొన్నిచోట్ల ప్యూజ్ బ్యాక్స్‌లు కూడా పనిచేయడం లేదని కౌన్సిలర్లు రొంగలి రామారావు, ఎస్‌వీవీ రాజేష్‌లు అన్నారు.

### గోతులు తవ్వి వదిలేశారు

పట్టణంలో పైపులైన్ల కోసం తవ్వి వదిలేసిన పైపులైన్లు గోతులను పూడ్చాలని, నాలుగు వార్డులకు ఒకసారి మట్టి దిబ్బలు చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని చైర్మన్ రామకృష్ణ అధికారులకు తెలిపారు. అలాగే అజెండాలోని 15 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల నారాయణదాసు విగ్రహావిష్కరణ నేడు

**విజయనగరం టౌన్:** పట్టణంలోని గాంధీపార్కులో రూ.45 వేలు మున్సిపల్ నిధులతో హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరగనుంది. కొద్ది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ఈవిగ్రహన్ని నేలకూల్చేశారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణతో పాటు, అధికారులు స్పందించి విగ్రహ ఏర్పాటుకు కృషి చేశారు. కమిషనర్ కనకమహాలక్ష్మీ గురువారం గాంధీ పార్కుకు వెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## పంట రుణాలు రెన్యూవల్ చేసుకోండి

**జామి:**భారతీయ స్టేట్‌బ్యాంక్‌లో పంట రుణాలు పొందిన రైతులు ఈనెల 21లోగా రెన్యూవల్ చేసుకోవాలని జామి ఎస్‌బీఐ మేనేజర్ కె.శ్రీహరికుమార్ తెలిపారు. గురువారం జామి బ్రాంచ్ వద్ద నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# 'కస్తూర్బా'లో అందని వైద్యం

- ఏడాదిగా నోచుకోని సేవలు
- జ్వరం వస్తే ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందే
- వినతులిచ్చినా పట్టించుకోని వైనం



ఆసుపత్రికి వెళ్లి వస్తున్న కస్తూర్బా విద్యాలయం విద్యార్థినులు

**విజయనగరం రూరల్:** విజయనగరం జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతంలో ఉన్న డబుల్ కాలనీలో కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉంది. ఇక్కడ ఆరు నుంచి పదో తరగతి వరకు 188మంది విద్యార్థినులు చదువుతున్నారు. విద్యాలయంలో విద్యార్థినులకు నెలకు రెండు సార్లు వైద్యసేవలు అందించాల్సివుంది. అయితే ఇది అమలు కావడం లేదు. ఏడాదిగా వైద్యసిబ్బంది విద్యాలయానికి రావడం లేదు. ఎవరికైనా జ్వరం, తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఎనిమిది కిలోమీటర్లు దూరంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లాల్సిన దుస్థితి. దీనివల్ల విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇకనైనా సంబంధిత అధికారులు వైద్యసేవలు అందేలా చూడాల్సివుంది.

### వైద్యసిబ్బంది రావడం లేదు



ఏడాదిన్నరగా పీహెచ్‌సీ సిబ్బంది కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వైద్యసేవలు అందించడం లేదు. విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే తామే ఆసుపత్రికి తీసుకువెళుతున్నాం. ఈవిషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

\- కంది కుమారి, పాఠశాల ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

- ఎస్‌ఐ వాసుదేవరావు
- కాంప్లెక్స్ ఆవరణలో షాపుల తరలింపు



డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్‌ఐలు

**విజయనగరం క్రైం:** పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రోడ్డుపై వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్‌ఐ వాసుదేవరావు హెచ్చరించారు. గురువారం ఎస్‌ఐలు వాసుదేవరావు, సాగర్‌బాబు, మహేశ్వరరాజులు సిబ్బందితో కలిసి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రోడ్డుపై వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను తరలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వాసుదేవరావు మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిత్యం రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఆటోలను ప్రధాన రహదారులపై పార్కింగ్ చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇకపై సహించేది లేదని హెచ్చరించారు.

## నగరంలో పందుల నిర్మూలన

**విజయనగరం టౌన్:** విజయనగరం పట్టణంలో పందుల నిర్మూలన కార్యక్రమం గురువారం విస్తృతంగా సాగింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పందుల నిర్మూలన చర్యలను మున్సిపల్ అధికార యంత్రాంగం చేపట్టింది. ప్రత్యేక బృందం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కలియతిరిగింది.

## 'ముద్రగడ' పోరాటానికి సంపూర్ణ మద్దతు

**దాసన్నపేట:** కాపుల రిజర్వేషన్‌కు సంబంధించి ముద్రగడ పద్మనాభం చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని జిల్లా తెలగా సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంట్యాకుల శంకరరావు గురువారం తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలోని ముద్రగడ పద్మనాభం స్వగ్రామం కిర్లంపూడి వెళ్ళి ఆయన స్వగృహంలో ముద్రగడను కలిసి మద్దతు ప్రకటించామన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్ సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారన్నారు. విజయనగరం జిల్లా నుంచి తెలగా సంఘం ప్రతినిధులు పెద్ది లక్ష్మీనారాయణ, ముంగం నారాయణరావు, బొల్లు కామేశ్వరరావు, ఆలేటి ప్రకాష్‌లు ముద్రగడను కలిశారు.

## సినిమా గైడ్

### విజయనగరం

| | |
|---|---|
| ఆదిత్య | : నేనే రాజు నేనే మంత్రి |
| శ్రీకృష్ణ | : జయజానకి నాయక |
| న్యూపూర్ణ | : నేనే రాజు నేనే మంత్రి |
| రంజని | : ఫిదా |
| శివరంజని | : ఆనందో బ్రహ్మ |
| హిమగిరి | : గౌతమ్‌నంద |
| సప్తగిరి | : లై |
| లీలామహల్ | : జయజానకి నాయక |
| ఎన్‌సీఎస్ | : నక్షత్రం |

### ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
ఆనందో బ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక, లై, టాయిలెట్ (హిందీ)

## సమాచారం

### గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

| | |
|---|---|
| సాయి ఏజెన్సీ | : 08922-234523 |
| ఎన్‌సీఎస్‌ఏజెన్సీ | : 08922- 224177, 233578 |
| ఎన్‌వీఆర్ ఏజెన్సీ | : 08922-225810 |
| శ్రీనివాసా ఏజెన్సీ | : 08922-224301, 285288 |

### ఆర్టీసీ సమాచారం

| | |
|---|---|
| విచారణ కేంద్రం | 08922 225333 |
| ఫిర్యాదుల విభాగం | 7382923726 |
| అడ్వాన్స్ బుకింగ్ | 08922 234911 |
| టోల్‌ఫ్రీ నంబరు | 1800 200 4599 |

### ఎమర్జన్సీ సర్వీసెస్

| | |
|---|---|
| పోలీస్ | 100 |
| ఫైర్ | 101 |
| ఆపద సమయాల్లో | 108 |
| బాలల సంరక్షణ కోసం | 1098 |
| కేంద్రాసుపత్రి అంబులెన్స్ | 08922 272124 |
| ఘోషాసుపత్రి అంబులెన్స్ | 8008553401 |

## రైతుబజారు ధరలు

| కూరగాయలు | కిలో (రూ) |
|---|---|
| టమోటా (దేశవాళీ) | 44-00 |
| టమోటా(హైబ్రిడ్) | 37-00 |
| వంకాయలు | 27-00 |
| బీరకాయలు | 18-00 |
| బెండకాయలు | 24-00 |
| కాకర కాయలు | 28-00 |
| క్యాబేజీ | 18-00 |
| గోరు చిక్కుడు | 22-00 |
| దొండకాయలు | 30-00 |
| క్యారెట్ | 34-00 |
| బీట్‌రూట్ | 25-00 |
| ఉల్లిపాయలు | 29-00 |
| బంగాళదుంపలు | 10-00 |
| అల్లం | 58-00 |
| పచ్చిమిర్చి | 45-00 |
| క్యాప్సికమ్ | 55-00 |
| కీర దోస | 20-00 |

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24క్యారెట్లు (10 గ్రాములు) | 30,300-00 |
| 22 క్యారెట్లు | 27,780-00 |
| వెండి కిలో | 40,500-00 |

# సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల అదుపు

● శిక్షణ సద్వినియోగం చేసుకోండి
● ఎస్పీ పాలరాజు

**విజయనగరం క్రైం:** పోలీస్ అధికారులు, సిబ్బంది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించినట్టయితే నేరాలు అదుపు చేయవచ్చని ఎస్పీ జి.పాలరాజు అన్నారు. గురువారం పోలీస్ శిక్షణ కళాశాలలో శిక్షణ పొందుతున్న స్టైఫండరీ పోలీస్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడారు. సమాజంలో టెక్నాలజీ గణనీయంగా పెరిగిందని చెప్పారు. పోలీసు శాఖ కూడా అధునాతన టెక్నాలజీని వినియోగిస్తుందని తెలిపారు. సీసీటీఎన్ఎస్, ఈక్యాబ్స్, ఎంటర్‌ప్రైజెస్ ఎడిషన్, ఎల్ఎంఎస్, ఈ లెర్నింగ్ క్యాట్ మొదలైన వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇతర దేశాల్లో కానిస్టేబుల్స్‌గా నియమితులై అంచెలంచెలుగా డీజీపీగా రిటైర్ అవుతారని, ప్రతి ఒక్క కానిస్టేబుల్‌ను అధికారిగా పరిగణిస్తారని చెప్పారు. డీజీపీ సూచనల మేరకు కానిస్టేబుల్ శిక్షణను డీఎస్పీ, ఎస్ఐలతో సమానంగా శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్స్‌పాల్ రాజశిఖామణి మాట్లాడుతూ కళాశాలలో చక్కటి వసతులతో పాటు, అధునాతన కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. శిక్షణ పొందే ప్రతి కానిస్టేబుల్ శిక్షణ కాలం నుంచి ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాల న్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న వృద్ధులకు వారికున్న చట్టాలపై అవగాహన కల్పించే విధంగా శిక్షణార్థులకు అందిస్తానని చెప్పారు.. క్రమశిక్షణతో కూడిన శిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. శిక్షణ సమయంలో ప్రతీ అంశంపై శిక్షణార్థులు దృష్టి సారిస్తే విధి నిర్వహణలో చక్కటి ప్రతిభను కనబర్చవచ్చని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి 606మంది స్టయిఫండరీ కానిస్టేబుల్స్‌కు తొమ్మిది నెలల పాటు నెలల శిక్షణ ఇవ్వనున్నామని ప్రిన్సిపాల్ రాజశిఖామణి అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పాల్ సత్తిరాజు, డీఎస్పీలు బీఏ పవన్‌కుమార్, సీఐలు, ఆర్ఐలు, సిబ్బంది, శిక్షణార్థులు పాల్గొన్నారు.




ఎస్పీ పాలరాజును సన్మానిస్తున్న శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి, హాజరైన స్టయిఫండరీ కానిస్టేబుళ్లు

# గోసంరక్షణ పేరుతో మైనార్టీలపై దాడులు

● కబేళా నిర్వహణకు స్థలం కేటాయించండి ● కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు

**దాసన్నపేట:** గో సంరక్షణ పేరుతో దళితులు, ముస్లింలపై దాడులు చేయడం తగదని కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. గురువారం కేఎల్‌పురంలో ఎన్‌పీఆర్ భవనంలో కేవీపీఎస్ కార్యదర్శి రాకోటి ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఐక్య కార్యాచరణ సదస్సులో ఆయన మాట్లాడారు. దళిత, ముస్లిం, మైనార్టీలకు జీవనోపాధి కల్పించేందుకు జిల్లా అధికారులు ప్రభుత్వ స్థలం కేటాయించి కబేళా నిర్వహణకు అనుమతి ఇవ్వాలన్నారు. సూర్యనారాయణ ఇంతియాజ్, రెడ్డి శంకరరావులు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత మైనార్టీలు, దళితులపై దాడులు పెరిగాయని చెప్పారు. కబేళా నిర్వహణకు అనుమతివ్వాలని కోరుతూ ఈనెల 28న చలో కలెక్టరేట్ నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో దళిత, ముస్లీం సోదరులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బి.దేవదాసు, ఉదయభాస్కర్, రమేష్‌బాబు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయండి

● లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి
● గాంధీ విగ్రహం వద్ద నాయకుల నిరసన

**దాసన్నపేట:** జలసిరి ప్రాజెక్టుతో జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జలసిరి పేరుతో ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు ప్రయోజనాల్లో విజయనగరం జిల్లా పేరును ఎందుకు చేర్చలేదని పెండింగ్ ప్రాజెక్టులు ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు కన్పించలేదా అని ప్రశ్నించారు. జిల్లాలోని వర్షాభావ ప్రభావంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా వుందని అన్నదాతల్లో ఎప్పుడూ లేనంత ఆందోళన నెలకొందని పెద్దగెడ్డ, జంఝావతి, వెంగళరాయ, ఆంధ్ర జలాశయాల్లోని 40 శాతం భూములు నేటికీ ఇంకా ఉభాలు పడలేదని, దీంతో అదును దాటిపోయిందని జిల్లా యంత్రాంగం పట్టించుకునే ప్రయత్నం చేయడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతినిధులు కర్రి నాగేశ్వరరావు, నాగభూషణం, చందు, ఎర్రినాయుడు, సత్యం, గోవింద, చలపతిరావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ



స్వగృహానికి వెళుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

## అధికార నివాసానికి జడ్పీ చైర్‌పర్సన్

**విజయనగరం టౌన్:** జడ్పీచైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి గురువారం అధికారిక నివాసానికి మారారు. కలెక్టరేట్ వెనుక భాగాన వున్న జడ్పీ అతిథి గృహం మీద జడ్పీ చైర్‌పర్సన్ కోసం ప్రత్యేకంగా జడ్పీ నిధులతో నివాసాన్ని ఏర్పాటు చేశారు. ఇంత వరకూ అమె తోటపాలెంలోని అద్దె గృహంలో నివాసముండేవారు. అధికారిక నివాసంలో మారిన జడ్పీ చైర్‌పర్సన్‌ను ప్రజాప్రతినిధులు, జడ్పీ అధికారులు, సిబ్బంది వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్వాతిరాణి భర్త టీడీపీ నాయకుడు గణేష్, తల్లి, శోభా హైమావతిదేవిలు ఉన్నారు.

## వేతనాల పెంపుపై ఆదేశాలు జారీ

**పార్వతీపురం:** రాష్ట్ర వ్యాప్తంగా సర్వశిక్ష అభియాన్ ద్వారా నియామకమైన ఒప్పంద, ఔట్‌సోర్సింగ్, కేజీబీవీ విద్యాలయాల సిబ్బందికి వేతనాలు పెంచుతూ ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్ గురువారం ఆదేశాలు జారీ చేశారని ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సామల సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో పనిచేస్తున్న కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్‌టీ, అకౌంటెంట్, తదితర సిబ్బందికి రూ.17,755, ఐఈఆర్‌టీఈ, డీఎల్ఎంటీఎస్, తదితర సిబ్బందికి రూ. 20,255, మెసెంజర్స్, పార్ట్ టైం బోధకులకు రూ.14,203 చొప్పున పెరిగినట్టు చెప్పారు. కేజీబీవీ ప్రత్యేకాధికారులకు రూ.25వేలు నుంచి రూ.27,755, కేజీబీవీ సీఆర్‌టీలకు రూ.19వేలు నుంచి రూ.21,755 చెల్లిస్తారని చెప్పారు. అదే విధంగా వంట మనిషి, అటెండర్, స్వీపర్, కంప్యూటర్ ఆపరేటర్, నైట్ వాచ్‌మెన్‌లకు రూ.14,203 చెల్లిస్తారని తెలిపారు. కేజీబీవీ ఏఎన్ఎంలకు రూ.17,755, పీఈటీలకు రూ.21,755 చొప్పున చెల్లిస్తారని చెప్పారు. పెంచిన వేతనాలను ఆగస్టు1 నుంచి అమలు చేయనున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు.

## ఉత్తీర్ణత శాతాన్ని పెంచండి

**బొబ్బిలి:** మున్సిపల్ పాఠశాలతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు కోరారు. ఈ ఏడాది పదో తరగతిలో 10/10 పాయింట్లు సాధించిన పొట్టి శ్రీరాముల హైస్కూల్‌కు చెందిన విద్యార్థి సాసుబిల్లి జగదీష్‌కు గురువారం బొబ్బిలి మున్సిపల్ కార్యాలయంలో రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాఠశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు.

## బాడీ బిల్డింగ్ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

**దాసన్నపేట:** విశాఖపట్టణం స్పోర్ట్సు పార్కులో ఈ నెల 13న నిర్వహించిన మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని బాడీ ఫిట్‌నెస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు కోరాడ శ్రీనివాసరావు, రెడ్డి శంకరరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బహుమతులు పొందిన వారిలో కె.శ్రీనివాసరావు, మాస్టర్‌లో కె.చైతన్య, ఫిట్‌నెస్‌లో తొలిస్థానం మారి నాయుడు, కె.చైతన్యలు ఉన్నారు. వీరిని బాడీఫిట్‌నెస్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.



పోటీల్లో విజేతలుగా నిలిచిన జిల్లా జట్టు

## గాయత్రీ పథకం దరఖాస్తుకు 30తో గడువు పూర్తి

**విజయనగరం టౌన్:** రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ప్రవేశపెట్టిన పలు పథకాలకు మంచి స్పందన లభిస్తోందని బ్రాహ్మణ కార్పొరేషన్ సమన్వయకర్త డాక్టరు పి.రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం గురుడు, వశిష్ట, ద్రోణాచార్య వంటి పథకాలు కొనసాగుతున్నాయన్నారు. గాయత్రీ పథకానికి సంబంధించి ఈనెల 30 చివరి తేదీ అని, భారతీ విద్యాపథకానికి సంబంధించి వచ్చేనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ 94404 19155 నెంబరును సంప్రదించాలని కోరారు.



సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

## తూతూమంత్రంగా సామాజిక తనిఖీ

**విజయనగరం రూరల్:** ఉపాధి పనుల్లో అవినీతిని బయట పెట్టే సామాజిక తనిఖీ కార్యక్రమం డుమా ఏపీడీ ఇందిరారమణి ఆధ్వర్యంలో గురువారం విజయనగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. 15 పంచాయతీలకు సంబంధించి గత ఏడాది చేపట్టిన పనులు, నిధుల వినియోగంపై చర్చించారు. కొండకరకాం, రాకోడు, కోరుకొండపాలెం, దుప్పాడ, బియ్యాలపేట, మలిచెర్ల, సారిక, చెల్లూరు, చాకలిపేట, గుంకలాం పంచాయతీల్లో నీటి కుంటలు నిర్మాణం, బిల్లుల చెల్లింపుల్లో అవినీతి చోటు చేసుకుందని తేల్చారు. సంబంధిత సిబ్బందిపై అపరాధ రుసుం విధిస్తూ సమావేశాన్ని ముగించేశారు. సామాజిక తనిఖీలో జడ్పీటీసీ సభ్యుడు తుంపిల్లి రమణ, ఏపీవో శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీరామ్మూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**విజయనగరం టౌన్:**పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద వున్న భాష్యం పబ్లిక్ స్కూల్‌లో స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు మేకా కాశీవిశ్వేశ్వరుడు, పివి నర్సింహారాజులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు ఎంతో మేలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసే విగ్రహాలు వల్ల పర్యావరణం కలుషితమవుతుందని చెప్పారు. ఈ విగ్రహాలు చెరువులు, సముద్రంలో నిమజ్జనం చేసే సందర్భంలో వేగంగా ప్లాస్టర్ ఆఫ్ పారీస్ కరగదన్నారు. చెరువులు, సముద్రంలో ఉన్న చేపలు తదితర వాటికి హాని కలుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. కార్యక్రమంలో స్పార్క్స్, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు పి.వి.పద్మనాభం, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బస్సుల హవా!

- అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత
- నిత్యం ట్రాఫిక్‌జామ్
- పట్టించుకోని అధికారులు



రాజీవ్ స్టేడియం రోడ్డులో నిలిపిన ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలు

**విజయనగరం-(ఆంధ్రజ్యోతి):**విజయనగరం పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలను అడ్డదిడ్డంగా ఉంచడం వల్ల ట్రాఫిక్‌జామ్ అవుతోంది. కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ చేపడుతున్నా ఫలితం ఇవ్వడం లేదు. ముఖ్యంగా ట్రావెల్ బస్సులను రోడ్డుపైనే వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. సగం రోడ్డును వారే ఆక్రమించేస్తున్నారు. గంటస్తంభం నుంచి మున్సిపల్ కార్యాలయం రహదారి, రాజీవ్ స్టేడియం ఆవరణ తదితర రహదారుల్లో బస్సులు పార్కింగ్ చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో పట్టణంలోని ప్రధాన రహదారులు రద్దీగా ఉంటాయి. ఈ సమయంలో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు పట్టణంలోకి ఇతర ప్రాంతాల నుంచి రావడం, ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకు వెళుతుంటాయి. ట్రావెల్స్ యజమానులు రోడ్డుపైనే బస్సులు నిలిపి ప్రయాణికులను ఎక్కిస్తుండడం వల్ల కొంతమేర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అత్యవసర వాహనాలకు సైతం దారి ఇవ్వడం లేదు. ఈ బస్సు యజమానుల నుంచి అధికారులకు మామూళ్లు అందుతుండడంతో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నా విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ట్రావెల్ బస్సుల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా చూడాల్సివుంది.

# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

- మున్సిపల్ సమావేశంలో చైర్మన్ రామకృష్ణ

**విజయనగరం టౌన్:** నిర్దేశించిన సమయంలోగా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. వార్డుల్లో వున్న సమస్యలను కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. కొన్ని సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉండడం, కౌన్సిలర్లు పదే,పదే అవే సమస్యలు ప్రస్తావిస్తుండడంతో చైర్మన్ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారో సభ్యులకు వివరించాలన్నారు. టీడీపీ కౌన్సిలరు కొర్నాన రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ, అలకానంద కాలనీ రోడ్డుపై కొంతమంది వ్యక్తులు పాత ఇనుప వ్యాపారం చేస్తూ రోడ్డుపై ఆయా వస్తువులను పడేస్తున్నారన్నారు. దీనిపై తక్షణమే స్పందించాలన్నారు. ఆరోడ్డుపై వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. టౌన్ ప్లానింగు అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని చైర్మన్ రామకృష్ణ అదేశించారు. మరో కౌన్సిలరు కోండ్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ, తమ ప్రాంతంలో అనధికార కట్టడాలు ఎక్కువ అవుతున్నాయని, టౌన్‌ప్లానింగు అధికారులు దీనిపై స్పందించడం లేదన్నారు. అభయహస్తం, పించన్ల కేటాయింపుల పంపిణీ గందరగోళంగా మారిందని తెలిపారు. విద్యుత్ దీపాల సమస్య



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, హాజరైన సభ్యులు

తీవ్రంగా వుందని కౌన్సిలర్లు సభ దృష్టికి తెచ్చారు. ఎప్పుడు వెలుగుతాయో తెలియడం లేదని కొన్నిచోట్ల ఫ్యూజ్ బ్యాక్స్‌లు కూడా పనిచేయడం లేదని కౌన్సిలర్లు రొంగలి రామారావు, ఎస్‌వీవీ రాజేష్‌లు అన్నారు.

### గోతులు తవ్వి వదిలేశారు

పట్టణంలో పైపులైన్ల కోసం తవ్వి వదిలేసిన పైపులైన్లు గోతులను పూడ్చాలని, నాలుగు వార్డులకు ఒకసారి మట్టి దిబ్బలు చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని చైర్మన్ రామకృష్ణ అధికారులకు తెలిపారు. అలాగే అజెండాలోని 15 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల నారాయణదాసు విగ్రహావిష్కరణ నేడు

**విజయనగరం టౌన్:** పట్టణంలోని గాంధీపార్కులో రూ.45 వేలు మున్సిపల్ నిధులతో హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరగనుంది. కొద్ది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ఈవిగ్రహాన్ని నేలకూల్చేశారు. మున్సిపల్ చైర్మన్ రామకృష్ణతో పాటు, అధికారులు స్పందించి విగ్రహ ఏర్పాటుకు కృషి చేశారు. కమిషనర్ కనకమహాలక్ష్మి గురువారం గాంధీ పార్కుకు వెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## పంట రుణాలు రెన్యూవల్ చేసుకోండి

**జామి:**భారతీయ స్టేట్‌బ్యాంక్‌లో పంట రుణాలు పొందిన రైతులు ఈనెల 21లోగా రెన్యూవల్ చేసుకోవాలని జామి ఎస్‌బీఐ మేనేజర్ కె.శ్రీహరికుమార్ తెలిపారు. గురువారం జామి బ్రాంచ్ వద్ద నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# 'కస్తూర్బా'లో అందని వైద్యం

- ఏడాదిగా నోచుకోని సేవలు
- జ్వరం వస్తే ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందే
- వినతులిచ్చినా పట్టించుకోని వైనం



ఆసుపత్రికి వెళ్లి వస్తున్న కస్తూర్బా విద్యాలయం విద్యార్థినులు

**విజయనగరం రూరల్:** విజయనగరం జిల్లా కేంద్రంలోని శివారు ప్రాంతంలో ఉన్న డబుల్ కాలనీలో కస్తూర్బా గాంధీ విద్యాలయం ఉంది. ఇక్కడ ఆరు నుంచి పదో తరగతి వరకు 188మంది విద్యార్థినులు చదువుతున్నారు. విద్యాలయంలో విద్యార్థినులకు నెలకు రెండుసార్లు వైద్యసేవలు అందించాల్సివుంది. అయితే ఇది అమలు కావడం లేదు. ఏడాదిగా వైద్యసిబ్బంది విద్యాలయానికి రావడం లేదు. ఎవరికైనా జ్వరం, తదితర ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఎనిమిది కిలోమీటర్లు దూరంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు వెళ్లాల్సిన దుస్థితి. దీనివల్ల విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇకనైనా సంబంధిత అధికారులు వైద్యసేవలు అందేలా చూడాల్సివుంది.

### వైద్యసిబ్బంది రావడం లేదు



ఏడాదిన్నరగా పీహెచ్‌సీ సిబ్బంది కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వైద్యసేవలు అందించడం లేదు. విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే తామే ఆసుపత్రికి తీసుకువెళుతున్నాం. ఈవిషయమై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

- కంది కుమారి, పాఠశాల ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

- ఎస్‌ఐ వాసుదేవరావు
- కాంప్లెక్స్ ఆవరణలో షాపుల తరలింపు

**విజయనగరం క్రైం:** పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రోడ్డుపై వ్యాపారాలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్‌ఐ వాసుదేవరావు హెచ్చరించారు. గురువారం ఎస్‌ఐలు వాసుదేవరావు, సాగర్‌బాబు, మహేశ్వరరాజులు సిబ్బందితో కలిసి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రోడ్డుపై వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను తరలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ వాసుదేవరావు మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిత్యం రోడ్డుపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఆటోలను ప్రధాన రహదారులపై పార్కింగ్ చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇకపై సహించేది లేదని హెచ్చరించారు.



డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్‌ఐలు

## నగరంలో పందుల నిర్మూలన

**విజయనగరం టౌన్:** విజయనగరం పట్టణంలో పందుల నిర్మూలన కార్యక్రమం గురువారం విస్తృతంగా సాగింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో పందుల నిర్మూలన చర్యలను మున్సిపల్ అధికార యంత్రాంగం చేపట్టింది. ప్రత్యేక బృందం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కలియతిరిగింది.